SRI GAYATRI AYURVEDIC MULTI SPECIALITY CENTRE

GIAYS Traditional Cure For Toughest Diseases

శ్రీ గాయత్రి ఆయుర్వేదిక్ మల్టీస్పెషాలిటీ సెంటర్



D.No. 58-15-124, Santhinagar, NAD 'x' Road, Visakhapatnam-530016. Ph : 9247011553

Email: srigayatriayurvedavskp@gmail.com



APTEL RNI NO: 62061/2015

# వార్తావళి

తెలుగు దినపత్రిక



వివాహ మరియు గృహ సంబంధమైన శుభ ముహూర్తములు మరియు పుట్టిన తేది, సమయం, పుట్టిన ప్రాంతం నక్షత్రములు బట్టి జాతకములు వ్రాయబడును

బులుసు వెంకట సుబ్రహ్మణ్యం

M.A. Astrology

#135/B,Sector-3, Ukkunagaram, Vizag-32


e*mail : bulusu333@gmail.com

Ph : 70320 34001, 85001 59006



విశాఖపట్నం : ఆదివారం 6 సెప్టెంబర్ 2020 ఎడిటర్ : బులుసు వెంకట సుబ్రహ్మణ్యం VAARTAVALI TELUGU DAILY పేజీలు : 8 రూ. 1.00 సంపుటి 5 సంచిక 200


## జాతి నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర



**అమరావతి, వార్తావళి, సెప్టెంబర్ 5 :** విద్యార్థులందరికీ సమాన అవకాశాలు కల్పిస్తూ విద్యా హక్కును అందించాలన్న తమ లక్ష్య సాధనలో ఉపాధ్యాయులే మార్గదర్శకులుగా తమ ప్రభుత్వం విశ్వసిస్తోందని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. మాజీ రాష్ట్రపతి, ప్రముఖ విద్యావేత్త సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా టీచర్లకు ఆయన ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భావి పౌరులకు విద్య, విజ్ఞానాన్ని అందించి సరైన దిశానిర్దేశం చేయడం ద్వారా జాతి నిర్మాణంలో ఉపాధ్యాయులు కీలకపాత్ర పోషిస్తున్నారని సీఎం గుర్తు చేశారు. నైతిక విలువలే పునాదులుగా విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని అన్నారు. 'గురువును దైవంగా పూజించే సంప్రదాయం భారతదేశానిది. విద్య, వివేకం, విలువలు నేర్పి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే గురువులకు వందనం' అని సీఎం వైఎస్ జగన్ ట్విటర్‌లో పేర్కొన్నారు.

**పర్యాటక కార్యకలాపాలకు రిజిస్ట్రేషన్లను తప్పనిసరి**

పర్యాటక కార్యకలాపాల కోసం రిజిస్ట్రేషన్లను తప్పనిసరి చేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. టూరిజం ట్రేడ్ రిజిస్ట్రేషన్, ఫెసిలిటేషన్ పేరిట మార్గదర్శకాలను పర్యాటకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్ భార్గవ ప్రకటించారు. టూరిజం ఆపరేటర్ల రిజిస్ట్రేషన్ కోసం యంత్రాంగం లేకపోవటంతో గణాంకాల నమోదుకు వీలు కావటం లేదని నిర్దిష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. రాష్ట్రంలో పర్యాటకానికి సంబంధించి వివిధ గణాంకాల నమోదు, వివరాలు, సమాచార సేకరణకు ఈ రిజిస్ట్రేషన్లు అవసరం అవుతాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. టూరిజం సర్వీసు ప్రొవైడర్ల రిజిస్ట్రేషన్‌కు ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేసింది. గోవా, రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్, కేరళ, కర్నాటక తరహాలోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఉంటుందని ప్రభుత్వం పేర్కొంది. పర్యాటకులకు అందించే సేవల్లో ప్రమాణాలు పెంచటంతో పాటు అత్యుత్తమ పర్యాటక సేవలు అందించేలా చర్యలు ఉండాలని మార్గదర్శకాల్లో ప్రభుత్వం తెలిపింది. రాష్ట్రంలోని పర్యాటకాన్ని ప్రోత్సహించేలా మార్కెటింగ్ వ్యవస్థకు రూపకల్పన చేయాలని సూచనలు చేసింది. రాష్ట్రంలోని ముఖ్యమైన పర్యాటక ప్రాంతాలు, పరిశ్రమతో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సంబంధాలు నెలకొల్పేలా కార్యాచరణ చేపట్టాలని పేర్కొంది. ఏపీలో సుదీర్ఘమైన తీరప్రాంతంతో పాటు నదులు, సుందరమైన ఇతర నీటి వనరులు, హిల్ స్టేషన్లు, అటవీ ప్రాంతాలు, ఆధ్యాత్మిక కేంద్రాలు, బౌద్ధారామాలు, ఉన్నందున ఈ పర్యాటక సేవల్ని వ్యవస్థీ కరించేలా కార్యాచరణ ఉంటుందని ఏపీ ప్రభుత్వం స్పష్టం చేసింది.

**కిడ్నీ రోగికి సీఎం వైఎస్ జగన్ సాయం**

కృష్ణా జిల్లా పెడనలో కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ మృత్యువుతో పోరాడుతున్న ఓ బాలుడికి తగిన ఆర్థిక సాయం చేసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన మానవత్వాన్ని చాటుకున్నారు. పెడన పట్టణం 7వ వార్డుకు చెందిన వాసా కుమార స్వామి, మధులత దంపతుల కుమారుడు రేవంత్ కుమార్ గత కొన్నేళ్లుగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. హైదరాబాద్ లోని యశోద ఆసుపత్రిలో చేరి మృత్యువుతో పోరాడుతున్నాడు. పట్టణ వైసీపీ నాయకుల ద్వారా ఈ విషయాన్ని తెలుసుకున్న శాసనసభ్యుడు జోగి రమేష్.. ముఖ్యమంత్రి కార్యాలయ వైద్య విభాగం అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సీఎం వైఎస్ జగన్ ఆదేశాల మేరకు అధికారులు ఆ బాలుడికి కిడ్నీ మార్పిడి చికిత్స కోసం యశోద ఆసుపత్రికి రూ.10 లక్షలు మంజూరు చేశారు. దీనికి సంబంధించిన అధికారిక లేఖను ఎమ్మెల్యే జోగి రమేష్ శుక్రవారం ఆ బాలుడి కుటుంబానికి అందజేశారు. వెంటనే స్పందించి ఆర్థిక సాయం అందించిన ముఖ్యమంత్రి, ఎమ్మెల్యేలకు బాలుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## రైతులపై కాల్పులు జరిపించిన చరిత్ర చంద్రబాబుది



**తాడేపల్లి, వార్తావళి, సెప్టెంబర్ 5 :** ఉచిత విద్యుత్ గురించి మాట్లాడే అర్హత చంద్రబాబుకు లేదని వ్యవసాయ శాఖమంత్రి కురసాల కన్నబాబు అన్నారు. తాడేపల్లిలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడిన ఆయన..కరెంట్ చార్జీలు తగ్గించమంటే కాల్పులు జరిపించిన చరిత్ర చంద్రబాబుదని, ఆయన అబద్ధాలకు అంతే లేకుండా పోయిందని ధ్వజమెత్తారు. ఉచిత విద్యుత్ ఇస్తామని ఆనాడు రాజశేఖర్ రెడ్డి అంటే కరెంట్ తీగలు మీద బట్టలు ఆరేసుకోవలని అవహేళనగా మాట్లాడిన చరిత్ర చంద్రబాబుది కాదా అని నిలదీశారు. రైతుల ఆత్మహత్యల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రెండవ స్థానంలో ఉందన్నది అబద్ధమని తెలిపారు. ఉచిత విద్యుత్‌పై అసత్య ప్రచారాలు చేస్తే సహించేది లేదని, టీడీపీ నేతలతో బహిరంగ చర్చకు తాము సిద్ధమని కన్నబాబు సవాల్ విసిరారు. మహానేత వైఎస్సార్ ప్రవేశ పెట్టిన పథకం ఉచిత విద్యుత్. రైతుల కోసం రైతులు కోసం రాజశేఖర్ రెడ్డి ఒకడుగు ముందుకు వేస్తే జగన్‌మోహన్ రెడ్డి రెండు అడుగులు ముందుకు వేశారు. ఉచిత విద్యుత్ కోసం రైతు ఒక్క పైసా కూడా కట్టాల్సిన అవసరం లేదు. నగదు బదిలీ పథకం ద్వారా రైతులకు మేలు జరుగుతుంది అని కన్నబాబు పేర్కొన్నారు.


**పాఠకులకు విజ్ఞప్తి**

www.vaartavali.com వెబ్‌సైట్‌లో ఈ నెల 31వ తేదీనుంచి వార్తావళి దినపత్రిక ఇంటర్నెట్ పేపర్ వస్తుందని చెప్పడానికి వార్తావళి దినపత్రిక యాజమాన్యం తెలియపరుస్తున్నది. ఈ అవకాశాన్ని పాఠకులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవల్సిందిగా కోరుతున్నాము.


## 7నుంచి ఏపీలో సిటీ బస్సులు

### కేంద్రం వెసులుబాటుతో ఆర్టీసీ ఏర్పాట్లు..



**అమరావతి, వార్తావళి, సెప్టెంబర్ 5 :** కరోనా వైరస్ వ్యాప్తి మొదలయ్యాక దేశవ్యాప్తంగా రవాణా ఆగిపోవడంతో ఏపీలోనూ దాని ప్రభావం పడింది. ఆర్టీసీ దూరప్రాంతాలకు నడిపే బస్సులతో పాటు స్థానికంగా సిటీ బస్సు సర్వీసులను కూడా రద్దు చేసింది. అన్‌లాక్ ప్రక్రియ ప్రారంభమైన తర్వాత పల్లెవెలుగు బస్సులతో పాటు దూర ప్రాంత సర్వీసులు కూడా మొదలయ్యాయి. అంతర్ రాష్ట్ర సర్వీసుల్లో తెలంగాణ మినహా మిగిలిన రాష్ట్రాలకు సర్వీసులు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణకు కూడా బస్సులు నడిపే అంశంపై ఆర్టీసీ చర్చలు జరుపుతోంది. అదే సమయంలో స్థానికంగా ప్రజా రవాణా మెరుగుపడటం, కేంద్రం ఆన్‌లాక్ మార్గదర్శకాలు ఎప్పటికప్పుడు విడుదల చేస్తుండటంతో వీటి ఆధారంగా సిటీ బస్సు సర్వీసులను కూడా పునఃప్రారంభించేందుకు ఆర్టీసీ సిద్ధమవుతోంది. ఈ మేరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు కూడా పంపింది. ప్రభుత్వం కూడా వీటిని ఆమోదించేందుకు ఎలాంటి అభ్యంతరాలు లేవని తెలుస్తోంది. దీంతో ఈ నెల 7 నుంచి విజయవాడ, విశాఖ వంటి నగరాల్లో సిటీ బస్సుల రాకపోకలు ప్రారంభం కానున్నాయి. ఆర్టీసీ ప్రస్తుతం దూర ప్రాంత సర్వీసులు నడుపుతున్నా కరోనా భయాలతో ఎక్కువ సేపు బస్సు ప్రయాణాలకు జనం ఇష్టపడటం లేదు. తప్పనిసరి అయితేనే ప్రయాణాలు చేస్తున్నారు. కానీ సిటీ బస్సుల్లో అయితే తక్కువ దూరమే కాబట్టి జనం మొగ్గు చూపుతారనే అంచనాలు ఉన్నాయి. అదే సమయంలో ప్రజారవాణా మెరుగుపడినందున సిటీ సర్వీసులకు కూడా ఆదరణ ఉంటుందని ఆర్టీసీ అంచనా వేస్తోంది. అందుకే ఈ నెల 7 నుంచి సిటీ సర్వీసులు నడిపేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

## నూతన్ నాయుడు చేసింది తీవ్రమైన నేరం: పీవీ రమేష్



**అమరావతి, వార్తావళి, సెప్టెంబర్ 5 :** శిరోముండనం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న పరాన్నజీవి దర్శకుడు నూతన్ కుమార్ నాయుడుపై ఏపీ సీఎంవో అడిషనల్ చీఫ్ సెక్రటరీ పీవీ రమేష్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తన పేరు చెప్పి అధికారుల నుంచి సహాయం పొందేందుకు నూతన్ నాయుడు యత్నం చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. తన పేరు చెప్పి పలువురి అధికారులకు ఫోన్ చేశాడని.. డబ్బులు, ఇతర ప్రయోజనాలు డిమాండ్ చేసినట్టు తన దృష్టికి వచ్చిందని పీవీ పేర్కొన్నారు. తన పేరు ప్రతిష్టలను కూడా నాశనం చేశాడని మండిపడ్డారు. తన పేరుతో అధికారులకు ఫోన్ చేయడాన్ని ఆయన ఖండించారు. నూతన్ నాయుడు చేసింది తీవ్రమైన నేరమని ఆయన అన్నారు. కాగా, నూతన్ నాయుడు గురువారం అరెస్టయిన విషయం తెలిసిందే. శిరోముండనం కేసు వెలుగుచూసినప్పటి నుంచి పరారీలో ఉన్న అతన్ని కర్ణాటకలోని ఉడిపిలో శుక్రవారం అదుపులోకి తీసుకున్నారు. ముంబైకి పారిపోయేందుకు ప్రయత్నిస్తున్న క్రమంలో పోలీసులకు పట్టుబడ్డాడని విశాఖ సీపీ మనీష్‌కుమార్ సిన్హా వెల్లడించారు. కాగా, దళిత యువకుడి శిరోముండనం కేసులో నూతన్ కుమార్ నాయుడు భార్య మధుప్రియతో సహా ఏడుగురిపై పెందుర్తి పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే.

## ప్రజల దృష్టి మళ్లించేందుకే 'జమిలి' ప్రచారం



**తాడేపల్లి, వార్తావళి, సెప్టెంబర్ 5 :** జమిలి ఎన్నికలు వస్తాయని ప్రతిపక్ష నేత చంద్రబాబు పగటి కలలు కంటున్నారని రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ ఎద్దేవా చేశారు. శనివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ "టీడీపీ నాయకులను కాపాడుకొనేందుకే చంద్రబాబు జమిలి ఎన్నికలు అంటున్నారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే ఆయన జమిలి ఎన్నికలంటూ ప్రచారం చేస్తున్నారని" దుయ్యబట్టారు. జమిలి ఎన్నికలు వచ్చే పరిస్థితి లేదని, 2024 షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు జరుగుతాయని మంత్రి వెల్లంపల్లి పేర్కొన్నారు. ఒక వేళ జమిలి ఎన్నికలు వచ్చిన తాము సిద్ధమని, జమిలి ఎన్నికలు వస్తే టీడీపీ చిత్తు చిత్తుగా ఓడిపోతుందన్నారు. ఇప్పుడున్న 23 సీట్లలో ఒకటి కూడా టీడీపీకి రాదన్నారు. కుప్పంలో చంద్రబాబుకు డిపాజిట్ కూడా రాదని, 175 స్థానాల్లో వైఎస్సార్‌సీపీ ఘన విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## గజపతిరాజు చేసిన తప్పేంటి?: రఘురామకృష్ణరాజు



**అమరావతి, వార్తావళి, సెప్టెంబర్ 5 :** విశాఖ అంతా 17వ శతాబ్దం నుంచి అశోక్ గజపతిరాజు కుటుంబ సభ్యుల పాలనలో ఉందని, 300 ఏళ్ల నుంచి వారి కుటుంబ సభ్యుల నేతృత్వంలోనే మాన్సాస్ ట్రస్ట్ నడుస్తోందని నర్సాపురం వైకాపా ఎంపీ రఘురామకృష్ణరాజు అన్నారు. ట్రస్టు ఛైర్మన్‌గా అశోక్‌గజపతి రాజును తొలగిస్తూ ఆయన స్థానంలో సంచైతను నియమించడంపై రఘురామ కృష్ణరాజు స్పందించారు. ఇప్పటివరకు ఆ కుటుంబంలోని పురుషులే ట్రస్టుకి నాయకత్వం వహిస్తూ వస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో మచ్చలేని రాజకీయనాయకుడు ఎవరైనా ఉన్నారంటే అది అశోక్ గజపతిరాజు మాత్రమేనని ఎంపీ తెలిపారు. వంశపారంపర్యంగా ఛైర్మన్‌గా ఉన్న వ్యక్తిని తొలగించడం దురదృష్టకరమన్నారు. " స్త్రీ, పురుషులు సమానమే... కానీ వంశ పారంపర్యంగా వస్తున్న ఆనవాయితీని తొలగించడం సరికాదు. సింహాచలం దేవస్థానంలో ఇప్పుడు జరగబోయే దోపిడీని ఆపాలి. గజపతిరాజు కుటుంబం 12 వేల ఎకరాల భూములు సింహాచలం దేవస్థానానికి ఇచ్చారు. దేవస్థానం ఆధీనంలో ఉండాల్సిన భూములు కొన్ని అన్యాక్రాంత మయ్యాయి. సింహాద్రి అప్పన్న మాన్యాలకు అన్యాయం జరుగుతోంది. సింహాచలం దేవస్థానంలో పనిచేస్తున్న నిజాయి తీగల అధికారి భ్రమరాంబ ఉద్యోగం చేయలేనంటూ వెళ్ళిపో యారు. కార్తిక్ అనే వ్యక్తిని ఓఎస్డీ గా నియమించారు.ప్రైవేటు నియామకాలు చేయడం దేవాలయ చట్టం ప్రకారం చెల్లదు. రాజధానిని విశాఖపట్నానికి తరలిస్తున్న నేపథ్యంలో సింహాచలం భూముల్లో పెద్ద కుంభకోణం జరుగుతోంది" అని రఘురామకృష్ణ ఆరోపించారు.ఎంతోమంది హిరణ్యకశిపులు విశాఖకు వస్తున్నారని రఘురామకృష్ణ విమర్శించారు. "విశాఖ వాసులంతా నరసింహస్వామి ఆస్తులను కాపాడుకోవాలని శపథం చేయాలి. సింహాచలం భూములను రక్షించుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది.అశోక్ గజపతి రాజును ఎలా తీసేస్తారు?మీ ఇష్టానికి మీరు తీసేస్తారా?ఆయన చేసిన తప్పేంటి?అర్ధరాత్రి జీవోలతో సంచైత గజపతిరాజుని నియమించారు.కోర్టు తిరిగి అశోక్‌గజపతిరాజు ఛైర్మన్‌గా నియమిస్తుందనే నమ్మకం నాకుంది. ముఖ్యమంత్రికి తెలియకుండా కొంతమంది కుట్రలు చేస్తున్నారు.రాజధాని మార్పు జరుగుతుందని నేను అనుకోవడంలేదు." అని రఘురామ పేర్కొన్నారు. సింహాచలం, మాన్సస్ ట్రస్ట్‌కి ఒక చరిత్ర ఉందని, దానిని కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని రఘురామకృష్ణ రాజు అన్నారు. ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా సంచైతను ఛైర్మన్‌గా నియమించారని మండిపడ్డారు. ఛైర్మన్‌గా నియమితులైన వరకు సంచైత ఒక్కసారి కూడా గుడిని దర్శించలేదన్నారు. ఎవరి అభీష్టానికి అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నారో అర్థం కావడం లేదని, ఉత్తరాంధ్ర ప్రశాంతతను కాపాడాలని కోరారు. స్థానిక ప్రజాప్రతినిధుల అభిప్రాయాలు సేకరించి సరైన నిర్ణయం తీసుకోవాలన్నారు.


**విలేకరులు కావలెను**

'వార్తావళి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు పశ్చిమగోదావరి, అనంతపురం, విశాఖ పశ్చిమం, తూర్పు, పాడేరు, అరకు ప్రాంతాల్లో నియోజకవర్గాల వారీగా జిల్లా ఇన్‌చార్జ్‌లుగా కమీషన్ పద్ధతిలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను. ఆసక్తి గల వారు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.

7032034001, 8500159006

త్వరలో 'వార్తావళి' తెలుగు దినపత్రిక యూ ట్యూబ్ చానల్ ప్రారంభమవుతుంది. ఎపిలో వివిధ జిల్లాల్లో, నియోజకవర్గాల వారీగా విలేకరులు కావెలెను. యూ ట్యూబ్ చానల్‌లో పనిచేయుటకు ఆసక్తి గల అభ్యర్థులు కావలెను.

bulusu555@gmail.com

మెయిల్‌కి తమ బయోడాటా పంపించగలరు.

YouTube

# భారత్-చైనా సరిహద్దుల్లో దారుణ పరిస్థితులు

## సాయం చేయడానికి సిద్ధమన్న ట్రంప్




**వాషింగ్టన్:** భారత్–చైనా సరిహద్దుల్లో నెలకొన్న ఉద్రిక్త వాతావరణంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. ఇరు దేశాల మధ్య పరిస్థితులు అత్యంత దారుణంగా తయారయ్యాయని వ్యాఖ్యానించారు. ఈ విషయంలో చైనా అత్యంత దూకుడుగా వ్యవహరిస్తోందని తెలిపారు. ఉభయ దేశాల మధ్య కలగజేసుకొని సాయం చేయడానికి తాను ఇష్టపడుతున్నానని చెప్పుకొచ్చారు. ఇరు వర్గాలతో చర్చలు జరుపుతున్నట్లు తెలిపారు. భారత్‌ను చైనా బెదిరింపులకు గురిచేస్తోందా అన్న ప్రశ్నకు స్పందిస్తూ.. "అలా ఏమీ లేదు. కానీ, ఆ దిశగా అడుగులు వేస్తోంది. చాలా మంది అంచనాల కంటే బలంగా, వేగంగా ముందుకు వెళుతోంది" అని వ్యాఖ్యానించారు. లద్దాఖ్‌లో ఘర్షణ వాతావరణం ప్రారంభమైన సందర్భంలో, గల్వాన్ ఘటనా సమయంలోనూ ఇరు దేశాల మధ్య సయోధ్య కుదర్చడానికి తాను సిద్ధంగా ఉన్నానని ట్రంప్ తెలిపారు. ఆయన ప్రతిపాదనను ఉభయ దేశాలూ తిరస్కరించాయి. ఇరు దేశాల మధ్య కుదిరిన ఒప్పందాలు, ద్వైపాక్షిక చర్చల్లో తీసుకున్న నిర్ణయాల ప్రకారం దౌత్య మార్గాల ద్వారా వివాదాల్ని పరిష్కరించుకుంటామని తెలిపాయి. ఇందులో ఇతర దేశాల జోక్యం అవసరం లేదని తేల్చి చెప్పాయి.

# టిబెటన్ల నోట 'భారత్ మాతాకీ జై' నినాదాలు


## సరిహద్దుకు వెళుతున్న ప్రత్యేక దళాలకు వీడ్కోలు



**సిమ్లా:** తూర్పు లద్దాఖ్‌లో వాస్తవాధీన రేఖ (ఎల్ఏసీ) వద్ద చైనా దూకుడుకు ముకుతాడు వేసేందుకు భారత్ సిద్ధమైంది. ఉద్రిక్తతలకు కేంద్ర బిందువుగా ఉన్న పాంగాంగ్ సరస్సు వద్ద బలగాలను మోహరించింది. ముఖ్యంగా చైనాకు తగిన సమాధానం ఇచ్చేందుకు స్పెషల్ ఫ్రాంటియర్ ఫోర్స్ (ఎస్ఎఫ్ఎఫ్)ను రంగంలోకి దించింది. ఇప్పటికే వారిని తరలించే ప్రక్రియ ప్రారంభమైంది. ఇలా సరిహద్దులకు వెళుతున్న ఎస్ఎఫ్ఎఫ్ సైనికులకు సిమ్లాలోని టిబెటన్లు వీడ్కోలు పలికారు. టిబెట్, భారత్ జెండాలను చేత బూని 'భారత్ మాతాకీ జై' అంటూ నినదించారు. సైనికుల మెడలో తెల్లటి వస్త్రాలు కప్పి సరిహద్దులకు సాగనంపారు. భారత్– టిబెట్ స్నేహ బంధాన్ని గుర్తుచేస్తూ పాటలు పాడారు. చైనా చొరబాట్లను అడ్డుకునేందుకు తమ సోదరులు భారత్ తరఫున పోరాడేందుకు వెళుతుండడం సంతోషంగా ఉందని ఒక టిబెటన్ పేర్కొన్నారు. టిబెట్‌ను చైనా ఆక్రమించుకున్న అనంతరం వేలాదిమంది టిబెటన్లు భారత్‌లోకి శరణార్థులుగా వచ్చారు. దాంతో భారత్‌లో ఉంటున్న టిబెటన్లు చైనా అణచివేతను ఏళ్లుగా నిరసిస్తూ వస్తున్నారు. 1962 చైనాతో యుద్ధం అనంతరం ఏర్పాటు చేసిన స్పెషల్ ఫ్రాంటియర్ ఫోర్స్‌లో టిబెటన్లు, గూరా?లు ప్రధానంగా ఉన్నారు. పర్వత ప్రాంతాల్లో ఎలాంటి ఆపరేషన్లనయినా సులువుగా నిర్వహించే సత్తా వీరి సొంతం. పైగా చైనా దళాలు వీరితో ఢీకొట్టడానికి వెనుకడుగు వేస్తాయి. దీంతో కేంద్రం ఈ సైన్యాన్ని వ్యూహాత్మకంగా రంగంలోకి దింపింది.

# చైనా అధ్యక్షుడి పాక్ పర్యటన వాయిదా

## భారత్ సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలోనే..!



**దిల్లీ:** చైనా అధ్యక్షుడు షీ జిన్ పింగ్ పాకిస్థాన్ పర్యటన వాయిదా పడింది. కొవిడ్ నేపథ్యంలో ఈ పర్యటన వాయిదా పడినట్లు పాకిస్థాన్‌లోని చైనా రాయబారి యావో జింగ్ ప్రకటించారు. ఈ పర్యటన మళ్లీ ఎప్పుడు ఉంటుందనే విషయంపై ఇరు దేశాల అధికారులు చర్చిస్తున్నట్లు ఆయన మీడియాకు తెలిపారు. పాకిస్థాన్ ప్రధానమంత్రి ఆహ్వానం మేరకే చైనా అధ్యక్షుడు పాక్‌లో పర్యటించనున్నారని వెల్లడించారు. అయితే, గతకొద్దికాలంగా భారత్–చైనా మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలోనే ఈ పర్యటన వాయిదా పడినట్లు తెలుస్తోంది. ఈ సమయంలో చైనా అధ్యక్షుడు పాకిస్థాన్‌కు వెళ్తే మరిన్ని అనుమానాలకు తావిస్తాయనే ఉద్దేశంతో చైనా ముందుజాగ్రత్త పడినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. ఇదిలాఉంటే, గతకొన్ని రోజులుగా సరిహద్దులో నెలకొన్న ప్రతిష్టంభనపై ఓవైపు భారత్–చైనా సైనికాధికారులు చర్చలు జరుపుతూనే ఉన్నారు. ఈ సందర్భంలో చైనా సైన్యం మాత్రం కవ్వింపు చర్యలకు పాల్పడుతూ భారత సైన్యాన్ని రెచ్చగొడుతున్న విషయం తెలిసిందే.

# వీరందరికీ వైరస్ నిర్ధారణ పరీక్షలు చేయాల్సిందే..

## పరీక్షల నిర్వహణపై ఐసీఎంఆర్ కొత్త మార్గదర్శకాలు




**దిల్లీ:** కరోనా నిర్ధారణ పరీక్షలపై భారత వైద్య పరిశోధనా మండలి(ఐసీఎంఆర్) కొత్త మార్గదర్శకాలను జారీ చేసింది. పరీక్షల కోసం ముందుకు వచ్చిన ప్రతిఒక్కరికీ టెస్టులు చేయాల్సిందేనని తెలిపింది. అయితే, రాష్ట్రాలు ఈ మార్గదర్శకాల్ని సవరించుకోవచ్చని స్పష్టం చేసింది. విదేశాలకు లేదా దేశంలోనే ఇతర రాష్ట్రాలకు వెళ్లే వారికి కూడా కరోనా నిర్ధారణ పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించాలని సూచించింది. కొవిడ్–19 నెగటివ్ ధ్రువపత్రం అవసరమున్న ప్రతి ప్రయాణికుడికి వారి కోరిక మేరకు పరీక్షలు జరపాలని తెలిపింది. పరీక్షల్ని మరింత సమర్థంగా, సులువుగా నిర్వహించేలా రాష్ట్రాలు అవసరమైతే మార్గదర్శకాల్ని సవరించుకోవచ్చునని స్పష్టం చేసింది.

**ఐసీఎంఆర్ మార్గదర్శకాల్లో ముఖ్యాంశాలు..**

కంటైన్‌మెంట్ జోన్ల పరిధిలో ఉండే ప్రతిఒక్కరికీ ర్యాపిడ్ యాంటిజెన్ టెస్టులు నిర్వహించాలి. వైరస్ వ్యాప్తి ఎక్కువగా ఉన్న నగరాల్లో తప్పనిసరిగా ఈ పరీక్షలు జరపాలి. ప్రసవం వంటి అత్యవసర పరిస్థితుల్లో.. కొవిడ్–19 నెగటివ్ ధ్రువపత్రం లేదనే కారణంగా చికిత్సను నిరాకరించరాదని, ఆలస్యం చేయరాదు. కంటైన్‌మెంట్ జోన్లలో వృద్ధులు, ఇతర దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు సహా వైరస్ సోకే ముప్పు ఎక్కువగా ఉన్నవారందరికీ నిర్ధారణ పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించాలి. హెల్త్‌కేర్ వర్కర్లు సహా ఇతర అత్యవసర సేవలు అందించే సిబ్బందిలో ఏమాత్రం లక్షణాలున్నా వెంటనే పరీక్షలు నిర్వహించాలి. వారి కుటుంబ సభ్యులు సహా వారితో నేరుగా కలిసి లక్షణాలు లేని వారందరికీ నిర్ధారణ పరీక్షలు చేయాలి. ముఖ్యంగా ముప్పు ఎక్కువగా ఉండే వృద్ధులు, దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి తప్పనిసరిగా పరీక్షలు నిర్వహించాలి. పాజిటివ్‌గా నిర్ధారణ అయిన ఐదు రోజుల నుంచి 10 రోజుల మధ్య మరోసారి పరీక్షలు జరపాలి. తొలుత ర్యాపిడ్ యాంటిజెన్ టెస్ట్ సిఫార్సు చేయాలి. ఆ తర్వాత ఆర్‌టీ–పీసీఆర్ లేదా ట్రూనాట్ లేదా సీబీఎన్ఏఏటీ టెస్టులు సూచించాలి. ఆస్పత్రిలో చేరి లక్షణాలున్న, సివియర్ అక్యూట్ రెస్పిరేటరీ ఇన్‌ఫెక్షన్‌తో బాధపడుతున్న రోగులకు పరీక్షలు నిర్వహించాలి.

# రాజ్‌నాథ్‌తో చైనా రక్షణ మంత్రి భేటీ



**మాస్కో:** భారత రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో చైనా రక్షణ మంత్రి వే ఫెంఘీ సమావేశమయ్యారు. రష్యా రాజధాని మాస్కో వేదికగా జరుగుతున్న షాంఘై సహకార సంస్థ(ఎస్‌సీవో) సదస్సులో పాల్గొనేందుకు వెళ్లిన వారు శుక్రవారం సాయంత్రం భేటీ అయ్యారు. ఇరు దేశాల మధ్య సరిహద్దుల్లో చోటు చేసుకుంటున్న తీవ్ర స్థాయి ఉద్రిక్తతల నేపథ్యంలో పలు కీలక అంశాలపై వీరు చర్చించినట్లు రక్షణ శాఖ వర్గాలు వెల్లడించాయి. మే నెలలో తొలిసారి లద్దాఖ్‌లో సైనిక ఘర్షణ చోటుచేసుకున్న తర్వాత ఇరు దేశాల మధ్య ఉన్నతస్థాయి సమావేశం జరగడం ఇదే తొలిసారి. లద్దాక్ సరిహద్దుల్లో నెలకొన్న తాజా ఉద్రిక్త పరిస్థితులపై ప్రధానంగా ఇరువురు చర్చించినట్లు తెలుస్తోంది.

# 24 గంటల్లో 86,432 కేసులు.. 1089 మరణాలు



**దిల్లీ:** భారత్‌లో కరోనా కొత్త కేసులు రోజురోజుకీ గరిష్ఠ స్థాయిలో నమోదవుతున్నాయి. గత 24 గంటల్లో దేశవ్యాప్తంగా 10,59,346 పరీక్షలు నిర్వహించగా.. కొత్తగా 86,432 కేసులు వెలుగులోకి వచ్చాయి. ఇప్పటి వరకూ ఒక్క రోజులో నమోదైన అత్యధిక కేసులు ఇవే. దీంతో మొత్తం కేసుల సంఖ్య 40,23,179కి చేరింది. వీరిలో 8,46,395 మంది వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతుండగా.. 31,07,223 మంది కోలుకొని ఇళ్లకు చేరుకున్నారు. ఇక కొత్తగా 1,089 మంది మహమ్మారికి బలయ్యారు. దీంతో ఇప్పటి వరకు కరోనా బారిన పడి మరణించిన వారి సంఖ్య 69,561కి పెరిగింది. ఇక దేశవ్యాప్తంగా రికవరీ రేటు 77.23 శాతంగా ఉండగా.. మరణాల రేటు 1.73 శాతంగా ఉంది. అయితే, దేశం మొత్తం మీద క్రియాశీలక కేసుల సంఖ్య 15,271 మేర పెరిగింది. నిన్నటితో పోలిస్తే ఇది తగ్గడం గమనార్హం. అత్యధికంగా మహారాష్ట్రలో నిన్న ఒక్కరోజే 19,218 కేసులు నమోదయ్యాయి. క్రియాశీలక కేసుల పెరుగుదలలోనూ మహారాష్ట్రదే తొలిస్థానం. ఇక దేశరాజధాని దిల్లీలో కేసుల సంఖ్య మళ్లీ పెరుగుతోంది. శుక్రవారం 2,194 కొత్త కేసులు నిర్ధారణ అయ్యాయి. గత 69 రోజుల్లో ఇవే అత్యధిక కేసులు. ఇప్పటి వరకు దేశవ్యాప్తంగా 4,77,38,491 కరోన నిర్ధారణ పరీక్షలు నిర్వహించినట్లు భారత వైద్య పరిశోధన మండలి వెల్లడించింది. గత 24 గంటల వ్యవధిలో నమోదైన మొత్తం కేసుల్లో మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, ఉత్తరప్రదేశ్‌దే సింహభాగం. ప్రస్తుతం అన్ని రాష్ట్రాల్లో ఉన్న క్రియాశీలక కేసుల్లో 62 శాతం ఈ ఐదు రాష్ట్రాల్లోనే ఉండడం గమనార్హం. అలాగే ఇప్పటి వరకు సంభవించిన మరణాల్లోనూ 70 శాతం ఈ రాష్ట్రాల్లోనే ఉన్నాయి.


# సరిహద్దుల నుంచి వెంటనే వెళ్లిపోండి!



**మాస్కో:** సరిహద్దుల్లో ఇరు దేశాల మధ్య తీవ్ర స్థాయి ఉద్రిక్తతలు నెలకొన్న తరుణంలో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, చైనా రక్షణ మంత్రి వెయ్ ఫెంఘెలు మాస్కోలో 2 గంటల 20 నిమిషాల పాటు భేటీ అయ్యారు. మే నెలలో రెండు దేశాల మధ్య ఘర్షణ వాతావరణం ప్రారంభమైన తర్వాత ఇలాంటి అత్యున్నత స్థాయి భేటీ ప్రత్యక్షంగా జరగడం ఇదే మొదటిసారి. షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) రక్షణ మంత్రుల సమావేశంలో పాల్గొనేందుకు రాజ్‌నాథ్, ఫెంఘెలు మాస్కో వచ్చారు. సరిహద్దుల్లో చైనా ప్రదర్శిస్తున్న దురుసు వైఖరిపై ఈ భేటీలో భారత్ తీవ్ర స్థాయిలో నిరసన వ్యక్తం చేసినట్లు అధికారిక వర్గాల సమాచారం. ఘర్షణలకు ముందు ఉన్న స్థితిని వెంటనే పునరుద్ధరించాలని చైనాకు భారత్ తెగేసి చెప్పినట్లు తెలుస్తోంది. అలాగే, బలగాల్ని వీలైనంత త్వరగా ఉపసంహరించుకోవాలని స్పష్టం చేసింది. ప్రస్తుతం నెలకొన్న ఘర్షణ వాతావరణం చల్లార్చేలా చర్చలు చేపట్టేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చింది. ఈ భేటీకి రాజ్‌నాథ్ వెంట రక్షణశాఖ కార్యదర్శి అజయ్ కుమార్, రష్యాలో భారత రాయబారి డి.బి.వెంటకేశ్ వర్మ హాజరయ్యారు. అంతకుముందు ఎస్‌సీవో సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించిన రాజ్‌నాథ్.. ప్రాంతీయ శాంతి, సుస్థిరతలకు పరిరక్షించుకోవాలంటే దురుసు తనాన్ని వీడాలని చైనాకు పరోక్ష హితబోధ చేశారు. ఒక దేశం మరో దేశంపై ప్రదర్శించిన దురుసుతనం వల్ల అందరూ నష్టపోవడాన్ని రెండో ప్రపంచ యుద్ధం కళ్లకు కట్టిందని రాజ్‌నాథ్ గుర్తుచేశారు.

# భారతీయ అమెరికన్ల ఓట్లు నాకే.. ట్రంప్ ధీమా

## రెండు కారణాలు చెప్పిన అమెరికా అధ్యక్షుడు



**వాషింగ్టన్:** అమెరికా అధ్యక్ష ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. అమెరికాలో ఉన్న భారతీయుల ఓట్లు తనవేనని అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు. భారత ప్రధాని మోదీ తన మిత్రుడని.. అంతేకాకుండా తను, తన కుటుంబం భారతీయులకెప్పుడూ మంచి మిత్రులే కావటంతో భారతీయుల సహకారం తమకెప్పుడూ ఉంటుందని ఆయన వివరించారు. తనను తాను భారత్‌కు మంచి మిత్రుడిగా అభివర్ణించుకునే ట్రంప్.. శ్వేతసౌధంలో జరిగిన ఓ సమావేశంలో మాట్లాడుతూ "మోదీ మాకు మంచి మిత్రుడు. ఆయన నుంచి మాకు సహాయం లభిస్తుంది. అంతేకాకుండా నా కుమార్తె ఇవాంకా ట్రంప్, కుమారుడు ట్రంప్ జూనియర్, ఆయన స్నేహితురాలు కింబర్లీలకు భారతీయుల్లో మంచిపేరుంది. భారతీయుల సెంటిమెంట్లు నాకు బాగా నచ్చుతాయి. మా పిల్లలు భారత్ గురించి తరచుగా ఆలోచిస్తారు. అదేవిధంగా భారత్ నుంచి కూడా మాకు సహకారం లభిస్తుంది. దీనితో ఇక్కడి భారతీయులు నాకే ఓటేస్తారు" అని వెల్లడించారు. ఇక ట్రంప్ కుమార్తె ఇవాంకా 2017లో భారత్ పర్యటనలో భాగంగా హైదరాబాద్‌కు విచ్చేశారు. అమెరికా అధ్యక్షుడి కుటుంబం నుంచి మనదేశానికి వచ్చిన తొలి వ్యక్తి ఇవాంకా. అంతేకాకుండా ఆమె భారత్‌కు సంబంధించిన వ్యవహారాల పట్ల సామాజిక మాధ్యమాల్లో తరచుగా స్పందించటం కూడా కలసి వచ్చే అంశం. కాగా, ట్రంప్ కుమారుడు డొనాల్డ్ ట్రంప్ జూనియర్ కూడా భారత్‌ను పలుమార్లు సందర్శించారు. అతని సన్నిహితురాలు, ట్రంప్ సలహాదారు కింబర్లీ గిల్ఫోయిల్ ట్రంప్ ఎన్నికల ప్రచారంలో కీలక పాత్ర పోషిస్తున్నారు.

# యెడియూరప్ప ప్రభుత్వం కీలక నిర్ణయం



**బెంగళూరు :** కర్ణాటకలో బీఎస్ యెడియూరప్ప నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం శనివారం కీలక నిర్ణయం తీసుకుంది. పార్టీకి చెందిన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, సీఎం రాజకీయ ముఖ్య కార్యదర్శితో పాటు పలువురిపై నమోదైన 63 కేసులను ఉపసంహరించుకోవాలనే నిర్ణయం తీసుకుంది. ఆగస్టులో జరిగిన కేబినెట్ మీటింగ్‌లోనే బీజేపీ ఎంపీ, ఎమ్మెల్యేలతో పాటు సంఘ్ పరివార్, రైతులపై నమోదైన 63 కేసులను ఎత్తివేయాలనే నిర్ణయాని కొచ్చినట్లు తెలిసింది. రాష్ట్ర హోంమంత్రి బసవరాజ్ బొమ్మయి నేతృత్వంలో ఏర్పాటు చేసిన సబ్‌కమిటీ అందజేసిన సిఫార్సుల మేరకు ప్రభుత్వం 63 కేసులును ఉపసంహరించుకుంది. వీరిలో న్యాయశాఖ మంత్రి జెసి మధుస్వామి, పర్యాటక శాఖ మంత్రి సిటీ రవి, అటవీ శాఖ మంత్రి ఆనంద్ సింగ్, వ్యవసాయశాఖ మంత్రి బీసీ పాటిల్, సీఎం రాజకీయ ముఖ్య కార్యదర్శి, ఎంపీ రేణుకాచార్య, మైసూరు–కొడుగు ఎంపీ ప్రతాప్ సింహా, హవేరి ఎమ్మెల్యే నెహ్రూ ఓలేకర్ ఇంకా తదితరులు ఉన్నారు. దీనిపై రాష్ట్ర న్యాయశాఖ మంత్రి జె.సి. మధుస్వామి స్పంది స్తూ.. 'హోంమంత్రి బసవరాజ్ కమిటీ ఇచ్చిన ఆధారాలతోనే కేసులు ఉపసంహరించారు.. ఇందులో కేవలం బీజేపీ నేతలవే కాకుండా ఇంతకు ముందు అధికారంలో ఉన్న కాంగ్రెస్, జేడీయులకు చెందిన నేతలకు సంబంధించిన కేసులను కూడా ఉపసంహరించుకుంది. బసవరాజ్ నేతృత్వంలోని సబ్ కమిటీ నివేదికతో కోర్టులకు బారం తగ్గింది' అంటూ అభిప్రాయపడ్డారు. అయితే ఈ 63 కేసుల్లో ఒకటి జె.సి మధుస్వామి పేరిట ఉండడం కొసమెరుపు. కేపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ సలీమ్ అహ్మద్ బీజేపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై తప్పుబట్టారు. కేవలం తమ పార్టీకి చెందిన నేతలపై ఉన్న కేసులను కప్పిపుచ్చుకోవడానికి కేసులు ఉపసంహరణ చేసిందంటూ విమర్శించారు. ఈ నిర్ణయంతో బీజేపీ అంతరంగిక ఎజెండా ఏంటన్నది తేటతెల్లం అయిందంటూ దుయ్యబట్టారు.

# రాజ్యసభ 'పెద్ద'లకు కరోనా భయం!

## 130 మంది 60 ఏళ్ల పైబడినవారే



**దిల్లీ:** కొవిడ్ మహమ్మారి నేపథ్యంలో ఈనెల 14నుంచి పార్లమెంటు సమావేశాలు ప్రారంభం కాబోతున్న సందర్భంలో సభ్యుల ఆరోగ్య స్థితిగతులపై వారి కుటుంబ సభ్యుల నుంచి ఆందోళన వ్యక్తమవుతోంది. ముఖ్యంగా వృద్ధులు అధికంగా ఉన్న రాజ్యసభ సభ్యుల పరిస్థితి ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఈ సభ నుంచి ప్రస్తుతం ప్రాతినిధ్యం వహిస్తున్న 244 మంది సభ్యుల్లో 130 మంది 60 ఏళ్లపైబడిన వారే ఉన్నారు. ఇందులో మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ (87) అందరికంటే పెద్దవారు. తర్వాతి స్థానంలో అకాలీదళ్ ఎంపీ సుఖ్‌దేవ్‌సింగ్ ధిండ్సా (84), తెరాస నేత కె.కేశవరావు (81), ఏఐఏడీఎంకె సభ్యుడు ఎస్.ఆర్.బాలసుబ్రహ్మణ్యన్ (81) ఉన్నారు. ఇలాంటి వారిని దృష్టిలో ఉంచుకొని పార్లమెంటు ఉభయసభాపతులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు. భౌతికదూరం నిబంధనలకు అనుగుణంగా సీట్లు ఏర్పాటుచేయడంతోపాటు, అన్ని చోట్లా శానిటైజర్లు, 72 గంటల ముందు పరీక్షల నిర్వహణను తప్పనిసరి చేశారు.

# కంగనాకు మద్దతుగా నిలిచిన కేంద్రమంత్రి



**ముంబై:** కేంద్ర మంత్రి, రిపబ్లిక్ పార్టీ నాయకుడు రామ్‌దాస్ అతవాలే కంగనా రనౌత్‌కు మద్దతుగా నిలిచారు. ముంబాయి నగరం పీఓకే(పాక్ ఆక్రమిత కశ్మీర్)ను తలపిస్తుందంటూ కంగనా రనౌత్ సంచలన వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. దీని గురించి రామ్‌దాస్ మాట్లాడుతూ, 'నాకు పూర్తిగా నిజమేమిటో తెలియదు, కానీ శివసేన పార్టీ ప్రతినిధి సంజయ్ రౌత్ నటిని ఉద్దేశించి అలా మాట్లాడటం మాత్రం ఖండించదగ్గ విషయం. కంగనా చేస్తున్న పోరాటంలో మేం ఆమె కుటుంబానికి అండగా నిలుస్తాం' అని పేర్కొన్నారు. శివసేన మహిళ విభాగం నేతలు కంగనారనౌత్‌కు వ్యతిరేకంగా నిరసనలు చేపట్టి ఆమె పోస్టర్‌లపై చెప్పులతో దాడి చేశారు. దీనిపై మహారాష్ట్ర మాజీ సీఎం దేవేంద్రఫడ్నవీస్ భార్య అమృత స్పందిస్తూ ' మేం ముంబాయి గురించి అలా అనడాన్ని సమర్థించం. కానీ ప్రతి తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచే స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు ఉన్నాయి. నటి పోస్టర్‌లపై చెప్పులతో దాడిచేయడం అనే చర్యలు హేయమైనవి' అని ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు. మహారాష్ట్ర పాక్ ఆక్రమిత కశ్మీర్‌లా మారిందని కామెంట్ చేసిన కంనా ఆ తరువాత ప్రస్తుతమున్న సంకీర్ణ ప్రభుత్వాన్ని తాలిబన్లతో పోల్చింది. దీనిపై మహారాష్ట్ర హోం మినిస్టర్ అనిల్ స్పందిస్తూ కంగనాకు రాష్ట్రంలో ఉండే అర్హత లేదు. అంత అభద్రతా భావం ఉంటే మహారాష్ట్రని వదిలి వెళ్లిపోవాలి. కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి పోరాటం చేస్తున్న పోలీసుల గురించి తప్పుగా ఎలా మాట్లాడుతుంది' అని మండిపడ్డారు.




**విజయనగరం, శ్రీకాకుళం, కాకినాడ వార్తలు**

## డ్రైవర్ కుటుంబానికి డిప్యుటీ సిఎం శ్రీవాణి పరామర్శ



**విజయనగరం, వార్తావళి, సెప్టెంబర్ 5 :** ఇటీవల కోవిడ్‌తో మృతి చెందిన ఆర్మ్‌డ్ రిజర్వు హెడ్‌కానిస్టేబుల్, డ్రైవర్ ప్రసాద్ కుటుంబాన్ని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పాముల పుష్పశ్రీవాణి శనివారం పరామర్శించారు. విజయనగరంలోని ప్రసాద్ స్వగృహానికి వెళ్లి, అతని భార్యను, ఇతర కుటుంబ సభ్యులను ఓదార్చారు. ప్రభుత్వ పరంగా ఆ కుటుంబాన్ని అన్నివిధాలా ఆదుకుంటామని, అతనికి రావాల్సినవన్నీ త్వరగా వచ్చేలా చూస్తామని డిప్యుటీ సిఎం హామీ ఇచ్చారు. ఉపముఖ్యమంత్రి శ్రీవాణి బుల్లెట్ ప్రూఫ్ వాహనానికి ప్రసాద్ సుమారు నెలరోజులపాటు డ్రైవర్‌గా పనిచేసి, రెండు రోజుల క్రితం కోవిడ్ కారణంగా మృతి చెందారు.



స్వామి వివేకానంద ఆదర్శ నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మణికి సన్మానం డాక్టర్. శ్రీరామ్ మూర్తి, డిఇఓ నాగమణి, పద్మనాభం కోవిడ్- 19 సేవలందిచినఉపాధ్యాయులు డిఇఓ నాగమణి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో ఉండి, వృత్తి భాద్యతలు నిర్వహిస్తూ సేవలు చెయ్యడం గొప్ప విషయమని అన్నారు.

**- వార్తావళి, సాలురు**



నెల్లిమర్లలో ఇ.వి.ఎం. గోడౌన్స్ తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డా. ఎం.హరిజవహర్ లాల్, పర్యటనలో పాల్గొన్న జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు

**- వార్తావళి, పార్వతీపురం**

# కోవిడ్ లక్షణాలు ఉంటే ఆసుపత్రికి తరలించాలి

## రోగులను ఆసుపత్రిలో చేర్చేబాధ్యత మిత్రాలదే

## జాయింట్ కలెక్టర్ డాక్టర్ మహేష్‌కుమార్



**విజయనగరం, వార్తావళి, సెప్టెంబర్ 5 :** పరీక్షలతో సంబంధం లేకుండా, కోవిడ్ లక్షణాలు ఉన్నవారిని వెంటనే ఆసుపత్రికి తరలించాలని జాయింట్ కలెక్టర్ (అభివృద్ధి) డాక్టర్ ఆర్.మహేష్‌కుమార్ ఆదేశించారు. ఆరోగ్యమిత్ర, సిహెచ్‌సి, పిహెచ్‌సి మిత్రాలతో కలెక్టరేట్ ఆడిటోరియంలో శనివారం సమావేశాన్ని నిర్వహించారు. వివిధ ఆరోగ్యశ్రీ నెట్‌వర్కు ఆసుపత్రులు, కోవిడ్ ఆసుపత్రుల్లో కరోనా రోగులకు అందుతున్న వైద్యం, ఇతర సదుపాయాలు, మిత్రాల సమస్యలపై చర్చించారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న వివిధ సమస్యలను, మిత్రాల పనితీరును ఆరోగ్యశ్రీ జిల్లా కో-ఆర్డినేటర్ డాక్టర్ ప్రియాంక వివరించారు. ఈ సందర్భంగా జెసి మహేష్‌కుమార్ మాట్లాడుతూ పిహెచ్‌సి, సిహెచ్‌సిల పరిధిలో గ్రామాల్లో కోవిడ్ వ్యాధిగ్రస్తులను గుర్తించినట్లయితే, వారిని ఆసుప్రతిలో చేర్పించాల్సిన బాధ్యత మిత్రాలదేనని స్పష్టం చేశారు. రోగులు ఆసుప్రతుల్లో చేరేవరకూ, వారికి అన్నిరకాల సహాయ సహకారాలను అందించాలని ఆదేశించారు. కొన్ని కోవిడ్ ఆసుపత్రుల్లో యాజమాన్యాలు రోగులతో ఆర్థిక ఒప్పందాలను చేసుకుంటున్నట్లు, అదనంగా డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఇటువంటి వాటిని సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. ఇలాంటివి ఏమైనా మిత్రాల దృష్టికి వచ్చినట్లయితే, ఫిర్యాదు చేయాలని ఆదేశించారు. ప్రయివేటుగా వైద్యం చేయించుకొనే వ్యక్తులనుంచి , ఆసుపత్రులు అంగీకార పత్రాన్ని తీసుకొనేలా చూడాలన్నారు. కేసుల నమోదు విషయంలో, ఆన్‌లైన్ జాబితాకు, ఆఫ్‌లైన్ జాబితాకు మధ్య తేడా ఉంటోందని, ప్రతీ కేసును ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. ఆసుపత్రుల్లో హెల్ప్‌డెస్కులచేత మరింత బాధ్యతాయుతంగా పనిచేయించాలన్నారు. ముఖ్యంగా రోగి ఆసుపత్రిలో చేరేటప్పుడు జాప్యం జరగకుండా చూడాలన్నారు. కోవిడ్ ఆసుపత్రుల్లోని రోగులను వైద్యులు ప్రతిరోజూ తనిఖీలు చేస్తున్నదీ లేదని పరిశీలించాలని జెసి సూచించారు.

# నిత్యావసర సరుకులు పంపిణీ

**కొత్తవలస, వార్తావళి, సెప్టెంబర్ 5 :** జిల్లా రాజకీయ వ్యవహారాల సమన్వయ కర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్నశ్రీను)జన్మదిన వేడుకలు సందర్భంగా బీసీ హక్కుల సాధన సమితి కార్యాలయం వద్ద నిత్యావసర సరుకులు పంపిణీ కార్యక్రమం బీసీ హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షులు, గీత ఉప కులాల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఉత్తరాంధ్ర సర్దార్ గౌతు లచ్చన్న సమాఖ్య గౌడ యువజన సేవా సంఘం ప్రధాన కార్యదర్శి , జాప్ జిల్లా అధ్యక్షులు గొర్లె సూరిబాబు ఆధ్వర్యంలో శనివారం పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రముఖ దంత వైద్య నిపుణులు భోగి జ్యోతిర్మయి చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమం జరిగింది.



ఈ సందర్భంగా గొర్లె సూరిబాబు మాట్లాడుతూ మజ్జి శ్రీనివాసరావు జిల్లాలో రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని కొనియాడారు. జిల్లాలో అనేక మంది ఆయన ద్వారా సేవలు పొందారన్నారు.మజ్జి శ్రీనివాసరావు రానున్న రోజుల్లో మరిన్నీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్బహించుకుని ఆయురారోగ్యాలతో.. సుఖసంతోషాలతో.. ఆనందంగా జీవించాలని రానున్న రోజుల్లో మంచి ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాక్షించారు.ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ఉపాధ్యక్షుడు పట్నాన రమణ,యువజన అధ్యక్షుడు పట్నాల వెంకటేష్ పాల్గొన్నారు.

# గురువులకే గురువు సర్వేపల్లి రాధాకృష్ణన్

## డిఎస్పీ వీరాంజనేయరెడ్డి

**ఎస్‌కోట, వార్తావళి, సెప్టెంబర్ 5 :** దేవుడు, గురువు పక్క పక్క నే ఉంటే నేను మొదట గురువుకు మాత్రమే నమస్కరిస్తా అని చెప్పిన మహానుభావుడు కబీర్ దాస్ మాత్రమేనని, గురువుకి అంతటి గొప్ప స్థానం కలిపించింది భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఒక్కరేనని విజయనగరం డీఎస్పీ పి .వీరాంజనేయ రెడ్డి అన్నారు, శనివారం అట్టాడ బీఎన్ఆర్ ఆశ్రమం లో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి ముక్య అతిధిగా విచ్చేసిన అయన సర్వేపల్లి చిత్ర పటంవద్ద జ్యోతి వెలిగించిన అనంతరం మాట్లాడుతూ విద్యార్థులుకి ఉపాధ్యాయులు కి మధ్య సంబంధాలు ఎలాఉండలో దేశానికి విడమరచ్చి చెప్పిన గొప్ప వ్యక్తి సర్వేపల్లి రాధాకృష్ణన్ నని,సమాజానికి భగవంతుని పరిచయం చేసింది గురువేనని, సర్వేపల్లి రాధాకృష్ణన్ 1888 సెప్టెంబర్ 5 న తిరుపతి సమీపాన




తీరుత్తనిలో జన్మించారని అధ్యాపకులుగా, వైస్ ఛాన్సలాగా, దేశ దౌత్యవేత్తగా,ఉపరాష్ట్రపతి గా,రాష్ట్రపతి గా ఈ దేశానికి సర్వేపల్లి నిరపమాన అనితరసాధ్యం కాని సేవలు అందించారని,కలకత్తా విశ్వవిద్యాలయంలో ఆచార్యుడుగా ఉన్న సమయంలో భారతీయ తత్వశాస్త్రం అనే గ్రంథ రాసారని 1931లో డాక్టర్ సి.ఆర్.రెడ్డి తర్వాత ఆంధ్రవిశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్‌గా పనిచేశారని వీరాంజనేయరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఆల్ల లోకేష్ కుమార్,పూసర్ల రాజేశ్,నమ్మి శ్రీనివాస్,మట్టా గోవింద్,వాడ్రేవు శ్రీనివాసరావు(కోరుకొండ బుజ్జి)జామి పోలీసు ఇన్స్పెక్టర్ సుదర్శన్, వర్రీ బాబ్జి, లగుడు సత్యం, సాయి,భార్గవి,భావాణి,తులసి,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం




**శ్రీకాకుళం, వార్తావళి, సెప్టెంబర్ 5 :** డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమం శనివారం కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ధర్మాన క్రిష్ణదాస్, రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య శాఖ మంత్రి డా.సీదిరి అప్పల రాజు హాజరై డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ మాట్లాడుతూ అన్ని దానాలలో కంటే విద్యాదానం గొప్పదని కొనియాడారు. విద్యారంగానికి డా. సర్వేపల్లి రాధాకృష్ణ చేసిన కృషికి ఫలితంగా ఆయన జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నామని మంత్రి గుర్తుచేసారు. గురువులను పూజించడం మన సంప్రదాయమని, విద్యార్థులకు జ్ఞానం ఇవ్వడం ఉపాధ్యాయుల ధర్మమని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులు మధు బాబు, ఇతర ఉత్తమ ఉపాధ్యాయులను మంత్రులు అభినందించారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ సుమిత్ కుమార్, సబ్ కలెక్టర్ గనూర్ సూరజ్ ధనుంజయ, జిల్లా రెవిన్యూ అధికారి బలివాడ దయానిధి, జిల్లా విద్యాశాఖాధికారి కె.చంద్రకళ, ఉప విద్యాశాఖాధికారి జి.పగడాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి

**బొబ్బిలి, వార్తావళి, సెప్టెంబర్ 5 :** మొదటి ఉపరాష్ట్రపతి(1952-1962) తదుపరి రాష్ట్రపతి, తత్త్వవేత్త అయినటువంటి సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి వర్ధంతి సంధర్భంగా బొబ్బిలి పట్టణానికి చెందిన న్యాయవాది తుమరాడ గంగాధర్ మాట్లాడుతూ వివిధ హొదాలలో దేశానికి చేసిన సేవను గూర్చి కొనియాడారు. ప్రధానంగా జాతి గర్వించదగ్గ ఆదర్శప్రాయమైన ఉపాధ్యాయుడని, 16సార్లు నోబెల్ సాహిత్య బహుమతికి, 11సార్లు నోబెల్ శాంతి



బహుమతికి నామినేట్ కాబడిన మహాపండితుడని అలానే 1953 నుంచి 1952 మధ్య ఢిల్లీ యూనివర్సిటీ వైస్ ఛాన్సులర్‌గా పని చేసిన ఆయన ఘనశ్యామ్ దాస్ బిర్లా తదితరులతో కలిసి రాధాకృష్ణన్ కృష్ణార్పన్ చారిటీ ట్రస్ట్‌ను స్థాపించారని చిరస్మరణీయంగా ఆయన జన్మదినాన (సెప్టెంబ-5) జాతియావత్తు ఉపాధ్యాయదినోత్సవంగా వేడుకలు జరుపుకుంటారని తెలియచేస్తూ ఆయన గొప్పదనానికి గుర్తుగా రాధాకృష్ణన్ చెవెనింగ్ స్కాలర్‌షిప్స్, రాధాకృష్ణన్ మెమోరియల్ అవార్డులు ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో ఏర్పాటు చేశారని అన్నారు. కార్యక్రమంలో రక్షమిషన్ సేవా సంస్థ అధ్యక్షులు కిశోర్ కుమార్ మరియు సురేష్, అఖిల్ పాల్గోన్నారు.

# జనసేన ఆధ్వర్యంలో గురుపూజోత్సవం



**విజయనగరం, వార్తావళి, సెప్టెంబర్ 5 :** జనసేన పార్టీ ఆధ్వర్యంలో కలక్టరేట్ ఆవరణలో గల జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద గురుపూజోత్సవాన్ని జనసేన పార్టీ నాయకులు, జిల్లా చిరంజీవి యువత అధ్యక్షుడు త్యాడ రామకృష్ణారావు(బాలు) నిర్వహించారు. ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణ గారి చిత్రపటానికి ఉపాధ్యాయులు,జనసై నుకులు పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం సమాజంలో సంఘసేవచేస్తూ,అత్యధికంగా రక్తదానం చేస్తూ ఎంతో మందికి స్ఫూర్తిగా నిలుస్తూ సమజాభివృద్ధికి కృషిచేస్తున్న శ్రీ పట్నాయక జనార్ధన్ మాష్టారు గారికి, శ్రీ త్యాడ ప్రసాద్ పట్నాయక్ మాష్టారు గారికి, శ్రీ ముదిలి నారాయణ మాష్టారు గారికి సన్మానించారు. ఈసందర్భంగా బాలు మాట్లాడుతూ సమాజానికి నిస్వార్ధంగా సేవచేస్తున్న ఉపాధ్యాయులను సత్కరించుకోవడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని,సమాజాన్ని దశ,దిశా నిర్ధేశించేది గురువులేనని,ఇటువంటి గురువులు లేకపోతే ఎవరిజీవితాల్లో వెలుగులు ఉండవని అన్నారు. ఈకార్యక్రమంలో జనసేన ఝాన్సీ వీరమహిళల శ్రీమతి ముదిలి సర్వమంగళ గారు,జనసేన నాయకులు ఏంటి రాజేష్,లోపింటి కళ్యాణ్, పళ్లెం కుమారస్వామి,దాసరి యోగేష్,నారంసెట్టి వెంకటరమణ,సలీం,ఫిరోజ్,కిలారి ప్రసాద్, బంగార్రాజు, అలీ,చిన్న పాల్గొన్నారు.

# నెల్లిమర్లలో జిల్లా కలెక్టర్ హరిజవహర్ లాల్ పర్యటన



**విజయనగరం, వార్తావళి, సెప్టెంబర్ 5 :** మిమ్స్ ఆసుపత్రి అవరణలో ఉన్న జిల్లా స్థాయి కొవిడ్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే వి.ఆర్.డి.ఎల్. లాబ్‌ను సందర్శించిన కలెక్టర్ కోవిడ్ నిర్ధారణ పరీక్షల తీరును అక్కడి ఇన్ ఛార్జి శంశేర్ నుండి తెలుసుకున్న కలెక్టర్ రోజుకు జిల్లాలో 5,000 పరీక్షలు నిర్వహించాలని లక్ష్యంగా నిర్ణయించా మని తెలిపిన కలెక్టర్ వి.ఆర్.డి.ఎల్ లాబ్ ద్వారా రోజుకు కనీసం రెండు వేల టెస్టుల ఫలితాలు వెల్లడించాలని స్పష్టం చేసిన కలెక్టర్ రోజువారీ తక్కువగా శాంపిల్ లు వస్తున్నట్లు తెలిపిన ల్యాబ్ ప్రతినిధులు ఆగష్టు, సెప్టెంబరులో ఇప్పటి వరకూ వచ్చిన శాంపిల్స్‌పై ఆరా తీసిన కలెక్టర్ రోజుకు వెయ్యి శాంపిల్స్ కూడా పంపించడం లేదని గుర్తించిన జిల్లా కలెక్టర్ డా. హరిజ వహర్ లాల్ వెంటనే శాంపిల్స్ సేకరణకు ఇన్ ఛార్జ్‌గా ఉన్న డా. గోపాలకృష్ణతో మాట్లాడిన కలెక్టర్ ప్రతిరోజు ఆర్.టి.పి.సి.ఆర్. శాంపిల్స్ సేకరణను పెంచాలని ఆదేశించిన కలెక్టర్ మిమ్స్ కోవిడ్ ఆసుపత్రిలో ఆక్సిజన్ సరఫరా పరిస్థితిని సమీక్షించిన జిల్లా కలెక్టర్ అవసరమైన ఆక్సిజన్ సరఫరా చేస్తామని తగిన మౌలిక సదుపాయాలు సిద్ధం చేసుకొని సంబంధిత సంస్థలతో ఒప్పందం చేసుకోవాలని ఇన్ ఛార్జ్ డా. సుబ్రహ్మణ్యంకు సూచించిన కలెక్టర్ అంతకుముందు నెల్లిమర్లలో వున్న ఇ.వి.ఎం. గొడౌన్స్ ను పరిశీలించి నెలవారీ నివేదిక పై సంతకం చేసిన కలెక్టర్ పర్యటనలో పాల్గొన్న జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు, నెల్లిమర్ల తహశీల్దారు రాము తదితరులు పాల్గొన్నారు.

# భావితరాలను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే

## అకేపాటి అమర్‌నాథ్ రెడ్డి



**రాజంపేట, వార్తవళి, సెప్టెంబర్ 5:** భావిత రాలను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే అని రోటరీ క్లబ్ ఆఫ్ అన్నమయ్య జిల్లా కార్యదర్శి, మాజీ శాసనసభ్యుడు అకేపాటి అమర్ నాథ్ రెడ్డి అన్నారు.గురుపూజోత్సవం సందర్భంగా కడప జిల్లా రాజంపేట ఆఫిషియల్ క్లబ్ లో రోటరీ క్లబ్ ఆఫ్ అన్నమయ్య వారి ఆధ్వర్యంలో పలువురు ఉపాధ్యాయులను సన్మానించారు. గురుపూజోత్సవం వేడుకల కార్యక్రమంలో అకేపాటి అమర్ నాథ్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పదని వారిని గౌరవించుకోవడం మన బాధ్యత అన్నారు.ప్రతి సం.రము ఈ కార్యక్రమం ఎంతో వేడుకగా జరిగేదని కరోనా వల్ల నిరాడంబరంగా నిర్వహిస్తున్నామన్నారు .ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు గురు ప్రతాప్ రెడ్డి ,కార్యదర్శి మహేష్ రెడ్డి,మండల విద్యా అధికారి చెంగల్ రెడ్డి, క్లబ్ సభ్యులు పోలా శ్రీనువాసులు రెడ్డి ,ఏ. బి.మహేష్ రెడ్డి ,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ టీచర్ల సమస్యలు పరిష్కరించాలి

**విజయనగరం, వార్తావళి, సెప్టెంబర్ 5 :** జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వరరావు విజయనగరం టౌన్ ప్రైవేటు పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఏ వెంకటేశ్వరరావు అన్నారు శనివారం గురుపూజోత్సవం సందర్భంగా ప్రైవేటు పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు తమ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు ముందుగా కోట, మూడు లాంతర్లు ,గంటస్తంభం, ఆర్టీసీ కాంప్లెక్స్ మీదగా కలెక్టర్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారిని జి నాగమణి కు వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు ఏ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా సుమారు 25 వేల మంది వరకు ఉపాధ్యాయులు ప్రైవేట్ మరియు కార్పొరేట్ పాఠశాలలు మరియు కళాశాలలు పనిచేస్తున్నారని అయితే గత ఐదు నెలలుగా వీరందరికీ జీతాలు ఇవ్వక పోవడమే కాకుండా కొంతమందిని ఉపాధ్యాయులను తొలగించడం కూడా జరుగుతుందని ఏ విషయం పై యాజమాన్యాల గానీ ప్రభుత్వం గానీ స్పందించకపోవడం అత్యంత దారుణం అన్నారు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇప్పటికే అనేక మందికి చేయూత నివ్వడం జరిగిందనే మమ్ములను కూడా ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు ప్రభుత్వం ప్రైవేటు యాజమాన్యాలకు జీతాలు ఇవ్వాల్సిందిగా ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఎక్కడ అది అమలు కావడం లేదన్నారు ఎన్నో ఏళ్లుగా ఉత్తమ విద్యార్హతలు పొందినప్పటికీ కనీసం ప్రభుత్వ ఉద్యోగం లేకపోయినా చాలీచాలని జీతాలతో వారి జీవితాలను నెట్టుకు వస్తున్న ప్రైవేటు పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ ఈశ్వరరావు, డి అప్పలరాజు, లీలా ప్రసాద్, రామారావు, పి సుబ్బలక్ష్మి, జ్యోతి, పైడి రాజు ,జమున తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విజయనగరం జిల్లా రాజకీయ వ్యవహారాల సమన్వయ కర్త చిన్న శ్రీను గారి పుట్టినరోజు సందర్భంగా, వసంత విహార్ లో పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా ప్రధాన కార్యదర్శి పులి రాజు గారు ,జిల్లా యువజన విభాగ అధ్యక్షులు అవనాపు విక్రమ్ గారు, చీపురుపల్లి మండల పార్టీ అధ్యక్షులు అనంత్ , జిల్లా బ్రాహ్మణ సంఘ సెక్రటరీ రాకేష్ శర్మ, పాల్గొన్నారు.

**- వార్తావళి, సాలూరు**

# సంపాదకీయం

## ఆంతరంగిక భద్రతా(మీసా) చట్టం

దేశ భద్రతకు ముప్పుతెచ్చే నేరగాళ్లను అదుపు చేయడానికి తీసుకొచ్చిన చట్టాలు మన దగ్గర దుర్వినియోగమవుతున్నాయని చెప్పడానికి ఉత్తరప్రదేశ్‌కు చెందిన డాక్టర్ కఫీల్ ఖాన్ నిర్బంధం తాజా ఉదాహరణ. ఆయనను జాతీయ భద్రతా చట్టం(నాసా) కింద అరెస్టు చేయడం చెల్లదని, తక్షణం విడుదల చేయాలని అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పు పర్యవసానంగా డాక్టర్ కఫీల్ మంగళవారం నిర్బంధం నుంచి విముక్తులయ్యారు. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గోవింద్ మాథుర్, జస్టిస్ సౌమిత్రదయాళ్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం ఈ తీర్పునిచ్చింది. సీఏఏ వ్యతిరేక ఉద్యమకారులను ఉద్దేశించి అలీగఢ్ ముస్లిం యూనివర్సిటీ ప్రాంగణంలో ఆయన చేసిన ప్రసంగం ఈ చట్టం ప్రయోగానికి ప్రభుత్వం చెప్పిన కారణం. కానీ ఆయన ప్రసంగంలో ఎంపిక చేసుకున్న కొన్ని భాగాల ఆధారంగా కేసు పెట్టడం కాక మొత్తంగా దాని నిజమైన ఉద్దేశమేమిటో గ్రహించాలని న్యాయమూర్తులు తేల్చిచెప్పారు. అందులో హింసను లేదా విద్వేషాన్ని ప్రోత్సహించే అంశాలేమీ లేవన్నదే వారి మాట. మూడేళ్లక్రితం గోరఖ్‌పూర్ ప్రభుత్వాసుపత్రిలో ఆక్సిజెన్ సిలెండర్ల కొరత కారణంగా వందలాదిమంది పిల్లలు మృత్యువాత పడినప్పటినుంచి డాక్టర్ కఫీల్ ఖాన్ వార్తల్లోకెక్కారు. ఆ ఉదంతం సమయంలో ఆయన చొరవ తీసుకుని దాదాపు 500 సిలెండర్లు లభ్యమయ్యేలా చూడటం వల్ల అనేకమంది పసిపిల్లల ప్రాణాల్ని కాపాడటం సాధ్యమైందని అప్పట్లో ఇతర వైద్యులు చెప్పారు. సిలెండర్లను తీసుకురావడంలో డాక్టర్ ఖాన్‌కు తోడ్పడిన సశస్త్ర సీమాబల్ సిబ్బంది సైతం ఆ మాటే అన్నారు. ఈ ఉదంతంపై దర్యాప్తు చేసిన స్టాంప్ అండ్ రిజిస్ట్రేషన్ విభాగం ముఖ్య కార్యదర్శి హిమాన్షు కుమార్ సారథ్యంలోని అధికారుల బృందం కూడా ఆయనకు క్లీన్ చిట్ ఇచ్చింది. ఆక్సిజెన్ సిలెండర్ల నిర్వహణ ఆయనకు సంబంధించింది కాదని... కనుక ఆయన్ను దోషిగా చెప్పడం సాధ్యం కాదని వివరించింది. ఈలోగా డాక్టర్ కఫీల్ జైలుకెళ్లక తప్పలేదు. నేరగాళ్లు కొత్త ఎత్తులు ప్రయోగించినప్పుడు, దేశానికి కొత్త కొత్త రూపాల్లో సవాళ్లు ఎదురవుతున్నప్పుడు వాటిని అరికట్టడానికి సమర్థవంతమైన చట్టం తీసుకురావడం అవసరమే. కానీ ఇతరేతర ఉద్దేశాలతో వాటిని ఇష్టానుసారం ప్రయోగించడం వల్ల అమాయకులు ఇబ్బందుల పాలవుతారు. ఇందిరాగాంధీ హయాంలో 1971లో తీసుకొచ్చిన ఆంతరంగిక భద్రతా(మీసా) చట్టం అత్యవసర పరిస్థితి కాలంలో ఎంతో దుర్వినియోగమైంది. ఇప్పుడు బీజేపీ సీనియర్ నేతలుగా వున్నవారెందరో అప్పుడు జనసంఘ్ పార్టీలో క్రియాశీలంగా పనిచేస్తూ ఆ చట్టం కోరల్లో చిక్కుకున్నారు. 1977 ఎన్నికల్లో అధికారంలోకొచ్చిన జనతా పార్టీ ఈ అనుభవాలన్నీ గమనించి ఆ చట్టాన్ని రద్దు చేసింది. కానీ మళ్లీ అధికారంలోకొచ్చిన ఇందిరాగాంధీ 1980లో మీసాను మించిన కఠిన నిబంధనలతో తెచ్చిన చట్టమే జాతీయ భద్రతా చట్టం. ఎలాంటి కారణం చూపకుండా 12 నెలలపాటు పౌరులను నిర్బంధించడానికి వీలు కల్పించే ఈ చట్టంపై కూడా తీవ్ర నిరసనలు వెల్లువెత్తాయి. అది దుర్వినియోగమవుతున్నదని ఆరోపణలు వచ్చాయి. ఈ చట్టం రాజ్యాంగబద్ధమేనని సుప్రీంకోర్టు తేల్చిచెప్పినా... ఎవరినైనా ఆ చట్టం కింద అక్రమంగా నిర్బంధించారని భావించినప్పుడు న్యాయస్థానాలు జోక్యం చేసుకుంటున్నాయి. కానీ ఈలోగా ఆ చట్టం కోరల్లో చిక్కుకున్నవారు తమ తప్పేమీ లేకుండా అకారణంగా జైళ్లలో గడపవలసి వస్తున్నది. ఇప్పుడు డాక్టర్ కఫీల్ ఖాన్ కేసు కూడా అటువంటిదే. మొన్న ఫిబ్రవరిలో అరెస్టయ్యాక ఆయన నిర్బంధాన్ని రెండుసార్లు పొడిగించారు. అక్రమ నిర్బంధాల వల్ల కఫీల్ ఖాన్ వంటివారు, వారి కుటుంబసభ్యులు వ్యక్తిగతంగా ఇబ్బందులు పడతారు. కానీ ప్రభుత్వాలకు, సమాజానికి జరిగే నష్టం అంతకన్నా ఎక్కువే. ప్రభుత్వాల శక్తియుక్తులన్నీ ఇలా అనవసరమైన కేసుల్లో వృథా చేయడం వల్ల సమాజానికి ముప్పుగా పరిణమించే అవకాశమున్న నిజమైన నేరగాళ్లు తప్పించుకునే అవకాశం వుంది. ఇదే ఉత్తరప్రదేశ్‌లో మొన్న జూలైలో పోలీసుల ఎన్‌కౌంటర్‌లో మరణించిన వికాస్ దుబే ఉదంతమే అందుకు ఉదాహరణ. ఒక నేర సామ్రాజ్యాన్ని నిర్మించుకుని, తనకు అడ్డొస్తారని అనుమానం వచ్చినవారిని హత్యలు చేస్తూ ఎదిగిన మాఫియా డాన్ దుబే డీఎస్‌పీ, ముగ్గురు ఎస్ఐలు సహా ఎనిమిదిమంది పోలీసుల ప్రాణాలు తీశాడు. పోలీసులనే కాదు... 2001లో ఇతగాడు ఏకంగా రాష్ట్ర మంత్రిని నడిరోడ్డుపై దారుణంగా కొట్టి ఆ తర్వాత పోలీస్‌స్టేషన్‌లో పోలీసుల ఎదుటే ఆయన్ను కాల్చిచంపాడు. జాతీయ భద్రతా చట్టమైనా, మరే ఇతర ముందస్తు నిర్బంధానికి సంబంధించిన చట్టమైనా ప్రయోగించడం సరైందా కాదా అన్నది న్యాయస్థానాలు చూడాలని 2011లో తమిళనాడుకు చెందిన ఒక కేసులో సుప్రీంకోర్టు సూచించింది. లేనట్టయితే వ్యక్తి స్వేచ్ఛకు ముప్పు కలిగే ప్రమాద మున్నదని హెచ్చరించింది.

## చరిత్రలో సెప్టెంబర్ — ఆవుల గోపాలకృష్ణమూర్తి వర్థంతి

**1860 : ప్రముఖ సాంఘిక సేవిక, రచయిత జేన్ ఆడమ్స్ జననం.(మ.1935)**

**1906 : ప్రముఖ వైద్యురాలు,మాజీ పార్లమెంటు సభ్యురాలు కొమర్రాజు అచ్చమాంబ జననం (మ.1964).**

**1936 : తెలుగు కవి, సాహితీ విమర్శకుడు అద్దేపల్లి రామమోహనరావు జననం. (మ.2016)**

**1950 : సుప్రసిద్ధ అవధాని గండ్లూరి దత్తాత్రేయశర్మ జననం.**

**1966 : ఎ.జి.కె. గా ప్రసిద్ధిచెందిన హేతువాది ఆవుల గోపాలకృష్ణమూర్తి మరణం (జ.1917).**

**1968 : పాకిస్థాన్ క్రికెట్ క్రీడాకారుడు సయీద్ అన్వర్ జననం.**

**1996 : ఆంధ్ర, నాగార్జున విశ్వవిద్యాలయాలలో తెలుగు ఆచార్యుడు తూమాటి దోణప్ప మరణం (జ.1926).**

**2005 : ప్రఖ్యాత నేత్రవైద్య నిపుణుడు డాక్టర్ పెరుగు శివారెడ్డి మరణం.(జ.1920).**

**2012 : బుల్లితెర రచయిత మరియు నటుడు చెరుకూరి సుమన్ మరణం.(జ.1966)**

**2018 : తెలంగాణ అసెంబ్లీ రద్దు చేయబడింది.**

ఎ.జి.కె.గా ప్రసిద్ధిచెందిన హేతువాది ఆవుల గోపాల కృష్ణమూర్తి. వీరు ఏప్రిల్ 29, 1917 న జన్మించారు. సూత పురాణం లోని పద్యాలన్నీ కంఠతా పట్టాడు. ఆవుల సాంబశివరావు పై ఈయన ప్రభావం ఉంది. రాడికల్ హ్యూమనిస్టు, సమీక్ష పత్రికలు నడిపారు. 1952 తెనా లిలో ఈయన జరిపిన హ్యూమ నిస్టు సభకు ఎం.ఎన్.రాయ్ ప్రారంభోపన్యాసాన్ని పంపారు. 1964లో అమెరికా ప్రభుత్వం ఈయన్ని ఆహ్వానించింది. వివేకా నందపై ఈయన చేసిన




విమర్శల దృష్ట్యా ఈయన్ని అమెరికా వెళ్ళనివ్వరాదని ఆంధ్రప్రభ ఆందోళన చేసింది. గుంటూరు జిల్లా తెనాలి తాలూకా మూల్పూరు గ్రామంలో సామాన్య మధ్యతరగతి రైతు కుటుంబంలో కనిష్ఠుడుగా ఏప్రియల్ 29-1917లో జననం. ఉన్నత పాఠశాలా విద్యాభ్యాసం తురుమెళ్ళలో. ఆనాడే విద్యార్థులలో వేరుగా మసిలాడు. ప్రైవేటుగా తెలుగు చదువుకున్నాడు. అప్పుడే 'కృష్ణశతకం' వ్రాసాడని వినికిడి. కళాశాల విద్యాభ్యాసానికి గుంటూరు ఆంధ్ర క్రైస్తవ కళాశాలలో చేరినప్పటినుండి ప్రతిభా వ్యుత్పత్తులు విస్ఫార నారంభించినవి. స్వగ్రామంలో జి.బి.యస్. సరస్వతీ స్వాములవారితో తాత్త్విక చర్చ ఫలితంగా కలానికి పదునెక్కింది. గుంటూరు కళాశాలా జీవితంలో భవిష్యత్తుకు పునాదు లెర్పడ్డాయి. ఇంగర్ సాల్, త్రిపురనేని రామ స్వామి రచనలు ఛాందస భావాల్ని ఛేదించటానికి వుపకరించగా, ఆ ప్రోత్సాహం మున్ముందుకు నడిపిం చింది. పట్టణ విద్యార్థి సంఘానికి అధ్యక్షుడుగా ఎన్నుకోబడటం అందులో భాగమే. అప్పుడే కర్ణా కర్ణిగా ఎం.ఎన్.రాయ్‌ని గురించి విని, తెలుసుకో వాలనే జిజ్ఞాసలోవుండగా, ఒకానొక కమ్యూనిస్టు రాయ్ ని దూషిస్తుంటే, సాచి చెంపపెట్టు పెట్టిన ఉద్రేకి గొపాలకృష్ణమూర్తి. ఆప్తమిత్రుడు ఎలవర్తి రోసయ్య చాదస్తాన్ని వదలించ దీక్షబూని, త్రిపురనేని రామస్వామి పద్యాలు వినిపించి, విప్లవబీజాలు నాటి ఒకనాటి రాత్రి పిలక కత్తిరించిన చిలిపి గోపాల కృష్ణమూర్తి. యధార్థ సాహిత్య సమితి స్థాపించి గ్రాంధిక వాదానికి మద్దత్తుగా రచనలు సాగించాడు. ఎ.జి.కె. పెళ్ళి ఉపన్యాసాలంటే అదొక సాహిత్య వ్యాసం అనవచ్చు. ప్రతి చోట ప్రత్యేక పాయింట్లు చెప్పేవారు. ఎజికె చేత ఎందరో రచయితలు కవులు పీఠికలు రాయించుకున్నారు. వీరు సెప్టెంబరు 6, 1966లో చనిపోయారు.

## జగత్తుకు ప్రాణం వాయువే!

**వాయుః ప్రాణః సుఖం వాయుః**
**వాయుః సర్వమిదం జగత్**
**వాయునాసం పరిత్యక్తం**
**సుఖం విద్దతే జగత్**

వాల్మీకి మహర్షి రామాయణాన్ని రచిస్తూ 'వాయువే' ప్రాణం అన్నాడు. వాయువే సమస్తం. అది ఆగిపోయిందంటే ఇక లోకం ఉండదు. నీటిని ఇచ్చే శక్తి మేఘాలకు ఉంటుంది. దానధర్మాలు చేయడంలో మేఘాలు సుప్రసిద్ధమని అనుకుంటాం. మరి, ఆ మేఘాలు కురవాలంటే ఒక ఉష్ణశక్తి ఉండాలి. దాన్ని కదపాలి. 'దయాను పవనో నయనాంభుధారా'. ఇక్కడ మేఘం వర్షించాలంటే పవ నం దయ చూపాలి. శుభ్రానికి మొట్టమొదటి మెట్టు గాలి దే. ఏ వస్తువులో ఏది అడ్డుకున్నా శుభ్రపరిచేది గాలే. వాయువు చేయలేనిది ఏదీ లేదు. అందుకే, 'వాయుర్వ అపామాయతనం' అన్నారు. నీరు ఉండటానికి, ఆ నీటిని పొందడానికి, ఆ నీరు ప్రకాశించడానికి కారణం ఎవరం టే వాయువే. గాలి లేకపోతే నీరు లేదు. నీరు కాలుష్యమై నా మరిగించుకొని తాగవచ్చు. కానీ, గాలి కలుషితమైతే ఏమీ చేయలేం. నీటికి శక్తినిచ్చేది, అగ్నికి, భూమికి శక్తి నిచ్చేది కూడా గాలే.యావత్ ప్రపంచానికి సర్వభూతాలకు ప్రాణాన్ని నిలిపేది గాలే. అందుకే, దాన్ని 'జగత్ ప్రాణం' అంటారు. అది లేకపోతే విశ్వం లేదు. వాయువే సమస్తం. ఆఖరకు వాయువు లేకపోతే ధర్మం కూడా ఉండదు. ధర్మం లేక మనం ఉన్నా లేనట్టే లెక్క. పూజలు చేయాలన్నా, ఆచమనం చేయాలన్నా, వేళ్ళు మడవాలి. చేయి కదలాలి. మన శరీరం లోపల వాయువు తిరుగుతుంటేనే ఏ అవయవాలైనా



చలిస్తుంటాయి. మనం ఊపిరి పీల్చిన తర్వా త ఆ వాయువు పది రూపాలుగా మారుతుంది. ప్రాణ, అపాన, వ్యాన, ఉదాన, సమాన, నాగ, కూర్మ, కృకర, ధనంజయ, దేవదత్త. మన శరీరాన్ని పంచభూతాలతో నిర్మించిందా అమ్మవారు. మన శరీర అవయవాలన్నీ సమానంగా పెరిగేది, గోర్లు , వెంట్రుకలు సమానంగా పెరిగేది కనుబొమ్మలు, కనురెప్పలు ఏ స్థాయిలో ఉండాలో అదంతా సమాన వాయువు వల్ల జరుగుతుంది. మన కడుపులోని ఆకలిని ఒక మంటగా సూచించేది నాగ వాయువు. అందుకే, కొన్ని ప్రాంతాల్లో వాయువుని 'ముఖ్య ప్రాణుడు' అంటారు. వాల్మీకి మహర్షి ఇంకో సందర్భంలో, 'అశరీరః శరీరేషు వాయుః చలతి పాలయం' అంటాడు. అంటే, వాయువుకు శరీరం ఉండదు. దానిని చూడాలంటే కనపడదు. కానీ, అన్ని శరీరాలలోకి వెళ్లి పాలన చేస్తుంది. మన శరీరానికి ధారక, పోషక కూడా వాయువే. వాయువు కదిలి మనలను అనుగ్రహిస్తున్నది. భగవతి అపారమైన కరుణ కలది. అంతే శక్తి కలదికూడా. మన కంటికి కనబడకపోయినా జీవుడిని, జీవాలను బతికించే పంచభూతాలను ఆ అమ్మవారే రక్షించా లి. మనిషి తన బుద్ధితో శ్రద్ధను అలవాటు చేసుకొని కంటికి కనబడకపోయినా ఏదో గొప్ప శక్తి ఉందని, దానివల్లే ప్రాణ జాతి నిలబడుతున్నదని తెలుసుకోవాలి. ఆ మేరకు జరుగుతున్న క్రియాకలాపాలను దృష్టిలో పెట్టుకొని, ఆ వెనకనున్న అమ్మవారి శక్తినీ గుర్తించి నమస్కరించి, ఆమె ను ప్రసన్నం చేసుకోవాలి. బుద్ధితో శాస్త్రాన్ని గురువును అర్థం చేసుకోవాలి. లేకపోతే, గ్రహణశక్తి కలిగిన మానవజన్మ నిరర్థకమవుతుంది. వాయువు కదలకుంటే చాలా ప్రమాదం. అది ఎక్కడో ఒకచోట ఉండి అంతటికీ రాలేనంటే ఏమవుతుంది? ఒక్క ప్రాణమూ నిలవదు. మన సుఖకారకాలన్నీ పంచభూతాలే. అమ్మవారు వీటన్నింటిలో ఉన్నది.

# గంగను చూసిన దేవుడు

(నిన్నటి తరువాయి)



"ఇప్పుడీ రథాన్ని మెల్లగా ఎలాంటి శబ్దమూ లేకుండా అవతలి ఒడ్డుకు చేర్చు." అన్నాడు సుమంత్రునితో. అలాగేనంటూ గుర్రాలను పువ్వుల మీదా, మేఘాల మీదా నడిపించినట్టుగా నడిపించి, నది అవతలి ఒడ్డుకు చేర్చాడు సుమంత్రుడు. కిందకి దిగారంతా. 'సుమంత్రా! ఇప్పుడీ రథంతో నువ్వు మళ్ళీ ఆ గట్టుకి వెళ్ళిపో! వెళ్ళిపోయి, అయోధ్యకు దారితీసే దారిలో ఇసుకలో కొంత దూరం ప్రయాణించు. రథచక్రాల ముద్రలు ఇసుకలో బలంగా పడాలి. పడేట్టుగా ప్రయత్నించు. తర్వాత ఏం చేస్తావంటే ముద్రలు పడని నేలమీద రథాన్ని నడిపి, మళ్ళీ ఈ గట్టుకురా!" చెప్పాడు రాముడు. భర్త మాటల్లో మర్మం అర్థం కాలేదు సీతకి. అయోమయానికి గురయిందామె. అడిగిందిలా. "ఇదంతా ఏమిటి స్వామీ? మంత్రిగారిని ఎందుకు ఇబ్బంది పెడుతున్నారు?""ఎందుకంటే...రేపు నిద్ర నుంచి మేల్కొన్న జనం మనకోసం చూస్తారు. కనిపించం. అయో ధ్యకు దారితీసే దారిలో రథచక్రాల ముద్రలు గమనించి, మనం అయోధ్యకు వెళ్ళిపోయామనుకుంటారు. దాంతో ఆనందంగా వారంతా అయోధ్యకు చేరుకుంటారు. నాకు కావాల్సింది అదే!" అన్నాడు రాముడు."బాగుంది" అని సన్నగా నవ్వుకున్నదామె. రాముడు చెప్పినట్టుగానే చేసి, సుమంత్రుడు వచ్చాడు. సీతాలక్ష్మణులసహా రథాన్ని ఎక్కాడు రాముడు. గుర్రాలను అప్పుడు వడిగా తోలాడు సుమంత్రుడు. రథం శరవేగంతో ప్రయాణించి చీకట్లను చీల్చుకుంటూ వెళ్ళిపోయింది. తెల్లారింది. పౌరులు మేల్కొన్నారు. లేవగానే రాముణ్ణి చూడాలి వారు. రాముడు లేడక్కడ. లక్ష్మణ సుమంత్ర సీతలు కూడా లేరు. రథం లేదు. అంతా ఏమయ్యారు? ఆందోళన చెందారు. పరుగులెత్తి అటూ ఇటూ చూశారు. అయోధ్యకు వెళ్ళే దారిలో రథం జాడలు కనిపించాయి వారికి. సంతోషించారు. "రాముడు అయోధ్యకు తిరిగి వెళ్ళిపోయాడు." అనుకున్నారు."రాముడు మా మాట కాదనడు. విన్నాడయితే. అయోధ్యకు వెళ్ళిపోయాడు కదా, పదండి, మనమూ అయోధ్యకు వెళ్ళిపోదాం." అన్నారు బ్రాహ్మణులు. పదండి అంటే పదండి అంటూ అంతా ఆనం దంగా అయోధ్యకు చేరుకున్నారు. నగరంలో మార్పులేదు. నిన్న ఎలా ఉందో ఈరోజు కూడా అలాగే బాధగా, భయంగా ఉంది. దెబ్బతిన్న జింకలా ఉంది నగరం. ముడుచుకుని పడుకునే ఉంది. రాముడు తిరిగి వచ్చిన సంగతి తెలియదేమో! చెబితే తెప్పరిల్లుతుందని చెప్పబోయారు. "ఎక్కడ వచ్చాడు రాముడు? ఏడీ?" అడిగారు ప్రజలు."రాలేదా?" అన్నారు పౌరులు. ఆశ్చర్యపోయారు."రామయ్య మాటంటే మాటే! మాట తప్పి అయోధ్యకు ఎందుకు వస్తాడయ్యా? వచ్చాడని మీరెలా అనుకున్నారు? ఇక్కడేం ఉందని ఆ దేవుణ్ణి వదలి వచ్చారు?" చీదరించుకున్నారు ప్రజలు. "మోసం" అన్నారు పౌరులు. నెత్తికొట్టుకున్నారు. "కన్నబిడ్డల్లాంటివాళ్ళం, మమ్మల్ని మోసం చేస్తావా? మమ్మల్ని వదలి వెళ్ళిపోతావా?" అంటూ రాళ్ళకేసి తలలు బాదుకున్నారు పౌరులు. విలపించసాగారు. ముసలి బ్రాహ్మణులు స్పృహ తప్పి పడిపోయారు. "రాముడికోసం మనమే ఇంతగా బాధపడుతోంటే కన్నతండ్రి ఆ దశరథుడు ఇంకెంతగా బాధపడుతున్నాడో! ఈ బాధను రాజు తట్టుకోలేడు. పోతాడు. త్వరలోనే చనిపోతాడు." అనుకున్నారంతా. అరాజక స్థితిలో అయోధ్యలో బతకడం కష్టం అనుకున్నారు. దీనంతటికీ కారణం కైకంటూ, ఆమెను దుమ్మెత్తి పోశారంతా. కళకళలాడే అయోధ్య కళావిహీనమైంది. అంగళ్ళు మూతబడ్డాయి. హోమాలు లేవు. విందులూ, వినోదాలూ కరువయ్యాయి. గడ్డ కట్టిన చీకటి సముద్రంలా ఉంది అయోధ్య. చప్పుడన్నదే లేదెక్కడా. అంతటా శ్మశాననిశ్శబ్దం ఆవరించుకుని ఉంది.ఫఫఫరామలక్ష్మణులు రథాన్ని ఆపమన్నారు. సుమంత్రుడు ఆపాడు. ముగ్గురూ సంధ్యను ఉపాశించారు. వెంటనే ప్రయాణాన్ని ప్రారంభించారు. బాట పొడుగునా కోసలదేశపు అందాలు చూస్తూ ఆనందించసాగారు. రామవనవాస వార్త గ్రామ గ్రామానా వ్యాపించిందేమో! జానపదులంతా బాటకి ఇరువైపులా నిల్చుని ఉండి, తాను కనిపించగానే గుండెలు బాదుకుంటూ దుఃఖించడాన్ని రాముడు తట్టుకోలేకపోయాడు. రథాన్ని మెల్లగా పోనీయమని చెప్పి, చేతులు జోడించి ప్రజలకు నమస్కరించ సాగాడు. మృదువుగా చెప్పాడిలా."అమ్మలారా! అయ్యలారా! నన్ను మీరెంతగా ప్రేమిస్తున్నారో, మీ బాధను చూస్తోంటే నాకు తెలుస్తోంది. నేను తండ్రి మాటకు కట్టుబడ్డట్టుగానే మీరు కూడా మీ మీ కార్యకలాపాలకు కట్టుబడి ఉండండి. వాటిని నిరాటంకంగా కొనసాగించండి. ఎవరి పనుల్లో వారుండండి. అలా ఉంటేనే అందం, ఆనందం." ఊరు అడిగి, పేరు అడిగి, పేరు పేరునా ప్రజలను ఓదార్చసాగాడు రాముడు. ఓదార్చిన రాముణ్ణి వదలలేక వదలలేక వదులుతున్నట్టుగా, ఆ రథం చుట్టూ ప్రదక్షిణలు చేసి తప్పుకోసాగారు పౌరులు.

(మిగతా రేపటి సంచికలో)

## క్యారెట్ జ్యూస్ వల్ల ఇన్ని ప్రయోజనాలా ..?



క్యారెట్ ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. వీటిని దాదాపు అందరూ ఇష్టంగా తింటారు. వీటిని వంటలలో కంటే పచ్చిగానే తినడానికి ఇష్టపడతారు. కానీ కొంతమందికి మాత్రం క్యారట్స్ తినడానికి ఇష్టపడరు. ఎన్ని రకాలుగా చెప్పినా వీటిని తినరు. అలాంటప్పుడు జ్యూస్ రూపంలో క్యారట్స్ తీసుకుంటే అద్భుత ప్రయోజనాలు పొందవచ్చు. క్యారెట్ జీర్ణం కావడానికి సుమారు రెండున్నర గంటల సమయం పడుతుంది. రోజు క్యారెట్ తీసుకోవడం వల్ల గ్యాస్ట్రిక్ అల్సర్, జీర్ణశయ సంబంధ క్యాన్సర్ బారినపడకుండా ఉండవచ్చు. స్మోకింగ్ చేసేవాళ్లలో వచ్చే రకరకాల క్యాన్సర్ల రిస్క్ ని తగ్గించడానికి క్యారట్ జ్యూస్ సహాయపడుతుంది. క్యారెట్ జ్యూస్ ని రెగ్యులర్ గా తీసుకోవడం వల్ల గుండె కొట్టుకున్నప్పుడు గుండె ఎదుర్కొనే సమస్యలతో పోరాడే శక్తిని పొందవచ్చు. క్యారట్ జ్యూస్ లో యాంటీ ఆక్సిడెంట్స్, పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఇది చర్మం, జుట్టు న్యాచురల్ గ్లో పొందడానికి సహాయపడుతుంది.క్యారెట్లో పీచు పదార్థం ఎక్కువుగా ఉండటం వల్ల మలబద్ధకాన్ని నివారించేందుకు ఉపయోగపడుతుంది.క్యారట్స్ ద్వారా విటమిన్ ఏ పుష్కలంగా పొందవచ్చు. విటమిన్ ఏ కంటి ఆరోగ్యానికి, కంటి చూపు మెరుగవడానికి సహాయపడుతుంది. ప్రతిరోజు రాత్రి ఒక కప్పు క్యారెట్ రసంలో ఒక గ్లాసు పాలు, కొద్దిగా తేనె కలిపి పది బాదం పప్పులతో పాటు తీసుకుంటే మానసికంగా శ్రమపడే వారికి ఎంతో ఉపయోగపడటమే కాకుండా ఆలోచనాశక్తి, జ్ఞాపకశక్తి పెంపొందుతుంది. మూడు వారాల పాటు ఖచ్చితంగా క్యారట్ జ్యూస్ తాగడం వల్ల ఆడవాళ్లలో వచ్చే బ్రెస్ట్ క్యాన్సర్ రిస్క్ ని తగ్గిస్తాయి. పచ్చి క్యారెట్ ను తినడం వల్ల నులిపురుగు లాంటి సమస్యలు తొలగడంతో పాటు, రక్తం శుభ్రపడుతుంది.

## దగ్గును త్వరగా తగ్గించే చిట్కాలు..!




అధిక శాతం మందిని ఇబ్బందులకు గురి చేసే సమస్యల్లో దగ్గు కూడా ఒకటి. జలుబుతోపాటు కొందరిని దగ్గు బాగా ఇబ్బందులకు గురి చేస్తుంటుంది. అయితే దీనికి ఇంగ్లిష్ మెడిసిన్ వాడాల్సిన పనిలేదు. మన ఇండ్లలో ఉండే సహజ సిద్ధమైన పదార్థాలను ఉపయోగించి దగ్గును త్వరగా తగ్గించుకోవచ్చు. మరి అందుకు ఏం చేయాలంటే..? ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో కొద్దిగా నిమ్మరసం, తేనె కలుపుకుని తాగితే దగ్గు నుంచి ఉపశమనం లభిస్తుంది. లేదా హెర్బల్ టీలో తేనె కలుపుకుని తాగినా దగ్గును తగ్గించుకోవచ్చు. పైనాపిల్ పండ్లలో ఉండే బ్రొమెలెన్ దగ్గును త్వరగా తగ్గిస్తుంది. పైనాపిల్ పండ్లను తినడం ద్వారా దగ్గును త్వరగా తగ్గించుకోవచ్చు. ఒక పాత్రలో కొద్దిగా నీటిని తీసుకుని అందులో కొన్ని పుదీనా ఆకులు వేసి మరిగించాలి. ఆ తరువాత వచ్చే మిశ్రమాన్ని తాగితే దగ్గు తగ్గుతుంది. ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో కొద్దిగా అల్లం రసం, నిమ్మరసం కలుపుకుని తాగితే దగ్గు తగ్గుతుంది. లవంగాలు, దాల్చినచెక్క, అల్లం రసం, మిరియాలు కలిపి వేసి తయారు చేసిన మసాలా టీని తాగడం వల్ల కూడా దగ్గు నుంచి త్వరగా ఉపశమనం పొందవచ్చు.

ముప్పై కేజిపసిడి మురిపముగొలుపగ
పసిడిహారములను భవ్యముగను
కోట్లరూప్యములతొకోనేటిరాయున్కి!
నవ్యకాంతితోడ
నమరిచి రట!




– మల్లాది సోమేశ్వర శర్మ, 9603995769









– మహాత్మా గాంధీ



## 'ఆదిపురుష్'లో సీతగా అంగీకరిస్తుందా?

బాలీవుడ్ డైరెక్టర్ ఓం రౌత్.. ప్రభాస్ హీరోగా ఆదిపురుష్ పాన్ ఇండియా మూవీని ప్రకటించినప్పటి నుండి ఈ సినిమాపై రకరకాల న్యూస్ లు ప్రచారంలోకొచ్చాయి.. వస్తున్నాయి. ప్రభాస్ రాముడిగా ఈ సినిమాలో కనిపించబోతున్నాడని అందరూ ఫిక్స్ అవుతున్నారు. అయితే రాముడి కేరెక్టర్ అయినా.. రాముడి లుక్స్‌లో ప్రభాస్ కనిపించడని, అలాగే రామాయణమే ఆదిపురుష్ అని చెప్పకుండా మోడ్రెన్ రామాయణం అన్నట్టుగా ప్రచారం జరుగుతుంది. ఇక ఈ సినిమాలో రావణాసురుడు పోలిన విలన్ పాత్రని సీనియర్ హీరో సైఫ్ అలీ ఖాన్ చేసున్నాడని వార్తలొస్తున్నాయి. ఇక హీరోయిన్ విషయమై రకరకాల న్యూస్‌లు వినిపిస్తున్నాయి. ప్రభాస్ రాముడైతే.. సీతగా సౌత్ హీరోయిన్ కీర్తి సురేష్ పేరు పరిశీలనలో ఉంది అంటే... మరోపక్క బాలీవుడ్ టాప్ హీరోయిన్ కియారా అద్వానీ పేరు సీత లిస్ట్‌లో చేరింది. ప్రభాస్ - ఓం రౌత్‌లు కీర్తి సురేష్‌ని కానీ లేదంటే మంచి ఫేమ్ ఉన్న కియారా అద్వానీని కానీ సీత కేరెక్టర్‌కి బావుంటుంది అని భావిస్తున్నారట. అయితే కీర్తి సురేష్ కేవలం సౌత్‌కే పరిమితం, కియారా అద్వానీ అయితే ఇటు సౌత్‌కి కాస్త పరిచయం ఉంది. అలాగే బాలీవుడ్‌లో క్రేజ్ ఉన్న హీరోయిన్ కాబట్టి ఎక్కువగా కియారా అద్వానీ పేరే ప్రిఫర్ చేసేలా కనిపిస్తున్నారు. ఈ దెబ్బకి కియారా డేట్స్ అడ్జెస్ట్ చెయ్యడం ఖాయం. ప్రభాస్ హీరో.. అందులోను పాన్ ఇండియా మూవీ కాబట్టి కియారా కూడా గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం ఖాయమే. కానీ కియారా డేట్స్ అడ్జెస్ట్ చెయ్యలేకపోతే మరో హీరోయిన్‌ని సీత పాత్రకి వెతుక్కోవాలని అంటున్నారు.

## అర్జున్ రెడ్డి కాంబో రిపీట్..




అర్జున్ రెడ్డి సినిమా తెలుగు నాట ఎంత సంచలనం సృష్టించిందో అందరికీ తెలిసిందే. ఈ సినిమాతో విజయ్ దేవరకొండ స్టార్ హీరోగా మారిపోయాడు. సందీప్ రెడ్డి వంగా స్టార్ దర్శకుల జాబితాలో చేరిపోయాడు. ఐతే ఈ క్రేజీ కాంబో మళ్ళీ రిపీట్ అవుతుందని వార్తలు వచ్చాయి. విజయ్ కూడా సందీప్ తో మళ్ళీ సినిమా చేస్తానని ప్రకటించాడు కూడా. తాజా సమాచారం ప్రకారం వీరి కాంబినేషన్లో ప్రాజెక్టు మరికొద్ది రోజుల్లో పట్టాలెక్కనుందట. ఐతే అది సినిమా కాదు. వెబ్ సిరీస్. అందులో హీరో విజయ్ కాదు. తన తమ్ముడు ఆనంద్ దేవరకొండ. నిర్మించేది విజయ్ దేవరకొండ. కింగ్ ఆఫ్ హిల్ పేరుతో ప్రొడక్షన్ బ్యానర్ స్టార్ట్ చేసిన విజయ్ దేవరకొండ మీకు మాత్రమే చెప్తా అనే చిత్రాన్ని నిర్మించాడు. తరుణ్ భాస్కర్ హీరోగా కనిపించిన ఈ చిత్రం బాక్సాఫీసు వద్ద పెద్దగా ప్రభావం చూపలేకపోయింది. కానీ నిర్మాతగా విజయ్ పేరు అందరికీ తెలిసింది. ప్రస్తుతం ఈ బ్యానర్ లో రెండవ ప్రాజెక్ట్ మొదలు కాబోతుందని సమాచారం. ఆ ప్రాజెక్ట్ సందీప్ వంగాతోనే ఉంటుందని అంటున్నారు. అర్జున్ రెడ్డి, కబీర్ సింగ్ చిత్రాల తర్వాత సందీప్ వంగా నెక్స్ట్ చిత్రంపై రకరకాల కథనాలు వచ్చాయి. అందులో ఇది కూడా ఒక ఊహాగానమే. మరి ఇదైనా నిజమై సందీప్ వంగా సినిమా తెరకెక్కుతుందేమో చూడాలి.

## ప్రియురాలితో పెళ్లికి రెడీ...




లాక్‌డౌన్ వేళ టాలీవుడ్‌లో పెళ్లి బాజాలు మోగుతున్నాయి. యువ హీరోలంతా ఒక్కొక్కరుగా మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ గ్రూప్ నుంచి బయటపడుతున్నారు. తాజాగా హీరో శర్వానంద్ తన ప్రేయసితో పెళ్లికి రెడీ అయ్యారని తెలిసింది. ఆ వివరాలు మీకోసం.. కరోనా కారణంగా గత నాలుగు నెలలుగా ఇంట్లోనే ఉంటున్న మన టాలీవుడ్ యంగ్ హీరోలు మెల్లగా తమ తమ లైఫ్ పార్ట్‌నర్స్ వేటలో పడుతున్నారు. ఇక బ్యాచిలర్ లైఫ్‌కి ఫుల్‌స్టాప్ పెట్టేసి పెళ్లి పీటలెక్కాలని ఫిక్సవుతున్నారు. ఈ క్రమంలోనే యువ హీరోలంతా ఒక్కొక్కరుగా మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ గ్రూప్ నుంచి బయటపడుతుండటం చూస్తూనే ఉన్నాం. ఇప్పటికే నిఖిల్, నితిన్, దగ్గుబాటి రానా పెళ్లి చేసుకొని కొత్త బాధ్యతలు స్వీకరించగా.. ఇప్పుడు అదే బాటలో మరో యంగ్ హీరో శర్వానంద్ వెళ్ళబోతున్నారట. అదేనండీ.. మనోడి పెళ్లికి ఏర్పాట్లు మొదలయ్యాయనేది లేటెస్ట్ టాక్.గత 16 ఏళ్లుగా సినీ కెరీర్ కొనసాగిస్తూ వరుస సినిమాలు చేస్తున్న శర్వానంద్ వయస్సు ప్రస్తుతం 36 సంవత్సరాలు. ఈ క్రమంలో కుటుంబ సభ్యులు, సన్నిహితుల సలహా మేరకు శర్వానంద్ పెళ్లికి రెడీ అయ్యారని తెలుస్తోంది. అయితే ఇక్కడ ఆసక్తికర విషయమేమిటంటే.. శర్వా చేసుకోబోయేది తన చిన్ననాటి స్నేహితురాలినే. గత కొన్నేళ్లుగా ఆమెతో ప్రేమలో ఉన్న శార్వానంద్.. ఈ విషయాన్ని ఇరు కుటుంబాల పెద్దల వద్దకు తీసుకెళ్లి అందరి అంగీకారం పొందారట. ఇలా మొత్తం లైన్ క్లియర్ చేసుకున్న ఆయన ఇక పెళ్లికి ముహూర్తం వెతికే పనిలో ఉన్నారని సమాచారం. ఇకపోతే శర్వానంద్ చేసుకోబోయే ఆ అమ్మాయి మహిళా పారిశ్రామికవేత్త అని తెలుస్తుండటం ఆసక్తి రేకెత్తిస్తోంది. ఆమె ఇప్పటికే బిజినెస్‌లో సెటిల్ అయ్యారని, యువ మహిళా వ్యాపారవేత్తగా పేరు కూడా తెచ్చుకున్నారని టాక్. శర్వా సినిమాల విషయానికొస్తే.. ప్రస్తుతం 'శ్రీకారం' మూవీ చేస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ చివరి దశలో ఉంది. మరోవైపు అజయ్ భూపతి, కిషోర్ తిరుమల దర్శకత్వంలో సినిమాలు చేసేందుకు కమిట్ అయ్యాడు.

## రామ్.. అస్సలు ఒప్పుకోవడం లేదంట..!



నాని - దిల్ రాజు కాస్త బెట్టు చేసినా చివరికి ఓటిటి వలలో పడ్డారు. నాని వి సినిమాని అమెజాన్ ప్రైమ్ వారు భారీ ధరకు కొనేశారు. థియేటర్స్ ఓపెన్ అయినా ప్రేక్షకులు ఇప్పుడప్పుడే రారు కాబట్టి వి సినిమాని డిజిటల్ ప్రైమ్ కి అమ్మేసారు దిల్ రాజు వాళ్ళు. దిల్ రాజు లెక్కలు వేసి వేసి చివరికి ఓటిటి బాట పట్టారు. సెప్టెంబర్ 5న వి సినిమా అమెజాన్ ప్రైమ్ లో విడుదల కాబోతుంది. అయితే నాని వెళితే వెళ్ళాడు నేను వెళ్ళను అని ఖచ్చితంగా చెబుతున్నాడు ఓ టాలీవుడ్ హీరో. ఆ హీరో ఎవరో కాదు 'రెడ్' మూవీ హీరో రామ్ పోతినేని. 'వి' సినిమానే కాదు.. రామ్ 'రెడ్' సినిమాని ఓటిటి వాళ్లు చేజిక్కించుకోవడానికి చేయని ప్రయత్నాలు లేవు. స్రవంతి రవికిషోర్ నిర్మించిన రెడ్ సినిమాని కిషోర్ తిరుమల తెరకెక్కించాడు. రెడ్ సినిమా తమిళ్ సూపర్ హిట్ మూవీ తడమ్‌కు రీమేక్‌గా గా తెరకెక్కింది. మార్చ్ లో థియేటర్స్ మూత పడినప్పటినుండి రామ్ మాత్రం నెను రెడ్ సినిమాని ఓటిటికి అమ్మను థియేటర్స్ లోనే విడుదల చేస్తా అంటున్నాడు. ఇప్పుడు కూడా వారు ఓటిటి ఆఫర్స్ కి పడిపోయినా నేను పడను అంటున్నాడట. ఎందుకంటే ఓన్ బ్యానర్ కాబట్టి కొన్ని రోజులు వేచి చూసి థియేటర్స్ లోనే విడుదల చేసినా నష్టం ఉండదు. కానీ నాని సినిమా అలా కాదుగా.. అందుకే ఓటిటికి అంగీకరించాడు.

## పవర్ స్టార్ సరసన డీజే భామ జతకట్టనుందా..??



తెలుగు చిత్ర పరిశ్రమలో షాక్ సినిమాతో దర్శకుడిగా మారాడు హరీష్ శంకర్. 2011లో 'మిరపకాయ్'తో మంచి హిట్ అందుకొని ఆ వెంటనే 'గబ్బర్‌సింగ్'తో బ్లాక్ బస్టర్ అందుకున్నాడు. ఆ తరువాత సుబ్రహ్మణ్యం ఫర్ సేల్ గతేడాది 'గద్దలకొండ గణేష్' సినిమాలతో మంచి జోష్ లో ఉన్నాడు. గద్దలకొండ గణేష్ తర్వాత హరీష్ శంకర్తో ఫస్ట్ కాంబినేషనే సూపర్ హిట్ కావడంతో ఆయనతో మరోసారి సినిమా చేయడానికి పవన్ కళ్యాణ్ ఓకే చెప్పారు. అలా ఆయన ఓకే చెప్పాడో లేదో సినిమా పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇక పవర్ స్టార్ వకీల్ సాబ్ సినిమాతో మళ్లీ సినీ ఇండస్ట్రీలో రీఎంట్రీ ఇవ్వబోతున్న విషయం తెలిసిందే. దాదాపుగా షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా చిన్న షెడ్యూల్ మిగిలి ఉందట. త్వరలోనే పూర్తిచేద్దాం అనుకునేలోపు కరోనా మహమ్మారి ప్రపంచాన్ని కమ్మేసింది. అందుకే షూటింగ్స్ ఆపేసి ఎక్కడి వారక్కడే ఇళ్లకు పరిమితమయ్యారు. పవర్ స్టార్ కూడా వకీల్ సాబ్ షూటింగులో ఉండగానే మరో కొన్ని ప్రాజెక్ట్‌లను లైన్లో పెట్టాడు. అందులో ఒకటి ఈ హరీష్ శంకర్ సినిమా. ఇది పవన్ 28వ సినిమా. పవన్ నుండి మొదటగా వకీల్ సాబ్ విడుదల కానుంది. ఆ తర్వాత డైరెక్టర్ క్రిష్ తో 'విరూపాక్ష'. ఆ పిదప హరీష్ శంకర్ సినిమాలు వస్తాయని అందరూ ఆశతో ఎదురు చూస్తున్నారు. అయితే ఈ మహమ్మారి వలన బ్రేక్ పడటంతో వకీల్ సాబ్ ఎప్పుడు పూర్తవుతుందో తెలీదు. ఇదిలా ఉండగా మరి హరీష్ సంగతి ఏంటి అని చర్చ నడుస్తుంది. అయితే హరీష్ మాత్రం కేవలం పవన్ సినిమా పై ఫోకస్ పెట్టినట్లు తెలుస్తుంది. ఇదివరకే పవన్ సినిమా అయ్యేవరకు వేరే సినిమా ముట్టుకోనని చెప్పాడు. అంతేగాక తను కూడా పవన్ కళ్యాణ్ అభిమానినే అని గుర్తుచేశాడు. ఇక ఈ సినిమాలో హీరోయిన్ ఎవరనే చర్చ కూడా నడుస్తుంది. ప్రస్తుతం ఇండస్ట్రీలో పవన్ సరసన పూజా హెగ్డే నటించనుందని వార్తలు ప్రచారం జరుగుతున్నాయి. ఇక హరీష్ కూడా పూజా వైపు మొగ్గు చూపుతున్నాడని టాక్. ప్రస్తుతం ఈ వార్తతో అటు పవన్ ఫ్యాన్స్ పూజా ఫ్యాన్స్ పక్కా ఫుల్ ఖుషి అవుతున్నారు.



## 'కపటధారి' కోసం బరిలో దిగిన నాగచైతన్య



సుమంత్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం కపటధారి. క్రైమ్ థ్రిల్లర్ నేపథ్యంలో ఎంటర్ టైనర్ ఇది. ఇందులో నాజర్- నందిత శ్వేత- పూజా కుమార్- వెన్నెల కిషోర్- జయప్రకాశ్- సంపత్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ప్రదీప్ కృష్ణమూర్తి దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కుతోంది. లలిత ధనంజయన్ నిర్మిస్తున్నారు. నవంబర్ 5న ఈ సినిమాని రిలీజ్ చేయనున్నారు. తాజాగా కపటధారి ఫస్ట్ లుక్ మోషన్ పోస్టర్ ను ఆగస్టు 24 సాయంత్రం 5 గంటలకు నాగచైతన్య రిలీజ్ చేయనున్నారు. ఆ మేరకు చైతన్య ముఖచిత్రంతో ప్రచారానికి సంబంధించిన పోస్టర్‌ని చిత్రబృందం లాంచ్ చేసింది. ఆదిత్య మ్యూజిక్ ద్వారా ఆడియోని రిలీజ్ చేయనున్నారు. సుమంత్ కోసం చైతన్య ప్రచారబరిలోకి దిగడం ఆసక్తికరం. కింగ్ నాగార్జున.. సమంత.. అఖిల్ ఇలా వరుసగా కపటధారికి ప్రచారంతో హైప్ తెచ్చే ప్లాన్ చేస్తున్నారట. సైమన్ కె. కింగ్ ఈ చిత్రానికి సంగీతాన్ని అందించారు. డా.ధనుంజయన్ స్క్రీన్ప్లే అడాప్షన్ చేయగా.. బాషాశ్రీ మాటలు అందిస్తున్నారు. ప్రవీణ్ కె.ఎల్ ఎడిటర్ గా.. స్టంట్ సిల్వ స్టంట్ మాస్టర్ గా పని చేస్తున్నారు. విదేశ్ ఆర్ట్ డైరెక్టర్గా ఈ చిత్రానికి పనిచేస్తున్నారు.

## పూరి రొమాంటిక్‌లో సీనియర్ హీరోయిన్ అత్త!

పూరి జగన్నాథ్ తన కొడుకు ఆకాష్ పూరిని హీరోగా మెహబూబా సినిమాతో పరిచయం చేసిన విషయం తెల్సిందే. అయితే ఆ సినిమా అనుకున్నట్లుగా విజయం సాధించలేదు. దీంతో ఈసారి పూరి జగన్నాథ్ కేవలం నిర్మాతగా ఉండి తన శిష్యుడు అనిల్ పాదూరిని దర్శకుడిగా పరిచయం చేస్తూ తెరకెక్కిస్తున్న సినిమా రొమాంటిక్. ఈ సినిమా మెజారిటీ షూటింగ్ లాక్ డౌన్‌కు ముందు పూర్తయింది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఒక కీలక అప్డేట్ తెలిసింది. ఈ చిత్రంలో ఆకాష్ పూరి అత్తగా సీనియర్ హీరోయిన్ సిమ్రాన్ కనిపించనుందని సమాచారం. రొమాంటిక్ లో పాపులర్ హాట్ మోడల్ కేతిక శర్మ హీరోయిన్ గా నటిస్తోంది. ఆమె తల్లిగా సిమ్రాన్ నటిస్తున్నట్లు తెలుస్తోంది. కావాలనే రొమాంటిక్ టీమ్ ఈ విషయాన్ని రివీల్ చేయలేదు. రొమాంటిక్ లో రమ్య కృష్ణ కూడా ఒక కీలక పాత్రలో కనిపించనున్న విషయం తెల్సిందే. వచ్చే నెల నుండి ఈ సినిమా షూటింగ్ తిరిగి మొదలయ్యే అవకాశాలు ఉన్నాయి. మాఫియా నేపథ్యంలో సాగే ఒక హృద్యమైన ప్రేమకథగా రొమాంటిక్ గురించి చెబుతున్నారు టీమ్. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలోనే రివీల్ అయ్యే అవకాశాలు ఉన్నాయి.




## కాజల్ క్లారిటీ సూపర్బ్..!



చాలామంది హీరో, హీరోయిన్స్ కి సినిమాల్లోకి వచ్చినప్పుడు వరసగా అవకాశాలు వస్తే.. అబ్బ వాళ్లకి లక్కు, అదృష్టం బాగా ఉంది అందుకే సినిమా ఇండస్ట్రీలో వరస అవకాశాలు అంటారు. అదే అవకాశాలు లేక ఒకటి రెండు సినిమాలకే ఖాళీగా ఉంటే.. ఐరెన్ లెగ్ ముద్ర వేస్తారు. ఇది సినిమా పరిశ్రమలో సహజంగా జరిగేవే. అయితే ఈమధ్యన అందం, ఆకర్షణ పెద్దగా లేని రష్మిక మందన్నకి వరస ఆఫర్స్ రావడం, స్టార్ హీరోల సినిమాల్లో అవకాశాలు రావడంతో లక్కీ హీరోయిన్ రష్మికకి అదృష్టం బాగా ఉంది అందుకే వరస ఆఫర్స్ వస్తున్నాయని అంటున్నారు. కాజల్, సమంత, తమన్నా, అనుష్క ఎవరైనా అదృష్టం ఉండబట్టే నిలదొక్కుకున్నారని అంటారు. కానీ సినిమాల్లో స్టార్ డమ్ రావడానికి కేవలం అదృష్టం ఒకటే అంటే ఒప్పుకొను అంటుంది కాజల్ అగర్వాల్. కృషి, పట్టుదల లేకుండా వచ్చిన ఏ విజయమైనా ఆత్మతృప్తి ఉండదు. అందుకే ఎవరైనా వచ్చి అదృష్టం ఒక్కటే విజయానికి మార్గం అంటూ చెప్పే కబుర్లు నమ్మొద్దు అని చెబుతుంది కాజల్. అసలెందుకు నన్ను చాలామంది అడుగుతుంటారు.. మీరు సినిమాల్లోకి వచ్చాక అదృష్టం అనే మాటకి ఎంత విలువనిస్తారు అని.. నిజం చెప్పాలంటే నా సినిమా కెరీర్‌లో అదృష్టం అనే పదానికి చోటు ఉండి ఉండొచ్చు.. కానీ నా స్టార్ డమ్ మొత్తం అదృష్టం మీదే వచ్చింది అంటే నేను నమ్మను. అలాగే నేను ఒప్పుకోను. సినిమా అవకాశాలు రావడం అదృష్టం వల్ల కావొచ్చేమో కానీ.. తర్వాత కెరీర్‌లో నేను టాప్ పొజిషన్‌కి చేరిన క్రమం మొత్తం నా కష్టమే అని చెబుతుంది. నేను కష్టపడి చేసిన పాత్రల వలనే నేను ఈరోజు ఈ స్థాయిలో ఉన్నాను. అదే నన్ను ప్రేక్షకులకు దగ్గర చేసింది. ఏదైనా అదృష్టం ఒకటే ఉంటే సరిపోదు.. మనం కష్టపడితేనే ఫలితం దక్కుతుంది అంటూ అదృష్టం పై ఓ స్పీచ్ ఇచ్చింది కాజల్ అగర్వాల్.

# తిరుపతి, గుంటూరు, కడప, కర్నూలు, నెల్లూరు వార్తలు

## కడపలో 727 పాజిటివ్ కేసులు నమోదు

**కడప, వార్తావళి, సెప్టెంబర్ 5 :** కడప జిల్లాలో శుక్రవారం 727 కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు మొత్తం 30,019 కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయని అధికారులు వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా కరోనా బారిన పడి కరోనా ఆసుపత్రి నుంచి శుక్రవారం 756 మంది డిశ్చార్జి అయ్యారని సమాచారం. జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు కరోనా బారిన పడి కోవిడ్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ మొత్తం 22,369 మంది డిశ్చార్జి అయ్యారు. జిల్లా వ్యాప్తంగా కరోనా బారిన పడి కోవిడ్ 19 ఆసుపత్రిలో చికిత్స పొంది ఇప్పటి వరకు 311 మంది మృతి చెందారని అధికారులు వెల్లడించారు. ఈనెల 5న సంజీవిని బస్సు కడప, ప్రొద్దుటూరు, లింగాల, రాజుపాలెం, చిట్వేల్‌లలో కరోనా పరీక్షలు నిర్వహిస్తారని అధికారులు వెల్లడించారు.

## రైతు అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

### నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్‌గణేష్

**మాకవరపాలెం, వార్తావళి, సెప్టెంబర్ 5 :** రైతు అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ అన్నారు. తామరం గ్రామంలో పాలకేంద్ర నిర్మాణంతో పాటు తులసి కళ్యాణ మండపంకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మా ట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేస్తున్నట్టు తెలిపారు. అలాగే గ్రామాల్లో సచివాలయాల ద్వారా ప్రజలకు ఎన్నో సేవలు అందిస్తున్నట్టు తెలిపారు. రైతులకు కావలసిన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉండేలా వ్యవస్థను తీసుకువచ్చామన్నారు. ప్రతీ రైతు అర్థికంగా ఎదగడానికి పాడి పరిశ్రమ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. విశాఖ డెయిరీ రైతులకు అందజేసే పలు పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి అధ్యక్షుడు రుత్తల సత్యనారాయణ, డెయిరీ డైరెక్టరు సూర్యనారాయణ, గొంతిన హరిబాబు, డెయిరీ మేనేజరు సత్యనారయణ, రుత్తల సర్వం, వాసు పాల్గొన్నారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

**గొలుగొండ, వార్తావళి, సెప్టెంబర్ 5 :** గొలు గొండ మండల పరిషత్ కార్యాల యం లో ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్ రెడ్డి చిత్రపటానికి క్షీ రాభిషేఏకం చేశారు. రెండు దశాబ్దాలుగా ప్రమోషన్స్ కోసం పోరా డుతున్న ఎంపిడిఒలు, పంచాయతీ రాజ్ సిబ్బందికి చక్కని కాను కగా డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్స్ పోస్టులు కొత్తగా క్రియేట్ చేసి ప్రమోషన్స్ అత్యంత తక్కువ సమయంలోనే పొందే అవకాశాన్ని కల్పించినం దుకు మీకు సదా రుణపడి ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గొలుగొండ మండల పంచాయతీరాజ్ విస్తర ణాధికారి లాలం సీతయ్య, గొలుగొండ గ్రామపంచాయతీ కార్యదర్శి రఘురాం, మండల పరిషత్ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ రత్నం, గొలుగొండ సచివాలయ స్టాఫ్, ఆఫీస్ సబార్డినేట్లు డేవిడ్, హరీష్, కంప్యూటర్ ఆపరేటర్ శంకర్, గ్రీన్ గార్డ్ సత్తిబాబు పాల్గొన్నారు.

## ప్రజావ్యతిరేక విధానాలపై ధర్నా

**నర్సీపట్నం, వార్తావళి, సెప్టెంబర్ 5 :** సిఐటియు, ఏపి రైతు సంఘం, ఏపి వ్యవసాయ కార్మిక సంఘం, ఏపి కౌలు రైతు సంఘం ఇతర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శనివారం నర్సీపట్నం సబ్ కలెక్టర్ కార్యాలయ వద్ద కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాల విడనాడి కార్మికులు, రైతు, వ్యవసాయ కార్మికులను, పేదలను ఆదుకోవాల ని నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ స భ్యులు డి.సత్తిబాబు మాట్లాడుతూ ప్రతీ వ్యక్తికి 10కిలోల బియ్యం, నిత్యావసరాలకు ఆరు నెలల పాటు ఉచతంగా సరఫరా చేయాలన్నారు. ప్రతీ కుటుంబానికి ఆరు నెలల పాటు నెలకు రూ.7500 చొప్పున ఆర్థిక మద్దతు అందించాలన్నారు. ఉపాధి పథకం కింద 200 రోజుల పని కల్పించాలని, రోజుకు రూ.600లు ఇవ్వాలన్నారు. కనీస వేతనం అందజేయాలన్నారు. విద్యుత్ ప్రైవేటీకరణ చట్టాన్ని ఉపసంహరించాలన్నారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపి రైతు సంఘం కార్యదర్శి సాపిరెడ్డి నారాయణమూర్తి, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు దంట్ల శివశేషు, ఎస్.రమణ, కె.నానాజీ పాల్గొన్నారు.

## బీచ్ రోడ్డులో షూటింగ్ సందడి

**విశాఖ దక్షిణం, వార్తావళి, సెప్టెంబర్ 5 :** లాక్‌డౌన్ తరువాత మొట్టమొదటిసారి నగరంలో సినిమా షూటింగ్ సందడి మొదలైంది. ఆర్కే బీచ్ రోడ్డులో సినిమా షూటింగ్‌ను ప్రారంభించారు. కరోనా నేపథ్యంలో ఐదు నెలలుగా విశాఖలో సినీ షూటింగ్‌లు ఆగిపోయాయి. ప్రభుత్వ నిబంధనల సడలింపుల అనంతరం శుక్రవారం బీచ్ రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద 'ఐపీఎల్' పేరుతో రూపొందిస్తున్న సినిమాలోని కొన్ని సన్నివేశాలను చిత్రీకరించారు. చిత్ర యూనిట్ సభ్యులు మాస్కులు ధరించి, భౌతిక దూరం పాటిస్తూ షూటింగ్ జరిపారు. ఈ దృశ్యాలను తిలకించేందుకు నగర ప్రజలు బీచ్‌రోడ్డుకు తరలివచ్చారు.

## లేటరైట్ అనుమతులు రద్దు చేయాలని వినతి

**నర్సీపట్నం, వార్తావళి, సెప్టెంబర్ 5 :** నాతవరం మండలం సరుగుడు పంచాయతీ కొత్త దద్దుగుల గ్రామ సర్వే నెంబర్ 533లో 22 హెక్టార్లలో లేటరైట్ అనుమతులు రద్దు చేసి, గ్యాప్ ఏరియాలో సాగులో ఉన్న గిరిజన రైతలకు పట్టాలు ఇవ్వాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నర్సీపట్నం సబ్ కలెక్టర్ కార్యాలయ పరిపాలనాధికారిగా వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సత్తిబాబు మాట్లాడుతూ మైనింగ్ మాఫియా, కొయ్యూరు మండలం నడింపాలెంకు చెందిన జీలుగు రామకృష్ణ అనే బినామి పేరుతో చెందిన వారు. లేట్‌రైట్‌ను కొల్లగొట్టేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. అనేక ఏళ్లుగా అడవిని నమ్ముకొని జీవిస్తున్న గిరిజనులు పట్టాల కోసం పలుమార్లు అధికారుల చుట్టూ తిరిగిన పట్టాలు ఇవ్వలేని అధికారులు మైనింగ్ దరఖాస్తులను పరిశీలించడం కోసం ఆఘమేఘాలపై పరుగులు పెడుతున్నారన్నారు. అధికారులకు గిరిజనులపై గౌరవం ఉంటే గిరిజనులకు రోడ్డులు, మంచినీళ్లు, రేషన్ డిపోలు, విద్యా, వైద్యం దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో నాతవరం మండలం కార్యదర్శి అడిగర్ల రాజు, సాపిరెడ్డి నారాయణముర్తి, ఈరెల్లి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత విద్యుత్‌కు హానికలిగించనున్న జీవో 22ను వెనక్కి తీసుకోవాలి

### సీఐటీయూ, ఏపీ రైతు సంఘం డిమాండ్

**మునగపాక, వార్తావళి, సెప్టెంబర్ 5 :** వ్యవసాయ రంగానికి సరఫరా అవు తున్న ఉచిత విద్యుత్‌కు హానికలిగించనున్న జీవో 22ను వెంటనే వెనక్కి తీసుకోవాలని సీఐటీయూ, ఏపీ రైతు సంఘం డిమాండ్ చే సింది. ఈ మేరకు శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకుడు ఎస్. బ్రహ్మాజీ మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి ప్రస్తుతం అమల్లో ఉ న్న ఉచిత విద్యుత్‌కు తిలోధకాలు పలకడం కోసమే కొత్త విధా నంను తెరపైకి తెస్తున్నారని ఆరోపించారు. ఉచిత విద్యుత్‌ను అంచ లంచెలుగా తొలగించడం కోసం ప్రభుత్వం కుట్రపన్నుతోందన్నారు. పాలకులు, ప్రభుత్వాలు నమ్మలేమని, ఏ ప్రభుత్వం ఎప్పుడు అధికా రంలో ఉంటుందో, వారు ఏ నిర్ణయాలు తీసుకుంటారో ఎవరికీ తెలియదన్నారు. అందు వలన ప్రస్తుత విధానాన్ని యథాతథంగా కొనసాగించాలన్నారు. అనంతరం డీటీకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షుడు ఆడారి మహేష్, రైతులు పెంటకోట సత్యనారాయణ, బొడ్డేడ ఈశ్వరరావు, డి.రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ హిందీ ప్రేమీమండలి ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం

**భీమునిపట్నం, వార్తావళి, సెప్టెంబర్ 5 :** ఆదర్శ హిందీ ప్రేమీమండలి అధ్యక్షుడు కె.ఎస్.ఆర్ కృషా?రావు ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆదర్శ హిందీ ప్రేమీమండలి గౌరవ అధ్యక్షుడు గంటానూకరాజు హాజరయ్యారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ సర్వేపల్లి రాధాక ృష? 1888లో జన్మించారనీ, ఆయన సాహిత్య బహుమతి కి 15సార్లు ,నోబెల్ శాంతి బహుమతి కి 11సార్లు పొందిన వ్యక్తనీ తెలిపారు.ఆయన గురువులకే గురువు కనుక సెప్టెంబర్ 5 ఆయన పుట్టినరోజు ను ఉపాధ్యాయ దినోత్సవం గా జరుపుకుంటున్నామనీ తెలిపారు. ఉపన్యాసం అనంతరం గంగా నూకరాజు చేతుల మీదుగ రాష్ట్ర భాష విశారద,ప్రావీణ పరీక్షల లో ఉత్తీర్ణత సాధించిన 4గురు విద్యార్థులకు మార్కుల లిస్టు లు పంపిణీ చేశారు.

## కడప జిల్లాను క్రీడాహబ్‌గా అభివృద్ధి

### రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్ బి.అంజాద్బాష



**కడప, వార్తావళి, సెప్టెంబర్ 5 :** కడప జిల్లాను కీడాహబ్‌గా అభివృద్ధి చేయడం జరుగుతుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ బి. అంజాద్బాష పేర్కొన్నారు. శనివారం ఉప ముఖ్యమంత్రి వర్యులు మున్సిపల్ స్టేడియం,ఇండోర్ స్టేడియాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి వర్యులు మాట్లాడుతూ మొట్టమొదటిసారిగా కరోనా వచ్చినప్పుడు ప్రజలందరూ ఒకే చోట గుమికూడకూడదనే ఉద్దేశంతో జిల్లా యంత్రాంగం ఒక నిర్ణయం తీసుకుని పాత కూరగాయల మార్కెట్ను మున్సిపల్ గ్రౌండ్ కు తరలించడం జరిగిందన్నారు. ప్రస్తుతం కరోనా తగ్గుముఖం పట్టడం వల్ల ఈ మార్కెట్ ను తిరిగి పాత మార్కెట్ కు తరలించడం జరిగిందన్నారు. మున్సిపల్ గ్రౌండ్ లో కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేయడంవల్ల గ్రౌండ్ మొత్తం చెత్తా చెదారంతో నిం డుకొని చాలా దారుణంగా తయారయిందన్నారు. గ్రౌండ్ ను వెంటనే శుభ్రపరచి కొత్త హంగులతో ఆధునీకరించడం జరుగుతుందన్నారు. పిల్లలు ఆడుకునేందుకు పూర్తిస్థాయిలో స్టేడియాన్ని అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ లవన్న, స్టెప్ సీఈవో డాక్టర్ రామచంద్రారెడ్డి, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి, ఒలంపిక్ జిల్లా ప్రెసిడెంట్ సమర నాథ్ రెడ్డి, వైయస్సార్ సిపి నాయకులు సుభాన్ భాష, 31 వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి అజ్మతుల్లా, నగర మైనార్టీ సెల్ అధ్యక్షులు షఫీ, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భూ సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలి

### రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన కృష్ణదాస్




**కడప, వార్తావళి, సెప్టెంబర్ 5 :** రాష్ట్రంలో నిర్వహించనున్న సమగ్ర భూసర్వే కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు ఆయా జిల్లాల జాయింట్ కలెక్టర్లు (రెవెన్యూ, రైతు భరోసా), రెవెన్యూ అధికారులు కృషి చేయాలని రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి, రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన కృష్ణదాస్ పేర్కొన్నారు. శుక్రవారం విజయవాడ నుండి ఆయన సంబందిత ముఖ్య కార్యదర్శులతో కలిసి.. రెవిన్యూ రికార్డుల స్వచ్ఛీకరణ, రీ సర్వే, మీ-సేవ ద్వారా అందించే రెవెన్యూ సేవలు, ఈ- క్రాపింగ్, సీసీఆర్సి కార్డుల పంపిణీ, స్పందన అర్జీల పరిష్కారం తదితర అంశాలపై.. అన్ని జిల్లాల జాయింట్ కలెక్టర్లు, రెవెన్యూ అధికారులతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్షించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ విసి హాలు నుండి జిల్లా జాయింట్ కలెక్టర్ (రెవెన్యూ) ఎం.గౌతమి, డిఆర్వో మాలోల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి ధర్మాన కృష్ణ దాస్ మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా జనవరి 1 నుండి ప్రారంభం కానున్న సమగ్ర భూ సర్వే కార్యక్రమానికి సంబంధించి అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసుకోవాలన్నారు. అందుకు సంబంధించి రెవెన్యూ, సర్వే సిబ్బందికి శిక్షణ, అవసరమైన పరికరాలను సమకూర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక విసి హాలు నుండి ల్యాండ్ సర్వే శాఖ ఎడి ప్రసాద్ రావు, ఏవో గంగయ్య రెవెన్యూ, సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

## రంపచోడవరం జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో

# పోస్టుకార్డ్ ఉద్యమం



**రంపచోడవరం, వార్తావళి, సెప్టెంబర్ 5 :** నాలుగు జిల్లాల విస్తీర?ంలో ఉన్న అరకు పార్లమెంటు నియోజక వర్గం అరకువజిల్లా గా ఏర్పడి రంపచోడవరం అందులో భాగం అయితే ఈ ప్రాంత ప్రజలకు తీరని అన్యాయం జరుగుతుంది.ఎందుకంటే భౌగోళికంగా చాలా దూరంలో ఉండే జిల్లా కేంద్రానికి ఏ అవసరానికైనా వెళ్ళాలంటే ఉద్యోగులకు, వ్యాపారస్తులకు పరవాలేదు కానీ సామాన్య ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతాయి. అరకువేలీ పార్ల మెంటు నియోజ కవర్గాన్ని 3 జిల్లాలు 1.రంపచోడవరం, 2.అరకువేలీ, 3.పార్వతీపురం గా ఏర్పాటు చేయడం సమంజసం.మనకంటే భౌగోళికంగా చిన్న రాష్ట్రాలలో ఉదాహరణకు మన పొరుగున ఉన్న తెలంగాణ, ఒడిస్సా, చత్తీస్ గఢ్, ఝూర్ఖండ్, తమిళనాడు,పశ్చిమ బెంగాల్ లలో ఎక్కువ జిల్లా లను పరిపాలనా సౌలభ్యం కోసం ఏర్పాటు చేసారు.అరకువేలీ పార్లమెంటు నియోజకవర్గంలో ఎక్కువ ఓటర్లు ఉన్న శాసనసభా నియోజకవర్గం రంపచోడవరం. భౌగోళికంగా తూర్పుగోదావరి జిల్లాలో 39% ఏరియాలో ఉంది.రంపచోడవరం కంటే భౌగోళికంగా చిన్న విస్తీ ర?లో ఉన్న ప్రాంతాలతో పొరుగు రాష్ట్రాలలో జిల్లాలను ఏర్పాటు చేసారు. కావున ఈ ప్రాంత ప్రజలందరూ ఈ వాస్తవాలను అధ్య యనం చేసి రంపచోడవరం జిల్లా సాధన సమితికి సహకరించి మన రంపచోడవరం ప్రాంతాన్ని ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేసేలా ఉద్య మాన్ని ముందుకు నడిపించాలని రంపచోడవరం జిల్లా సాదన సమితి కన్వీనర్ బాలు అక్కిస అన్నరు.రంపచోడవరం పదకొండు మండల ాల పరిదిలోని ప్రతి గ్రామంలోని ప్రత్యేక జిల్లా వలన కలిగే ప్రయో జనాల గురించి, అరకు జిల్లాగా ఏర్పడితే వచ్చే నష్టాన్ని గురించి ప్ర జలకు వివరిస్తున్నమన్నరు. ప్రతి గ్రామం లోని యువకులు ముం దుండి ఉద్యమాన్ని ముందుకు నడిపించాలన్నరు. రంపచోడవ రం జిల్లా విషయం పరిశీలనకు ప్రభుత్వం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసిన విషయం విధితమే.కావున ప్రత్యేక కమిటీ చైర్మెన్ ప్రస్తుత జిల్లా కలెక్టర్ కార్యలయానికి అరుకు జిల్లాగా ఎర్పాడితే వచ్చే నష్టాన్ని వివరించి పోస్ట్ కార్డ్ పై వ్రాసి ప్రతి పౌరుడు జిల్లా కలెక్టర్ గారికి ప్రభుత్వాని ?పంపించాలన్నరు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ రత్తిరెడ్డి,సాదన సమితి కార్యకర్తలు పాల్గొన్నారు.

## గురుపూజోత్సవం రోజు గురువుల నిరసన బాట

**పిఠాపురం, వార్తావళి, సెప్టెంబర్ 5 :** పిఠాపురంలో అజ్ఞాన చీకటిని తొలగించి జ్ఞాన జ్యోతులను వెలిగించే గురువులు గురుపూజోత్సవం నాడు నిరసన బాట పట్టారు. కరోనా నేపద్యంలో ప్రైవేట్ టీచర్లు మరియు లెక్చరర్లు గత ఆరు నెలల నుండి జీతాలు లేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదనతో ఆందోళన చెప్పటరు. ప్రైవేట్ టీచర్లు మరియు లెక్చరర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు.గత ఆరు నెలలుగా కరోనా నేపథ్యంలో ప్రైవేటు విద్యా సంస్థలు తమకు జీతాలు చెల్లించలేదని ఆవేదనతో బస్ కాంప్లెక్స్ నుండి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ సందరరేగా ప్రైవేటు టీచర్లు దుకాణాల వద్ద యాచకత్వంతో తమ స్థితిని ప్రదర్శించారు.మున్సిపల్ కార్యాలయం వద్ద రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి, అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు.ఈ సందరరేగా పి టి ఎల్ యు నాయకుడు అనిల్ చౌదరి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవోను వెంటనే అమలు చేయాలని కోరారు.గత ఆరు నెలలుగా ప్రైవేట్ టీచర్ లెక్చరర్లు ప్రైవేటు విద్యా సంస్థలు జీతాలు ఇవ్వకపోవడంతో అనేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామన్నారు.

## ఉచిత విద్యుత్ పథకంతో రైతులకు అన్యాయం

### మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎల్ వర్మ.

**పిఠాపురం, వార్తావళి, సెప్టెంబర్ 5 :** పిఠాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఉచిత విద్యుత్ పథకానికి మంత్రివర్గం ఆమోదం చేసి రైతులకు అన్యాయం చేసిందని దుయ్యబట్టారు. ఎన్నికలకు ముందు రైతులకు కావాల్సినంత విద్యుత్ అని ప్రకటించి. ఇప్పుడు మాట మార్చడం రైతులకు అన్యాయం చేయడం కాదా అని ప్రశ్నించారు. రైతులపై జగన్ ప్రభుత్వానికి ప్రేమ ఉంటే నగదు బదిలీ కాకుండా విద్యుత్ డిస్కంలకు రైతులు కాకుండా ప్రభుత్వమే నేరుగా చెల్లించవచ్చు అన్నారు.ఈ విధంగా చేయడం వల్ల రైతులు ముందస్తుగా చెల్లించే పనిలేకుండా తర్వాత నగదు బదిలీ జరిగిందా లేదా అని బ్యాంకుల చుట్టూ పలుమార్లు తిరగవలసి ఉంటుందని అన్నారు.ముందుగా రైతులతో చెల్లింపులు తర్వాత రైతులకు చెల్లింపులు చేస్తామనడం నమ్మశక్యంగా లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ పిల్లి చిన్న,పిఠాపురం మండల పార్టీ అధ్యక్షులు సకుమాళ్ళ గంగాధర్,మాజీ కౌన్సిలర్ కోరుప్రోలుశ్రీనివాస్, నల్లా శ్రీనివాస్,జనపరెడ్డి రాంబాబు, అందుగుల సత్తిబాబు,పార్టీ నాయకులు రావుల రమేష్ రెడెం రాజబాబు,రాయపురెడ్డి తిరుమలరావు,నూతన ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి ఇద్దరికి తీవ్రగాయాలు

**ఆలమూరు, వార్తావళి, సెప్టెంబర్ 5 :** తూర్పుగోదావరి జిల్లా కొత్తపేట నియోజకవర్గం ఆలమూరు మండలం చెముడులంక జాతీయ రహదారిపై శనివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మ ృతి చెందగా మరో ఇద్దరు తీవ్రంగా గాయపడినట్లు ఆలమూరు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎస్ శివప్రసాద్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ప్రకారం చెముడులంక ప్రభుత్వ పాఠశాల సమీపంలో రాజమహేంద్రవరం వైపు నుండి రావులపాలెం వైపు గల రోడ్డుపై సాంకేతిక లోపంతో ఓ వాహనం రోడ్డు పక్కగా ఆగిపోవటంతో అదే మార్గంలో వెళ్తున్న కారు వెనుక నుండి ఢీకొనడంతో అందులో ప్రయాణిస్తున్న ఇద్దరు మగవారితో పాటు ఓ మహిళకు తీవ్ర గాయాలవగా వారిరివురిని అంబులెన్స్లో రాజమ హేంద్రవరం ఆసుపత్రికి తరలించగా వారిలో నెల్లూరు జిల్లాకు చెందిన డ్రైవర్ సి గణపతి (25) చికిత్స పొందుతూ మ ృతి చెందగా మరో ఇద్దరుకు వైద్యసేవలు అందిస్తున్నట్లు ఎస్సై తెలియజేశారు. పోలీస్ హైవే పెట్రోలింగ్ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు చేపట్టారు. దీనిపై ఎస్సై శివప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పేరు మార్చలేదు... తీరు మారలేదు...

**ఆలమూరు, వార్తావళి, సెప్టెంబర్ 5 :** అస్పష్టతకు అసాంఘికతకు పర్యా యపదంగా మారింది స్థానిక రెవెన్యూ కార్యాలయం ఏ పనిపై ఎవరు వచ్చినా స్పష్టమైన సమాధానం లభించదు ఆ కార్యాలయం లో కేవలం డబ్బు కనిపిస్తేనే పని జరిగేందుకు చేయి కదులుతుంది లేదంటే ఉన్నతాధికారులు క్రిందిస్థాయి సిబ్బంది పైన క్రింది స్థాయి సిబ్బంది ఉన్నత అధికారుల పైన ఒకరిపై మరొకరు పని బాధ్యతలను నెట్టుకుంటూ కాలయాపన చేయడం వారికి పరిపాటి గతంలో అధికారిగా పనిచేసి బదిలీపై వెళ్లిన వరదల సుబ్బారావు కు కోట్లు మింగారన్న ఆరోపణలు ఉన్నాయి తాజా అధికారి తాను ప్రజాసేవకుడినన్న స్పృహ లేకుండా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి ఇప్పటి అధికారి ఎవరో సూచించే బోర్డు పై ఇప్పటికీ గత అధికారుల పేర్లు కనిపిస్తున్నాయి బదిలీపై వెళ్లిన అమలాపురం ఆర్ డి ఓ పేరు కూడా ఇప్పటికీ కొనసాగుతోంది ప్రభుత్వ నిబంధ నల ప్రకారం అధికారులు మారినప్పుడు పేర్లు ఎప్పటికప్పుడు ప్రజ లకు స్పష్టం చేయవలసి ఉంది ఇలా కాకుండా గతంలో పనిచేసిన అధికారుల పేర్లను కొనసాగించడం మండల ప్రజల్ని ఉద్దేశ పూర్వ కంగా పక్కదారి పట్టించడం గానే పరిగణించవలసి వస్తోంది ఇది చట్టరీత్యా నేరమని నిబంధనలకు విరుద్ధమని సదరు మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్‌కు తెలియక పోవడం శోచనీయమని పలువురు చర్చించుకుంటున్నారు.

## గోద్రెజ్ జెర్సీగా మారిన జెర్సీ

**పెదవాల్తేరు, వార్తావళి, సెప్టెంబర్ 5 :** క్రీమ్ లైన్ డెయిరీ ప్రొడక్ట్స్ లిమిటెడ్ (సీడీపీఎల్) తమ జెర్సీ బ్రాండ్ నుగోద్రెజ్ జెర్సీగా మార్చినట్లు క్రీమ్ లైన్ డెయిరీ ప్రొడక్ట్స్ లిమిటెడ్ చీఫ్ ఎక్జిక్యూటివ్ ఆఫీసర్ రాజ్ కన్వర్ శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. మాస్టర్ బ్రాండ్ గోద్రెజ్ తో ఏకీకరణ ద్వారా, గత 34 సంవత్సరాలుగా నిర్మించుకున్న నమ్మకాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ప్రతిష్టాత్మకమైన గోద్రెజ్ బ్రాండ్ తో తమ అనుబంధాన్ని ద ృష్టిలో పెట్టుకుని నూతన, మెరుగైన బ్రాండ్ గుర్తింపును స ృష్టించడం ఆరంభించామన్నారు. ఈ క్రమంలోనే జెర్సీ ఇప్పుడు గోద్రెజ్ జెర్సీ అయ్యిందన్నారు. ప్రాచుర్యం పొందిన మరియు అమితంగా ప్రేమించే ఆవు నమూనాను అలాగే ఉంచడంతో పాటుగా మరింత సమకాలీన రీతిలో ప్రదర్శించడానికి దీనికి కొద్దిగా మార్పులు చేశామన్నారు. ఈ నూతన డిజైన్ భాష తాజాగా ఉండటంతో పాటుగా బ్రాండ్ యొక్క మహోన్నత వారసత్వాన్ని ప్రతిఫలిస్తుందన్నారు. ఆరోగ్యం మరియు పోషకాలకు అత్యవసరమైన పదార్థాలుగ పాలు మరియు పాల ఉత్పత్తులు నిలుస్తుంటాయన్నారు. జీవితంలో విజయం సాధించడానికి అవసరమైన నమ్మకాన్ని నిర్మించే అత్యవసర పోషక ప్రదాతగా గోద్రెజ్ జెర్సీ ని నిలిపే రీతిలో దీన్ని ఆవిష్కరించామన్నారు. ఈ బ్రాండ్ నూతన ట్యాగ్ లైన్ మీ లోని విజేతను పోషించండి అని నిర్ణయించామన్నారు.

# విశాఖ రూరల్

## సమాజంలో గురువు పాత్ర ఎనలేనిది




**అనకాపల్లి, వార్తావళి, సెప్టెంబర్ 5 :** సమాజానికి ఉపాధ్యాయులే మార్గదర్శకులని జనసేన నాయకులు మాజీ కౌన్సిలర్ తాడి రామకృష్ణ పేర్కొన్నారు. సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో ఆయన అతిధిగా పాల్గొన్నారు. పలువురు మాట్లాడుతూ తల్లిదండ్రుల తర్వాత వ్యక్తి పెరుగుదలకు నిస్వార్ధంగా పనిచేసేది గురువే అని చెప్పారు. ఇంజనీర్ డాక్టర్ సైంటిస్ట్ ఇలా ఎవరు ఏ రంగంలో స్థిరపడినా తరగతి గదిలో ఉపాధ్యాయుడు చూపిన మార్గం చెప్పిన పాఠాలే మూలమన్నారు. అనాదిగా చరిత్రలో నిలిచిన ప్రముఖ వ్యక్తులు కూడా గురువును తలుచుకుంటూ ఉంటారు అంటే గురువు పాత్ర ఎలాంటిదో చెప్పనక్కర్లేదు అన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినం సందర్భంగా గురుపూజ దినోత్సవం జరుపుకుంటున్నామనారు. అంతకుముందు ఉపాధ్యాయులు జర్నలిస్టు అయిన పెనుమత్స కృష్ణం రాజు, కన్నప్పరావు, సాయిరాం లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో గంగు పాము నాగేశ్వరరావు, ఎన్ ఎన్ అప్పారావు, గొంతిన భక్త సాయిరాం, వుడా రమేష్, పొలమర శెట్టి నాగేశ్వరరావు, కోరుబిల్లి కుమార్ రాజా, నర్సింగ్ యాదవ్, లెక్కల నాయుడు పాల్గొన్నారు.

## వ్యవసాయ పరిశోధన కేంద్రంలో మెడికల్ కాలేజీ పట్ల హర్షం




**అనకాపల్లి, వార్తావళి, సెప్టెంబర్ 5 :** ప్రజా సంఘాల ప్రతినిధులు సమావేశమై,రూరల్ జిల్లాకు హెడ్ క్వార్టర్ అయినా ,అనకాపల్లిలో మెడికల్ కాలేజీకి అనుమతులు తీసుకువచ్చిన, గౌరవ శాసనసభ్యులు గుడివాడ అమర్నాథ్ గారికి, పార్లమెంట్ సభ్యురాలు కె.వి సత్యవతి గారికి,మాజీ మంత్రివర్యులు, వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , దాడి వీరభద్రరావు గారికి, , ప్రజా సంఘాల ఐక్య వేదిక తరపున ధన్యవాదాలు తెలుపు కుంటున్నాము. అన్నారు, ఈ సమావేశంలో పాల్గొన్న బీసీ ఫెడరేషన్ పార్లమెంటు నియోజకవర్గ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ విల్లూరి పైడరావు గారు మాట్లాడుతూ, ఎన్టీరామారావు వైద్యాలయం కి దగ్గర్లో ఆర్ ఏ ఆర్ ఎస్ కి సంబంధించిన ముప్పై ఎకరముల లో అనకాపల్లికి మెడికల్ కాలేజీకి రావడం ఎంతో ఆనందదాయకం అని, కాలేజీని అనకాపల్లి లోనే పెట్టాలని , అనకాపల్లి చెరకు పరిశోధనా స్థానం వారిని ఒప్పించి స్థలం కేటాయింపునకు కృషి చేసిన శాసనసభ్యులు గుడివాడ అమర్నాథ్ గారికి అభినందనలు తెలియజేస్తున్నాము అని అన్నారు,నూకాంబిక దేవస్థానం మాజీ చైర్మన్ బొడ్డేడ అప్పారావు గారు మాట్లాడుతూ, కాబోయే అనకాపల్లి జిల్లాలో, పెరుగుతున్న జనాభా ఆరోగ్య అవసరాలకు అనుగుణంగా ,డాక్టర్లను తయారు చేయుటకు, సుమారు 500 కోట్ల రూపాయల వ్యయంతో, మెడికల్ కాలేజీ ని ఏర్పాటు చేసేందుకు, ప్రజాప్రతినిధుల కృషి అభినందనీయం అని,మెడికల్ కాలేజీ ఏర్పాటుతో అనకాపల్లి రూపురేఖలు పూర్తిగా మారిపోతాయని అన్నారు, ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ బొట్టా చిన్ని యాదవ్ మాట్లాడుతూ అనకాపల్లి నియోజకవర్గం ప్రజల చిరకాల కోరిక నెరవేరుతుందని,అలాగే ఎన్టీఆర్ వైద్యాలయం ఎదురుగా ఉన్న, సర్వే నెంబర్, 101లో ఉన్న స్థలంలో డాక్టర్ లందరికీ కోటర్స్ నిర్మించాలని ,ఎన్టీఆర్ హాస్పిటల్ పై దృష్టి పెట్టి డాక్టర్స్ లేని కొరత తీర్చాలని ప్రజా సంఘాలతో హాస్పటల్లో ఒక సమావేశం ఏర్పాటు చేసి ,ఎన్టీఆర్ వైద్యాలయం లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని, శాసనసభ్యులు గుడివాడ అమర్నాథ్ గారిని కోరుతున్నామని, అభివృద్ధికి కృషి చేస్తే అభినందిస్తా మని, అభివృద్ధిలో అవినీతి జరిగితే ప్రజా సంఘాలు తరపున ప్రశ్నిస్తాం అని అన్నారు.

## ప్రతి ఒక్కరూ భౌతిక దూరాన్ని పాటించాలి



**మాడుగుల, వార్తావళి, సెప్టెంబర్ 5 :** కరోనా వైరస్ తీవ్రత సెప్టెంబరు అక్టోబరు నెలల్లో అధికంగా ఉంటుందని దాన్ని దృష్టిలో ఉంచుకొని జనసంచారం లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ కోవిడ్ 19 ప్రత్యేక అధికారి డి అనిత పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన నియోజకవర్గ స్థాయి అధికారుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, వచ్చే నెలాఖరు వరకు వివిధ రకాల షాపులు తెరిచే సమయాన్ని మార్పు చేసి ఉదయం 6 గంటల నుంచి 11 గంటల వరకు మాత్రమే తెరిచి ఉంచే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదే విధంగా షాపులు తెరిచి సమయంలో యజమానులు మాస్కులు ధరించడంతో పాటు శానిటేజర్స్ వాడే విధంగా చూడాలని, అలాగే షాపు దగ్గరకు వచ్చే కొనుగోలుదారులు కూడా మాస్కులు ధరించి భౌతిక దూరాన్ని పాటించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కోవిడ్ 19 నిబంధనలకు అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదే విధంగా ప్రజలు కూడా అధికారులు తీసుకున్న చర్యలను పాటించి ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతులుగా ఉండాలని ఈ సందర్భంగా ఆమె విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గ అన్ని మండలాల అధికారులు దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో తహసిల్దార్ రామ శేషు ఈ ఓ పి ఆర్ డి మీనా కుమారి స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపర్నెంట్ సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## కోటి మంత్రములు యజ్ఞ జప కార్యక్రమం పూర్తి



**యలమంచిలి, వార్తావళి, సెప్టెంబర్ 5 :** వినాయక చవితి గణపతి నవరాత్రుల పురస్కరించుకొని ఈ సంవత్సరం మే నుంచి సెప్టెంబర్ రెండవ తేదీ వరకు ఓం గం గణపతయే నమః వాట్సాప్ ద్వారా కోటిమంత్రములు కార్యక్రమం ప్రారంభించి రాష్ట్ర వ్యాప్తంగా గణపతి భక్తులు లింకు ద్వారా గ్రూపులో చేరి సెప్టెంబర్ రెండవ తేదీ నవరాత్రుల పూర్తయ్యేలోగా ఒక కోటి 26 లక్షల 32వేల 708 మంత్రములు ఎంతో భక్తి శ్రద్ధలతో ఆంధ్ర తోపాటు కర్ణాటక తెలంగాణ వెస్ట్ బెంగాల్ తదితర రాష్ట్రాల భక్తులు ప్రతిరోజు 18 మంత్రాలు నుంచి ఒక లక్షా 11 వేల 11 మంత్రములు వరకు జపించే వారు వారిని ప్రోత్సహించాలని భక్తి భావం వైపు ప్రోత్సహించాలని ప్రథమ బహుమతి గా కాణిపాక వరసిద్ధి వినాయకుని ఆర్జిత సేవ పెద్ద లడ్డు లేదా తిరుమల తిరుపతి దేవస్థానం వెంకటేశ్వర స్వామి ప్రత్యేక దర్శనం వసతి పెద్ద లడ్డు రెండవ బహుమతి నుంచి 9 వ బహుమతి వరకు వెంకటేశ్వర దేవస్థానం వారు నడపబడుతున్న సప్తగిరి ఆధ్యాత్మిక మాసపత్రిక సంవత్సరం వరకు అందజేయడం జరుగుతుంది. లోకకళ్యాణార్థం కరోనా వైరస్ ఇక అంత అవ్వాలని ప్రతి ఒక్క కుటుంబాల్లో వినాయకుని కృప కలగాలని ఓం గం గణపతియే నమః కోటి మంత్ర యజ్ఞ జప కార్యక్రమం చేపట్టడం జరిగిందని గ్రూప్ సభ్యులకు వినాయక ఉత్సవ సామూహిక నిమజ్జనోత్సవ కమిటీ సభ్యులకు పంచామృతములతో గోత్రనామాలతో అభిషేకములు లక్ష్మీ గణపతి దేవాలయం లో కమిటీ చైర్మన్ ఆడారి కుమారస్వామి పర్యవేక్షణలో అత్యంత ఘనంగా జరిగింది తెలంగాణకు చెందిన జ్యోతి సంజయ్కు కు ప్రథమ బహుమతి లభించింది అని తెలిపిరి కార్యక్రమంలో కమిటీ వైస్ చైర్మన్ కాండ్రేగుల .శ్రీ రామ్ బొద్దపు. ప్రసాద్ ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రహ్మణ్య శర్మ కమిటీ సభ్యులు లు భక్తులు తదితరులు పాల్గొనిరి.

## ఉపాధ్యాయ వృత్తి నుండి రాష్ట్రపతిగా ఎదిగిన వ్యక్తి సర్వేపల్లి

### మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ



**అనకాపల్లి, వార్తావళి, సెప్టెంబర్ 5 :** సామాన్య ఉపాధ్యాయుడు స్థాయి నుండి దేశ ప్రథమ ఉప రాష్ట్రపతి వంటి అత్యున్నత స్థాయికి చేరిన వ్యక్తి డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణన్ గారని మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇంచార్జ్ పీలా గోవింద సత్యనారాయణ కొనియాడారు. భారత దేశ రెండోవ రాష్ట్రపతి గా చేసిన ఘనత కూడా ఆయనది అని అన్నారు.దేశంలో ఉన్న ఉపాధ్యాయులందరికీ ఆయన "ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు." రాష్ట్రంలోని ప్రైవేట్ విద్యాసంస్థలలో పనిచేస్తున్న బోధనా, బోధనేతర సిబ్బందిని "ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని "ఆయన డిమాండ్ చేశారు. ఈ రోజు" డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణన్ గారి జయంతి "మరియు "ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా "గవరపాలెంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయనచిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మళ్ళ సురేంద్ర,బి ఎస్ ఎం కె జోగి నాయుడు, అల్లెపు కామేష్, రాష్ట్ర ఉత్తమ వ్యాయమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కె ఎన్ వి సత్యనారాయణ,రిటైర్డ్ ఎన్ సి సి మాస్టర్ వై. సత్యం, డాక్టర్ బి. ప్రభాకర్,పందురీ కోటేశ్వరరావు,కొణతాల నూకి నాయుడు, మళ్ళ శ్రీరాములు పాల్గొన్నారు.

## డాక్టర్ ఉమామహేశ్వరరావు కుటుంబాన్ని ఎంఎల్ఏ అమర్నాథ్ పరామర్శ



**అనకాపల్లి, వార్తావళి, సెప్టెంబర్ 5 :** గౌరవ శాసనసభ్యులు గుడివాడ అమర్నాథ్ ఇటీవలే మరణించిన పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ఉమామహేశ్వరరావు గారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లో పట్టణ అధ్యక్షులు మందపాటి జానకి రామ రాజు, డాక్టర్ రామ్ మూర్తి, మళ్ళ బుల్లి బాబు, గోర్లీ సూరి బాబు, గొల్లపల్లి శ్రీను, గొన్నాబత్తుల రమణ, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొవిఢ్ పేషెంట్ల ఆహారాన్ని పరిశీలించిన ఎంఎల్ఏ అమర్నాథ్



**అనకాపల్లి, వార్తావళి, సెప్టెంబర్ 5 :** గౌరవ శాసనసభ్యులు గుడివాడ అమర్నాథ్ అనకాపల్లి మండలం కొత్తూరు పంచాయతీలో ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న కరోనా మహమ్మారి బారినపడిన కొవిఢ్ 19 పేషెంట్లకు ప్రభుత్వం అందిస్తున్న భోజనం తయారీ కేంద్రాన్ని పరిశీలించి, భోజనాన్ని రుచి చూడడం జరిగింది.. పేషెంట్లకు నాణ్యమైన ఆహారం అందించాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గొర్ల సూరి బాబు, భీశెట్టి జగన్, మల్ల బుల్లి బాబు, గొల్లవిల్లి శ్రీను, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## చమ్మచింతలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

**నాతవరం, వార్తావళి, సెప్టెంబర్ 5 :** నాతవరం మండలం చమ్మచింత గ్రామంలో శనివారం పారిశుద్ధ్య పనులు ము మ్మరంగా చేపట్టారు. కరోనా నేపథ్యంలో, సీజనల్ వ్యా ధులు ప్రబలకుండా ఎంపిడిఒ ఎల్.యాదగిరీశ్వరరావు ఆదేశాల మేరకు సిబ్బంది గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టి గ్రామమంతా శానిటేషన్ చేశారు.

## అంగన్వాడీలు, ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

**నాతవరం, వార్తావళి, సెప్టెంబర్ 5 :** అంగన్వాడీ, ఆశా, మీడ్డేమీల్ స్కీమ్ వర్కర్స్ సమస్యలు పరిష్కారం చేయాలని శనివారం నాతవరం సచివాలయలం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు మాట్లాడుతూ కరోనా సేవలు అందించే ఆశాలకు ప్రమాద భీమా అమలు చేయాలన్నారు. 60 సంవత్సరాలపైబడిన వానికి కొనసాగించాలన్నారు. మీడ్డేమీల్ పథకం కార్మికులకు లాక్డౌన్ కాలంలో వేతనాలు, పెండింగ్లో ఉన్న బిల్లులు చెల్లించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలోనే ప్రీస్కూల్స్ నడపాలని, నూతన విద్యా విధానం అంగన్వాడీ అమలు చేయరాదన్నారు. రిటైర్మెంట్ టీచర్స్, ఆయాలకు తక్షణమే రిటైర్మెంట్ సదుపాయం అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్లు అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు గజలక్ష్మీ, ఆశా కార్యకర్తల సంఘం నాయకులు అమ్మాజి, రాజు, మీడ్డేమీల్ పథకం నాయకులు వై.సత్యకళ పాల్గొన్నారు.

## ప్రైవేటు ఉపాధ్యాయులు, అధ్యాపకులను తక్షణమే ఆదుకండి

**(నర్సీపట్నం టౌన్, వార్తావళి, సెప్టెంబర్ 5 :** ప్రైవేటు విద్యా సంస్థల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులను, అధ్యాపకు లను, ఇతర బోధనేతర సిబ్బందిని తక్షణమే రాష్ట్ర ప్ర భుత్వం ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉదని బ హుజన సమాజ్ పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ అధ్య క్షులు నేతల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఉపా ధ్యాయ దినోత్సవ సందర్భంగా ఆయన ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషిని తీర్చిదిద్దడంతో మంచి సమాజాన్ని తయారు చేయడంలో ఒక మంచి దేశాన్ని, మొత్తం ప్రపంచాన్ని నిర్మించడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమన్నారు. ఒక అంశంపై ఆసక్తిని కల్పించడంలో పిల్లల శక్తి సామర్థ్యాలను పెంపొందించడంలో ఉపాధ్యాయుడు ఎంతో పెద్ద పాత్ర పోషిస్తాడన్నారు. మన సంస్కృతిలో గురువుకి చాలా గొప్ప స్థానం ఉందన్నారు. మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆ చార్య దేవోభవ అన్నారు. జీవితంలో స్థిరపడే వరకు ప్రతీ దశలోనూ, ఉపాద్యాయుడి ముద్ర ఎంతైనా ఉందన్నారు. అలాంటి ఉపాధ్యాయులకు లాక్డౌన్ కాలం నేటికి ఆరు నెలలు కావస్తున్నా యాజమాన్యాలు జీతాలు చెల్లించక మన రాష్ట్రంలో సుమారు 5లక్షల మంది ఉపాధ్యాయులు వీధిన పడ్డారన్నారు. కుటుంబాలు గడవక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ పాఠశాలలు రెగ్యులేటరీ, మోనటరింగ్ కమిషన్ ఉపాధ్యాయులకు ఆర్సి 386 ఏపిఎస్ఇఆర్ ఎంసి/2020 ప్రకారం జీతాలు చెల్లించాలని ఆదేశాలు ఇచ్చినా నేటికి ఇవ్వలేదన్నారు. కావున ప్రభుత్వం ప్రైవేటు ఉపాధ్యాయులను, అధ్యాపకులను తక్షణమే ఆదుకోవాలన్నారు.

## పన్నులు పెంచడం సరికాదు

### టిడిపి సీనియర్ నాయకులు కొణతాల వెంకటరావు



**అనకాపల్లి, వార్తావళి, సెప్టెంబర్ 5 :** జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం సంక్షేమ పథకాల ముసుగులో ప్రజలపై పన్నుల భారం వేసే ప్రయత్నం చేస్తున్నారని ఇంటి పన్నులు, రవాణా శాఖ ,మద్యం రేట్లు, నిత్యావసర ధరలు రేట్లు పెంచుతున్నారని ,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొణతాల వెంకటరావు విమర్శించారు. ఇప్పటికే ఆర్టీసీ బస్ చార్జీలు, పెట్రోల్ ధరలు, భూముల ధరలు ,మద్యం ధరలు ,పెంచారని మరల ప్రజలపై పెద్దఎత్తున పన్నుల భారం మోపుతున్నారని వెంకటరావు తెలిపారు. ప్రభుత్వం పట్టణాల్లో ఆస్తి పన్నులు పెంచాలనే ఆలోచన సరికాదని ఒకవైపు కరోనా వైరస్ వలన ఆర్థిక మాంద్యంతో పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారని, వ్యాపారాలు దెబ్బతిన్నాయని ఉపాధి కోల్పోయారని, ఇటువంటి తరుణంలో ఆస్తి పన్నుల్లో రాయితీ ఇవ్వాలని వడ్డీలు పెనాల్టీలు రద్దు చేయాలని ప్రజలు ప్రజలతో పాటు ప్రజా సంఘాలు రాజకీయ పార్టీలు కోరుతున్నారు .ఈ అంశాలపై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి స్పందించకుండా క్లిష్ట సమయంలో ఆస్తి పన్నులు పెంచాలనే ఆలోచన చేయడం శోచనీయమని, గతంలో ప్రపంచ బ్యాంకు కేంద్ర ప్రభుత్వం విషమ షరతులు విధించి అద్దె విలువ ఆధారంగా పన్నులు పెంచాలని ప్రయత్నించగా ప్రజలు వ్యతిరేకించారని కేంద్ర ప్రభుత్వం కరోనా మాటున ప్రజావ్యతిరేక సంస్కరణలు అమలు చేయడానికి తీవ్రంగా ప్రయత్నం చేస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం రుణ పరిమితిని సడలించిడానికి షరతులు విధిస్తుందని దీనిలో మున్సిపాలిటీల్లో ఆస్తిపన్ను పెంచడం యూజర్ చార్జీలు విధించడం వంటివి ఉన్నాయని వెంకటరావు వివరించారు. ఇటువంటి ప్రజా వ్యతిరేక షరతులను వ్యతిరేకించ వలసిన వైసీపీ ప్రభుత్వం షరతులుకు లొంగి అమలు జరిపే ప్రయత్నం చేయడం తగదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పన్నులు పెంచాలనే ఆలోచన విరమించుకోవాలని ప్రభుత్వాన్ని వెంకటరావు డిమాండ్ చేశారు.

## కరోనా వ్యాధి పట్ల జాగ్రత్తలు తప్పనిసరి

### వైసిపి రాష్ట్ర కార్యదర్శి విశ్వేశ్వరరాజు



**సీలేరు, వార్తావళి, సెప్టెంబర్ 5 :** విశాఖ ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులు కరోనా వ్యాధి పట్ల జాగ్రత్తలు పాటించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎం.విశ్వేశ్వరరాజు తెలిపారు. ఆయన గురువారం రాత్రి మన్యంలోని బస్సులో ప్రయాణం చేశారు... ఈ సందర్భంగా ప్రయాణం లో ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే అంశంపై గిరిజనులకు అవగాహన కల్పించారు అదేవిధంగా ఇంటి వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విశ్వేశ్వరరాజు గిరిజనులకు అవగాహన కల్పించారు. దీంతో గిరిజనులు ఆనందం వ్యక్తం చేశారు. మా కోసం కారు వదిలి బస్సులో ప్రయాణం చేస్తూ కరోనా రాకుండా జాగ్రత్తలు వివరించడం గొప్ప విషయమని పలువురు గిరిజనులు ఈ సందర్భంగా అన్నారు. ఈ సందర్భంగా విశ్వేశ్వరరాజు మాట్లాడుతూ ఏజెన్సీ వ్యాప్తంగా ఈ విషయంపై విస్తృతంగా ప్రచారాన్ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున నిర్వహించనున్నామని ఆయన అన్నారు. ఏజెన్సీలో సకాలంలో వైద్య సదుపాయం అందక వివిధ రకాల వ్యాధులతో గిరిజనులు మృత్యువాతపడుతున్నారని అందుకోసమే రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక వైద్య సేవలు అందించేందుకు విశాఖ ఏజెన్సీ పాడేరు కేంద్రంగా మెడికల్ కాలేజీని ఏర్పాటు చేయడం కోసం ముమ్మర ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. దీని వలన విశాఖ తూర్పు ఏజెన్సీ ప్రాంతాలలో ప్రత్యేక వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. ఏజెన్సీలో నానాటికీ కరోనా మహమ్మారి ఉధృతరూపం దాల్చిందని, దీనిని సమర్థవంతంగా ఎదుర్కోవడానికి గిరిజనులు అధికారులు సమైక్యంగా పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కరోనా మహమ్మారీ లాక్డౌన్ సమయంలో ఏజెన్సీ ప్రాంతంలో అడుగుపెట్టడానికి కూడా సాహసం చేయలేకపోయిందని, అయితే అనంతరం మైదాన ప్రాంతాల నుండి ఏజెన్సీ ప్రాంతాలకు వచ్చిన వారి ద్వారా కరోనా మహమ్మారీ విశాఖ ఏజెన్సీలో ఉధృతం అయిందని దీనిపై గిరిజనులకు అవగాహన కార్యక్రమాలు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజనులు కరోనా మహమ్మారీ నేపథ్యంలో ఆర్టీసి బస్సు ప్రయాణం చేయడానికి తీవ్ర భయాందోళనకు గురి అవుతున్నారని, అందుకోసం ప్రత్యేకంగా ఆర్టీసి బస్సులలో ప్రయాణించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే విశాఖ ఏజెన్సీలో సుమారు వెయ్యి వరకు కరోనా పాజిటివ్ కేసులు నమోదు అయ్యాయని, అయితే సకాలంలో సక్రమంగా అందించడం వల్ల కరోనా కేసులు రికవరీ శాతం ఆశాజనకంగా ఉందని, కరోనా వలన మృత్యువు బారిన పడకుండా గిరిజనులు బయటపడుతున్నారన్నారు. ఏజెన్సీలో కరోనా మహమ్మారీతో పాటు మలేరియా, డెంగ్యూ విషజ్వరాలు ప్రబలుతున్నాయన్నారు. దీనిపై జాగ్రత్తగా ఉండాలన్నారు.

# విశాఖపట్నం



29వ వార్డ్ లో చందకవీధి ఏరియాలో డ్వాక్ర పొదుపు సంఘల మహిళల మీటింగ్‌లో పాల్గొన్న వైస్సార్సీపీ కార్పొరేటర్ అభ్యర్థి ఉరికిటి నారాయణరావు గారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వర్యులు జగన్మోహన్ రెడ్డి గారు మహిళలు అభ్యున్నతికి ప్రవేశపెట్టిన పథకాలు అందరికి అందుతున్నాయా, లేదా లేక ఎవరికి ఏమైనా సమస్యలు ఉన్నాయా, ఎవరికైనా ఏ అవసరం ఉన్న నేను మీకు అండగా ఉంటానని మాట ఇచ్చారు... ఈ కార్యక్రమంలో వార్డ్ వైస్సార్సీపీ మహిళ నాయకురాలు పల్లా రాధాలక్ష్మి గారు...వైస్సార్సీపీ కార్యకర్తలు గోలగని సతీష్,ఉమ మహేష్,బొడ్డు ధనుజాయ్, కాయిత మధు, చందకవీధి మహిళలు తదితరులు పాల్గున్నారు.


**– వార్తావళి, విశాఖ దక్షిణం**

## అక్టోబరు 5నాటికి 'జగనన్న విద్యా కానుక' వాయిదా

**పాఠశాల విద్య సంచాలకులు వాడ్రేవు చినవీరభద్రుడు**

**అమరావతి, వార్తావళి, సెప్టెంబర్ 5 :** ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలనుకున్న 'జగనన్న విద్యాకానుక' కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు పాఠశాల విద్య సంచాలకులు వాడ్రేవు చినవీరభద్రుడు శుక్రవారం ఓ ప్రకటన లో తెలిపారు. 'జగనన్న విద్యాకానుక' కార్యక్రమాన్ని సెప్టెంబరు5వ తేదీన ప్రభుత్వం నిర్వహించాలనుకున్న విషయం విదితమే. అయితే కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన కోవిడ్ -19 అన్ లాక్ 4.0 మార్గదర్శకాల ప్రకారం సెప్టెంబరు 30 దాకా పాఠశాలలు తెరవకూడదని నిర్ణయించడం వలన ఈ కార్యక్రమాన్ని అక్టోబరు 5వ తేది నాటికి వాయిదా వేస్తున్నట్లు తాత్కాలికంగా నిర్ణయించడమైనదని పేర్కొన్నారు.'జగనన్న విద్యాకానుక' కార్యక్రమం అక్టోబరు 5వ తేదీన ఏర్పాటవుతుంది కాబట్టి ఈ విషయాన్ని విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యా యులు, అధికారులు గమనించాలని పాఠశాల విద్య సంచాలకులు కోరారు.

## సులభతర వాణిజ్యంలో మళ్లీ ఏపీదే నంబర్ 1



**ఢిల్లీ:** సులభతర వాణిజ్యం విభాగంలో ఆంధ్రప్రదేశ్ మళ్లీ అగ్రస్థానాన్ని నిలబెట్టుకొంది. రాష్ట్ర వ్యాపార సంస్కరణల కార్యాచరణ ప్రణాళిక - 2019 ర్యాంకింగ్స్‌ను కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం విడుదల చేశారు. ఈ జాబితాలో మరోసారి ఏపీ తన స్థానాన్ని పదిలం చేసుకోగా.. గతంలో రెండో స్థానంలో ఉన్న తెలంగాణ ఈసారి మూడో స్థానంలో నిలిచింది. రెండో స్థానాన్ని ఉత్తర్‌ప్రదేశ్ ఆక్రమించింది. ఇక నాలుగో స్థానంలో మధ్యప్రదేశ్, ఐదో స్థానంలో ఝూర?ండ్, ఆరో స్థానంలో ఛత్తీస్‌గఢ్‌లు నిలిచాయి. గతంలో 12 స్థానంలో ఉన్న యూపీ ఈసారి రెండో స్థానానికి చేరుకోవడం గమనార్హం. లాక్‌డౌన్ సందర్భంగా కేంద్రం ప్రకటించిన ఆత్మనిర్భర భారత్‌ను అమలు చేయడంలోనూ అన్నింటికన్నా ఏపీనే ముందుంది. ఈ సందర్భంగా తొలి మూడు ర్యాంకుల్లో నిలిచిన ఏపీ, ఉత్తర్‌ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు నిర్మలా సీతారామన్ అభినందనలు తెలిపారు. పెట్టుబడులు ఆకర్షించడంలో రాష్ట్రాల మధ్య నెలకొన్న ఆరోగ్యకరమైన పోటీలో ఈ మూడు రాష్ట్రాలు ముందున్నాయని ఆమె అభినందించారు.

## విశాఖలో కరోనా డేంజర్ బెల్స్..

**విశాఖపట్నం, దక్షిణం, వార్తావళి, సెప్టెంబర్ 5:** ఈ జోన్లలో చాలా ప్రాంతాల నుంచి కేసులు వస్తుండటంతో కంటైన్మెంట్‌లు చేయడానికి కష్టమవుతోంది. ఈ ప్రాంతాల్లో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. విశాఖలో కరోనా పంజా విసురుతోంది. నగరంలో కేసులు ఆందోళన కలిగిస్తున్నాయి. ముఖ్యంగా జోన్-2, జోన్-3లో టెస్టులు చేస్తున్నకొద్దీ పాజిటివ్ రోగుల సంఖ్య పెరుగుతోంది.



జీవీఎంసీ నుంచి బృందాలు జోన్-2, జోన్-3 ప్రాంతాల్లో పర్యటిస్తూ పరిస్థితుల్ని అంచనా వేస్తున్నాయి. ఆగస్టు 31 వరకూ తేలిన లెక్కల ప్రకారం గత రెండు వారాల్లో పరిస్థితి దారుణంగా ఉంది. నగర వ్యాప్తంగా 46 వెరీయాక్టివ్ క్లస్టర్లు, 52 యాక్టివ్ క్లస్టర్లు ఉన్నాయి. కేవలం వీటి ద్వారానే 14 రోజుల వ్యవధిలో అత్యధిక కేసులు నమోదయ్యాయి. ఈ క్లస్టర్లన్నీ కూడా జోన్-2, జోన్-3కి చెందినవేనట. నగరంలో ఎక్కడాలేనన్ని రద్దీ ప్రాంతాలు కేవలం జోన్-2,3ల్లోనే ఉన్నాయి. వ్యాపార సముదాయాలు, బీచ్ ఇతర విడిది ప్రాంతాలు ఎక్కువ. ఫిషింగ్‌హార్బర్, జాలారిపేట, జగదాంబకూడలి, పూర్ణామార్కెట్, అల్లిపురం మార్కెట్, డాబాగార్డెన్, స్ప్రింగ్‌రోడ్ వంటి ప్రాంతాల్లో రద్దీ ఎక్కువ. కేసుల పెరగడంపై ఆరా తీసిన అధికారులు కొన్ని అంశాలను గమనించారు. ప్రస్తుతం కేసులు నమోదవుతున్న ప్రాంతాల్లో జనాలు ఎక్కువమంది ఉన్నారు. వీధులు, ఇళ్లు చాలా వరకు కిక్కిరిసి ఉన్నాయి. జాలారిపేట, పెదజాలారిపేట, కేఆర్ఎంకాలనీ, అప్పుగర్, మద్దిపాలెం, చినవాల్తేరు లాంటి ప్రాంతాల్లో ఇదే తేలింది. నగరంలో ఇతరప్రాంతాలతో పోల్చితే ఇక్కడే జనసంచారం ఎక్కువగా ఉంది. దీనికి తోడు బయట తిరుగుతున్న జనాల్లో చాలామంది జాగ్రత్త తీసుకోవట్లేదు. మాస్కులు కూడా సరిగా వాడట్లేదు.. చాలామంది దగ్గర శానిటైజర్లు కూడా లేవు.. వైరస్ సోకకుండా కనీస చర్యలు లేకపోవడమే కారణమని తేల్చారు. ఈ జోన్లలో చాలా ప్రాంతాల నుంచి కేసులు వస్తుండటంతో కంటైన్మెంట్‌లు చేయడానికి కష్టమవుతోంది. ఈ ప్రాంతాల్లో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. మాస్కులు తప్పనిసరి ఉపయోగించాలని.. భౌతిక దూరం పాటించాలని కోరుతున్నారు. ప్రజలు తమకు సహకరించాలన్నారు. ఈ ప్రాంతాల్లో ఎలాంటి ప్రణాళికతో ముందుకెళ్లాలనేదానిపై ప్రణాళికల్ని అధికారులు సిద్ధం చేస్తున్నారు.

## దళితుల కోసం ఎంతదూరమైనా వెళ్తా: చింతాడ సూర్యం




**విశాఖపట్నం, పశ్చిమ, వార్తావళి, సెప్టెంబర్ 5:** దళితుడైన శ్రీకాంత్ ను శారీరకంగా, మానసికంగా హింసించిన నయవంచకుడు నూతన్ నాయుడు నుంచి కనీసం ఏభైలక్షల నష్టపరిహారం ఇప్పించాలని ఆంధ్ర ప్రదేశ్ దళిత బహుజన సేన రాష్ట్ర అధ్యక్షులు చింతాడ సూర్యం డిమాండ్ చేసారు.ఈ రోజు జరిగిన సమావేశంలో సూర్యం మాట్లాడుతూ దళితుల పట్ల ప్రభుత్వాలు కల్లిబొల్లి మాటలు చెప్పటం మానుకొని రాజ్యాంగం రూపొందించిన అంశాలను అమలుపరచాలని కోరారు. ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరించడంవల్లే దళితులపై దాడులు పెరిగాయని సూర్యం దుయ్యబట్టారు.ఎంతో శారీరక,మానసిక క్షోభను అనుభవించిన శ్రీకాంత్ కు శాశ్వత ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని,అలాగే ఇంటిస్థలం, కనీసం పదిలక్షల ఆర్థిక సహాయం చేసి ప్రభుత్వం ఆదుకోవాలని సూర్యం డిమాండ్ చేసారు.నూతన్ నాయుడు మరియు అతని బృందం పై ఉత్తుత్తి కేసులు పెట్టి కేసు నీరుగార్చవద్దని సూర్యం అధికారులకు విజ్ఞప్తి చేసారు.మాజీ ఐఏఎస్ అధికారి పేరుచెప్పి అధికారులను ప్రలోభపెట్టడానికి ప్రయత్నించిన నూతన్ నాయుడు కు జీవిత ఖైదు విధించేలా సెక్షన్లు పెట్టాలని సూర్యం కోరారు.శ్రీకాంత్ కు నరకం చూపిన వారందరికీ కూడా కనీసం పది ఏళ్లకు పైగా జైలు శిక్ష విధించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.భవిష్యత్తులో ఎవరైనా దళితులపై దాడులు చేయాలంటే భయపడేవిధంగా చట్టాలు రూపుదిద్దాలని సూర్యం కోరారు.దళితుల సంక్షేమం కోసం అవసరమైతే ఎవరి కాళ్లేనా పట్టుకొంటానని, తేడావస్తే మాత్రం ఎంతదూరం వెళ్ళటానికైనా సిద్ధమని సూర్యం హెచ్చరించారు.దళిత బహుజనసేన నగర అధ్యక్షుడు మునపర్తి వెంకటరమణ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో దళిత బహుజన సేన ప్రధాన కార్యదర్శి కొమ్ముවీరరాజు,రాష్ట్ర ఉపాధ్యక్షులు జాన్ విక్టర్,నగర వర్కింగ్ ప్రెసిడెంట్ అడ్డాల సురేష్,నార్త్ ఇంచార్జి పిల్లిబాబీ,కుర్మాఆదిత్య, గోక సురేష్ కుమార్,గండి రాజేశ్వరి,తాటిపూడి రత్నం, పూడిఅంజు,ధనాలక్ష్మి,ఫ్రాంక్లీ ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

## కరోనా వారియర్స్ సేవలు అభినందనీయం

**భీమునిపట్నం, వార్తావళి, సెప్టెంబర్ 5:** కరోనా సమయంలో తమ ప్రాణా లను సైతం లెక్కచేయకుండా సేవలు అందించిన కరోనా వారియ ర్స్ సేవలు అభినందనీయమనీ భీమిలి 3వవార్డు బిజెపి అధ్యక్షులు లయన్ డాక్టర్ సత్తరవు వాయునందనరావు అన్నారు. వైరస్ కట్టడి చేయడానికి శ్రమించి కరోనా బారిన పడి కోలుకున్న ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డా. సిద్దార్థ్ కుమార్, ఎస్.ఐ రాంబాబు ల సేవలు గుర్తించి బిజెపి తరపున మెమెంటో ఇచ్చి సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కరోనా సమయంలో విధి నిర్వహ ణలో భాగంగా కరోనా వైరస్ బారినపడిన కొందరు ప్రభుత్వ ఉద్యో గులు సేవలు మరిచిపోలేమని అన్నారు. కరోనా వైరస్ బారినపడ కుండా ప్రజలకు ఎన్నో జాగ్రత్తలు తెలియచేస్తూ వారిని ఎప్పటిక ప్పుడు అప్రమత్తం చేస్తూ వైరస్ కట్టడికి శ్రమించి కరోనా వైరస్ బారిన.పడి కోలుకుని తిరిగి సేవలు అందించిన డాక్టర్ సిద్ధార్థ,ఎస్. ఐ రాంబాబులకు భీమునిపట్నం బీజేపీ తరపున మెమెంటో ఇచ్చి సత్కరించారు.

## ఘనంగా ఈకో విజయోత్సవ వేడుకలు

**పెదవాల్తేరు, వార్తావళి, సెప్టెంబర్ 5:** నగరంలోని సిరిపురం జంక్షన్ లోవున్న ఈకో స్టోర్ లో ఈకో పదేళ్ల వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా ఈకో ప్రాంతీయ విభాగాధిపతి శ్రీ వాత్సవ్ మాట్లాడుతూ మారుతి సుజుకి ఐ కానిక్ వ్యాన్ ఈకో ను తీసుకు వచ్చి పదేళ్లు పూర్తయ్యాయన్నారు. వ్యాన్ విభాగంలో తాము 90 శాతం మార్కెట్ వాటాను కలిగి ఉన్నామన్నారు. ఈకో కుటుంబ ప్రయాణానికి అనువైనదని, మల్టిపర్పజ్ అని బెస్ట్ ఇన్ సెగ్మెంగ్ సౌకర్యం, తక్కువ నిర్వహణ, మంచి స్థలం, శక్తి మైలేజ్ తో బహుళ ప్రయోజన కారిగా నిలుస్తుందన్నారు. మిషన్ గ్రీన్ మిలియన్లను మరింతగా పెంచడానికి ఈకో తక్కువ పొల్యూషన్ ను విడుదల చేస్తుందన్నారు. రానున్న రోజుల్లో మరింతగా ఈకో విజయవంతం అవుతుందని ఆయన ఆకాక్షించారు.

## అరకు లోయ ఎస్సైగా బి.జోగారావు పదవి బాధ్యత స్వీకరణ

**అరకులోయ వార్తావళి, సెప్టెంబర్ 5:** అరకు లోయ ఎస్సైగా బి. జోగారావు శనివారము పదవీ బాధ్యత స్వీకరించారు. ఈ సందరరేగా విలేకరు లతో మాట్లాడుతూ ప్రజలతో మమేకమవుతూ కుల మత వర్గ భిన్నాభిప్రాయం లేకుండా తన విధులను సక్రమంగా నిర్వహిస్తా నన్నారు. అలాగే మండల ప్రజలకు ఏ సమస్య ఎదురయినా తన వంతు సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అరకులోయ ఎస్ఐ గా ఎన్నికైన బి. జోగారావుకు అరకు లోయ ఏపీయూడబ్ల్యూజే క్లబ్ అధ్యక్షులు ఎల్ బి. వెంకటేశ్వరరావు, సీనియర్ పాత్రికేయులు ఎస్. సోమేశ్వర రావు, బి. కొండ, రహమాన్, లెనిన్ రాజు, రాబిన్సన్, గంగు నాయుడు, అప్పారావు, రామారావు, లక్ష్మణ్‌లు శుభాకాంక్షలు తెలుపుతూ పుష్పగుచ్చం అందించారు. వీరితోపాటు పలువురు విలేకరులు పాల్గొన్నారు.

## గూగుల్ ఉద్యోగులకు అదనపు వీక్ ఆఫ్ సంచలన నిర్ణయం తీసుకున్న సంస్థ



**కాలిఫోర్నియా:** కొవిడ్ మహమ్మారి నేపథ్యంలో చాలా సాఫ్ట్‌వేర్ సంస్థలు తమ ఉద్యోగులకు 'వర్క్ ఫ్రమ్ హోమ్' అవకాశాన్ని కల్పించాయి. సాఫ్ట్‌వేర్ సంస్థలకు సాధారణంగా రెండు రోజుల వీక్‌ఆఫ్ ఉంటుంది. దాదాపుగా ఆరు నెలల నుంచి గూగుల్ సంస్థ కూడా తమ సిబ్బందికి 'వర్క్ ఫ్రమ్ హోం'కల్పించింది. అయితే తాము ఎక్కువగా బయటకు వెళ్లలేకపోవడం, శారీరక వ్యాయామం చేయలేకపోతున్నామని ఉద్యోగులు భావిస్తున్నారు. కొన్నిసార్లు తమ వ్యక్తిగత సమయంలోనూ కార్యాలయ పనిని చేయాల్సి వస్తోందని పేర్కొంటున్నారు. ఎప్పుడంటే అప్పుడు కాల్స్ కోసం అందుబాటులో ఉండాల్సి వస్తోందంటున్నారు. ఆఫీస్‌లో అయితే భోజన విరామం కోసం సమయం కేటాయించేవారు. అదే ఇంట్లో ఉన్నప్పుడు అలా వీలు కావడం లేదని పలువురు ఉద్యోగులు అభిప్రాయపడుతున్నారు. కొంతమందికి ఎలాంటి అదనపు చెల్లింపులు లేకుండానే పనిదినాలు, పని గంటలు పెంచినట్లు ఆరోపణలు వచ్చాయి. పని, వ్యక్తిగత జీవితం మధ్య ఒత్తిడికి గురవుతున్నామని, నిద్ర లేని రాత్రులు గడపాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో గూగుల్ తమ ఉద్యోగుల కోసం సంచలన నిర్ణయం తీసుకుంది.

## విశాఖలో బొమ్మల పరిశ్రమ ఏర్పాటుచేయాలి ఎమ్ఎల్సీ మాధవ్



**విశాఖపట్నం, తూర్పు, వార్తావళి, సెప్టెంబర్ 5:** ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు,ఆత్మ నిర్భర భారత్ సాధన కొరకు మరియు వోకల్ ఫర్ లోకల్ కాన్సెప్ట్‌లో భాగంగా,దేశంలో సాంప్రదాయ బొమ్మల తయారీ కుటుం బాల అభ్యున్నతి మరియు ప్రోత్సాహానికి బలమైన విధానాన్ని రూపొందించాల్సిన అవసరం ఉందని ఉత్తరాంధ్ర ఎమ్.ఎల్.సి పి.వి.ఎన్ మాధవ్ ఒక ప్రకటనలో తెలిపారు. దేశీ టాయ్ తయారీ క్లస్టర్స్ మరియు భారతీయ పౌరాణిక భావనలతో కాన్సెప్ట్,థీమ్ తో కూడిన వీడియో గేమ్‌లను ప్రోగ్రామింగ్ చేసే కంపెనీలకు ప్రోత్సాహం అందించాలని మాధవ్ కోరారు.విశాఖపట్నం జిల్లా ఏటికొ ప్పాక అనువైన ప్రదేశమని అభిప్రాయ పడ్డారు. తయారీ పరిశ్రమ కోసం జాతీయ విధానం, రాష్ట్ర విధానాన్ని రూపొందించాలని కోరుతూ ఈ మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు లేఖలు రాసినట్లు మాధవ్ తెలిపారు.విశాఖపట్నం జిల్లాకు మంచి కనెక్టివిటీ ఉందని బొమ్మల తయారీ పార్కుకు అనువైనదని మాధవ్ తెలిపారు. టాయ్ మాన్యుఫాక్చరింగ్ పార్క్ ద్వారా అనేకమంది స్థానికులు ఉపాధి పొందుతారని ప్రభుత్వానికి పెద్దఎత్తున ఆదాయం కూడ సమకూరుతుందని మాధవ్ తెలిపారు. కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియన్ ట్రేడర్స్ ప్రకారం భారతీయ బొమ్మ ల పరిశ్రమ యొక్క వార్షిక టర్నోవర్ 25,000 కోట్లని, 65% చైనా బొమ్మల పరిశ్రమ స్వాధీనం చేసుకుందని, భారతదేశంలో బొమ్మల పరిశ్రమ గురించి లోతుగా అధ్యయనం చేసి దేశీయ బొమ్మల పరిశ్రమ కు పెద్ద ఎత్తున ప్రోత్సాహం ఇవ్వాలని మాధవ్ కోరారు.జాతీయ విధానం మరియు నిపుణుల కమిటీతో కూడిన రాజ్యాంగ వ్యవస్థల సహకారంతో సాధ్యమవుతుందని మాధవ్ అభిప్రాయపడ్డారు. ఈ విషయమై కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల గౌరవ మంత్రి నితిన్ జైరామ్ గడ్కరీ, సహాయ మంత్రి ప్రతాప్ చంద్రసారంగి,కేంద్ర కమ్యూనికేషన్స్ ఎలక్ట్రానిక్స్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అండ్ లా అండ్ జస్టిస్ శాఖ మంత్రి రవిశంకర్ ప్రసాద్కు,సహాయ మంత్రి సంజయ్ ధోత్రే, ఆంధ్ర రాష్ట్ర పరిశ్రమల, వాణిజ్య, సమాచార సాంకేతిక మంత్రి, మేకపాటి గౌతమ్‌రెడ్డిలకు విడివిడిగా లేఖలు పంపినట్లు మాధవ్ తెలిపారు.

## పొట్టకొడుతున్న ప్లాస్టిక్

**దేవరాపల్లి, వార్తావళి, సెప్టెంబర్ 5:** ప్లాస్టిక్ కారణంగా మా వ ృత్తి తగ్గిపోతుందని మండలకేంద్రమైన దేవరాపల్లి గ్రామానికి చెందిన వృత్తి దారుడు జి. గుర్రయ్య శనివారం తెలిపారు. ఎదుర్లు కొనుగోలు చేసి తట్టలు, కొలగులు తదితర వస్తువులు తయారు చేసిన కొనుగోలు దారులు కొనక పోవడంతో అల్లిన వస్తువులు చెల్లుబాటు కాలేదన్నారు. దీనికంతటికీ కారణం ప్లాస్టికేనని ఆయన తెలిపారు. ప్లాస్టిక్ వచ్చాక మా వ ృత్తి తగ్గిపోతుందని ఆయన తెలిపారు. మా ఇబ్బందులు ప్రభుత్వమే గుర్తించాలని ఆయన తెలిపారు.

## వంతెన లేక అవస్థలు... పట్టించుకోని పాలకులు..

**అనంతగిరి, వార్తావళి, సెప్టెంబర్ 5:** మండలంలో దబ్బలపడు గ్రామానికి వెళ్లే రహదారి లో వంతెన లేకపోవటం వలన ఆయా గ్రామాల ప్రజలు రాకపోకలు సాగించేందుకు అవస్థలు పడుతున్నారు.. తాటిపూడి డ్యామ్ కు ప్రధాన నీటివనరు అయిన గొస్తాని నదిని దాటితే గాని దబ్బలపడు తో పాటు ఆయా గ్రామాలకు చేరుకోవటం సాధ్యం కాని పరిస్థితి. అటువంటి సమయంలో గతంలో తెదేపా ప్రభుత్వం ఈ గ్రామాలకు రహదారి నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసింది. పనులు ఆలస్యం కావటం ఈలోపు ప్రభుత్వం మారడంతో ఈ నిధులను ప్రస్తుత ప్రభుత్వం రద్దు చేసింది... ఇట ీవల కాలంలో స్థానికులు పలువురు ప్రజాప్రతినిధులకు అధికారు లకు వినతులు అందించిన్నప్పటికి ప్రయోజనం సూన్యం గా ఉందని స్థానికులు వాపోతున్నారు. వర్షాలు పడి గెడ్డ పొంగినప్పుడు రకపోకలు సాగించటం కత్తి మీద సముగా మారిందని... గతం లోను గెడ్డ పలు వాహనాల ను కొట్టుకుపోయిన సంఘటనలు అనేకం ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు... ఇప్పటికైనా అధికారులు దీనిపై ద ృష్టి సారించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## వరం సేవలు అద్వితీయం



**గాజువాక, వార్తావళి, సెప్టెంబర్ 5:** రాష్ట్ర కళింగ వైశ్య అధ్యక్షుడు శ్రీకాకుళం జిల్లా మాజీ మునిసిపల్ చైర్మన్, స్వర్గీయ అందవరపు వరహా నరసింహం సంస్మరణ సభ గాజువాక కళింగ కోమటి సంఘం అధ్యక్షుడు పొట్నురు గణేష్ కుమార్ ఆద్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ అభ్యర్థులు భూపతి రాజు సుజాత, ఎండీ.ఇమ్రాన్ ,కళింగ కోమటి పెద్దలు, హితులు, స్నేహితులు, సన్నిహితులు, శ్రేయోభిలాషులు ఈ కార్యక్రమంలో పాల్గొని నివాళులు అర్పించారు.ఈ సందరరేగా పొట్నూరు. గణేష్ కుమార్ మాట్లాడుతూ వరం సేవలు కొనియాడారు. ఆయన సేవలు అజరామరం అని, కళింగ వైశ్యులు రాజకీయాలలోకి రావాలి అని పిలుపు యిచ్చింది వరం అని అన్నారు,వరం సేవలు కళింగ వైశ్యుల సంక్షేమానికి పెద్దపీట వేశారు అని అన్నారు. శ్రీకాకుళం జిల్లాకు ఆయన యెనలేని సేవలు చేశారు. కళింగ వైశ్యుల కు బి సి- డి చేసిన క ృషి శ్లాఘనీయం అని ఆయన అన్నారు కార్యక్రమంలో కోరాడ. సుమన్, తంగుడు.రామారావు, బరాటం. జగదీష్, కోరాడ. శ్రీనివాస రావు, అంధవరపు. కీర్తి వర్ధన్ పొట్నూరు వెంకట మురళి. జామి నాగేశ్వరరావు. పొడుగు కామేశ్వరరావు. పొట్నూరు జనార్ధన్. పట్నాల జనార్ధన్. వారణాసి జనార్ధన్. వారణాసి మల్లి కొండ. పొట్నూరు రాజు. బోయిన తిరుమల రావు. ఉన్న సురేష్. ఉన్న రవి కుమార్. బోటు మురళీక ృష?.గుడ్ల మన్మధరావు. కొత్త కోట శ్రీనివాసరావు. సత్యనారాయణ. స్పెషల్ గెస్ట్. కోరాడ రామక ృష?. తంగుడు రామకృష?.తదితరులు పాల్గొన్నారు.

## కరోనా వైరస్ నుండి కాపాడాలని ఆలయంలో పూజలు



**ఎన్ఏడీ, వార్తావళి, సెప్టెంబర్ 5:** కోవిద్ -19 కరోనా వైరస్ నుండి ప్రజ లను కాపాడాలని లోకకల్యాణార్థం విశాఖ ఉత్తర నియోజకవర్గం స్థానిక జీవీఎంసీ 54 వార్డ్ బాపూజీనగర్ లో బాబూజీ సాంఘిక సాంస్కృతిక సేవాసంగం ఆధ్వర్యములో శనివారం శ్రీకోదండరామ, శ్రీ కాశీ విశ్వేశ్వర, సంతోషిమాత ,సాయిబాబా, అభయ ఆంజనేయ స్వామి వార్ల ఆలయంలో పూజలు నిర్వహించారు .ఈ మేరకు ఆలయంలో వేకువజాము నుండి ఆలయ ప్రధానాచార్యులు శాంతి హోమము, రుద్రాభిషేకము, హోమము నిర్వహించారు. అదేవిధ ముగా ఆలయంలో శాస్త్రోక్తంగా లాక్‌డౌన్ కారణంగా పరిమిత సం ఖ్యలో వేదపండితులు, అర్చకులు, కొద్దిమంది భక్తులు మాత్రమే హోమములో పాల్గొన్నారు. తెల్లవారుజాము నుంచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీసీతారామచంద్ర స్వామి కల్యాణ క్రతువు తెల్లవారుజామున రెండు గంటలకే ప్రారంభమైంది. మొదట స్వామివారికి సుప్రభాతం నిర్వహించారు. అనంతరం తిరువారాధన, ఆరగింపు, మంగళాశాసనం, ధ్రువమూర్తులకు అభిషేకం నిర్వహించారు. తరువాత అంతరాలయంలోని మూలమూర్తులకు పూజలు జరిపించారు. అనంతరం మేళతాళాలు, వేదపండితుల మంత్రోచ్చరణలతో సీతారాముల ఉత్సవ మూర్తులను బేడా మండపానికి తీసుకొచ్చారు. రజత సింహాసనంపై ఆశీనులను చేశారు. పవిత్ర జలాలతో పుణ్యాహవచనం చేశారు. భక్త రామదాసు చేయించిన దివ్యాభరణాలను అలంకరించారు. వేదికపై ఆసీనులైన స్వామివారికి అర్చకులు ముందుగా తిరువారాధన, విష్వక్సే న పూజ నిర్వహించి మంటప శుద్ధి చేశారు. ఆ తర్వాత మోక్షబంధన, ప్రతిసర బంధనం, ద్వితీయ సువర? యజ్ఞోపవీతధారణ గావించారు. అనంతరం ఆశీర్వచనం, పాద ప్రక్షాళనం, పుష్పోదక స్నానం నిర్వహించి వరపూజ చేసి, సంకల్పం చెప్పారు. అనంతరం వచ్చిన పరిమిత భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు .కార్యక్రమంలో వార్డు వైసిపి అధ్యక్షుడు చల్లా ఈశ్వర రావు , కార్పొరేటర్ అభ్యర్థిని చల్లా రజని ,ఆలయ కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు మహిళలు పాల్గొన్నారు.

Printed, Published and Owned by B.V.Subrahmanyam, RK Printers, 49-23-27-1 Lalitha Nagar, Flot No: 101, Sai Tirumala Enclave, Visakhapatnam - 530016 Andhra Pradesh.
Editor B.V.Subrahmanyam, RK Printers, 49-23-27-1 Lalitha Nagar, Flot No: 101, Sai Tirumala Enclave, Visakhapatnam - 530016 Andhra Pradesh. Email : bulusu009@gmail.com, Cell : 8500159006